ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

★★★★★

ఆదివారము, 10 సెప్టెంబర్, 2000
వాల్యూం -**VII** నంబరు -5
శకసంవత్సరము - 1922, భాద్రం - 19

SUNDAY, THE 10th SEPTEMBER, 2000
VOL- VII, NO. - **5**
19 - BHADRA, 1922 - S.E.

**#**


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ<br>శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( మూడవ సమావేశము : ఇరవై మూడవ రోజు )

**ఆదివారము, 10 సెప్టెంబర్, 2000**

**సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

<u>విషయ సూచిక</u>

1. సభాకార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభాకార్యక్రమము

4. సభాసమక్షంలో ఉంచిన పత్రము

5. వ్యవసాయ శాఖ మంత్రి స్టేట్‌మెంట్

అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటకు సంభవించిన ఒడొనెక్రొసిస్ వ్యాధి గురించి

## సభాకార్యక్రమము

MADAM SPEAKER: Sri Y.S.Rajasekhara Reddy and others have given an adjournment motion. It has been disallowed.

{Interruptions}

Please take your seats.

Dr.M.V.MYSOORA REDDY (Kamalapur): Madam, the Bill was withdrawn on 18th August,2000. This one is a recent issue. According to rule 67.....

MADAM SPEAKER: What is there in rule 67? Everyday we are referring to rules. Your adjournment motion is disallowed please. Let us go to Question Hour.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- మీరు చదవకుండానే, దీంట్లో రెండు ప్రొవిజన్స్ ఉన్నాయి. ఏ ప్రొవిజన్‌లోనూ అలా చేయడం లేదు.

మేడమ్ స్పీకర్ :- హౌజ్‌లో ఏ అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని ఇచ్చినా, నేను చదివే డిజ్ అలా చేస్తున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam, point of order.

MADAM SPEAKER: What is your point of order?

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I draw your attention to rule 125 with regard to the withdrawal of a Bill. It is very clear that a member in charge, much less a Minister, can also withdraw. Also in page 523 of Kaul and Shakdher, it is very clear that a member in charge of a Bill, at any stage of the Bill, may move a motion to withdraw the Bill on the ground.... There are certain conditions given here. Without the permission of this august House, introduction of a Bill and its withdrawal cannot be done. The fact that a notice has been given against this Assembly and questioning it under the same rules is totally undemocratic. Questioning the wisdom of this august House is totally unbecoming of any member of this House.

Dr.M.V.MYSOORA REDDY: I accept rule 125. But here I am quoting Art.213 of the Constitution of India.

Art.213{2} An Ordinance promulgated under this article shall have the same force and effect as an Act of the Legislature of the State Assembly assented to by the Governor, but every such Ordinance

{a} shall be laid before the Legislative Assembly of the State or..... it does not apply here because there is no Legislative Council here..... before the House and shall cease to operate at the expiraration of six weeks from the re-assembly of the Legislature.
మాకు హక్కు ఉంది. బిల్లుని ఏప్రియల్‌లో ఇంట్రడ్యూస్ చేశారు. ఫిబ్రవరిలో ఆర్డినెన్స్ ఇష్యూ చేశారు.

SRI N.INDRASENA REDDY(Malakpet): Madam, I am on a point of order.

Dr.M.V.MYSOORA REDDY: I have to tell what is an Ordinance. మొదటి సెషన్ జరిగిన ఏప్రిల్‌నెలలో బిల్లుని ఇంట్రడ్యూస్ చేశారు. అప్పుడు బిల్ కన్సిడర్ కాలేదు. అంటే వాయిడ్ అబినీషియో. ఈ రోజు స్పెషల్ ఆఫీసర్లు ఉండడానికి వీలు లేదు. కాన్‌స్టిట్యూషన్ బ్రేక్‌డౌన్ అయ్యింది. ఆల్‌రెడీ అది లేదు కాబట్టి అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద తీసుకొచ్చాము. మీరు దానిని రిజక్ట్ చేశారు. Rule 67{2} says: "If objection to leave being granted is taken, the Speaker shall request those members who are in favour of leave being granted to rise in their places and if not less than one tenth of the total membership of the Assembly rise accordingly the Spoeaker shall intimate that leave is granted,"

This is of recent occurrence Madam since the withdrawal of the Bill was done only recently on 18th August,2000 చేశారు. ఇది రీసెంట్ అక్కరెన్స్. కాన్‌స్టిట్యూషనల్ బ్రేక్‌డౌన్ అయింది. మీరు తప్పక ఈ విషయమై మమ్మల్ని మాట్లాడడానికి అలౌ చేయాలి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, first of all I have drawn your attention to rule 125. "A member -in-charge may at any stage of a Bill withdraw the Bill with the leave of the Assembly." The introduction or the witrhdrawal of the Bill is not done without the leave of this august House. That is one thing. Then members can also give a statutory resolution on an Ordinance. That is another rule. Madam Speaker, not that you are not aware of this. The Hon'ble Member refered to article 213{a} which reads thus: "shall be laid before the Legislaltive Assembly of the State or where there is a Legislative Council in the State, before both the Houses, and shall cease to operate at the expiration of six weeks from the re-assembly of the Legislature. The Constitution is also extremely clear. The Hon'ble Member has jumped to rule 67, while the gambit of it is...

Dr.M.V.MYSOORA REDDY: You are yourself confused.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am not confused. Allow me to complete. Madam Speaker, the gamut of rules of adjournment motion starts from rule 63. Now, there onwards you should start reading these rules. If you want I will read out the whole gamut. Besides all this Madam, this House in its collective wisdom can either permit the introduction or withdrawal of a legislation. After the House has permitted the withdrawal of a legislation, coming back and telling the House of an adjournment motion, demonstrates contempt of this august House. This is my submission to the Chair, Madam.

MADAM SPEAKER: Anyway, adjournment motion is disallowed. Let us go to Question Hour. I have disallowed your adjournment motion.

Dr.M.V.MYSOORA REDDY: Madam, under rule 67.....

MADAM SPEAKER; I have seen rule 67; I have seen rule 63; I have seen everything. I have disallowed the adjourjnment motion. Let us go to Question Hour. It is already 8.40 a.m.
ఉ.8.40

డా.ఎం .వి. మైసూరారెడ్డి :- నేను క్వశ్చనవరు టైములోకి వెళ్లాలనుకోవడం లేదు. నేను చెప్పిన రూల్ ప్రకారం 30 మంది ఉంటే అడ్జర్నుమెంటు మోషను అడగాలి. కానిస్టిట్యూషనల్ బ్రేక్‌డౌను అయినప్పుడు కూడా బిల్ విత్‌డ్రా చేసుకున్నారు.

SRI Y.RAMAKRISHNUDU: At the very outset, I would like to clarify.. ఇప్పుడు అడ్జర్న్‌మెంటు మోషనుకు సంబంధించినంత వరకు కానిస్టిట్యూషనల్ బ్రేక్‌డౌన్ ఏమీ లేదు. బిల్లుకు సంబంధించినంత వరకూ మాట్లాడాలనుకుంటే బిల్లు వచ్చినపుడు మాట్లాడవచ్చు. లేకపోతే వేరే ఫాంలో మాట్లాడవచ్చు. రూల్ 125 కింద క్లియర్‌గా ఉంది, హౌస్ గాని విత్‌డ్రాకి పర్మిషను ఇస్తే, మెంబరు విత్‌డ్రా చేసుకోడానికి, ఏటైములోనైనా పవరు ఉంది. The Government wanted to withdraw the Bill. With the leave of the House, the Bill has been withdrawn. So, there is no question of any violation of rule or article of the Constitution. That is the first point. As far as the second point is concerned.... మైసూరారెడ్డి గారు ఎప్పుడూ రూల్ 67 కోట్ చేస్తున్నారు. రూల్ 67 సెపరేట్‌గా చూడకూడదు,అడ్జర్న్‌మెంట్ మోషనుకు సంబంధించి రూల్ 63 నుంచి 68 వరకూ చూడాలి. కంటిన్యూగాచూడాలి. ఒకవేళ స్పీకరు గారు రూల్ 63 కింద కన్‌సెంట్ ఇస్తే రూల్ 67 ఎరైజ్ అవుతుంది. కన్సెంట్ ఇవ్వకపోతే అసలు రూల్ 67 ' వర్తించదు. అప్పుడు 67 అప్లికబిల్ కాదు. దీనిలో అడ్జర్నుమెంటు మోషను చాలా క్లియర్‌గా ఉంది. బిల్లు విత్‌డ్రాకు సంబంధించినంత వరకు తమరు నిర్ణయం చేయడం జరిగింది. ఒకవేళ బిల్లు కానిస్టిట్యూషనల్‌గా ఉందా,లేక అన్‌కానిస్టిట్యూషనల్‌గా ఉందా అనేది కావాలంటే వేరే ఫాంలో వచ్చి డిస్కస్ చేసుకుంటే బాగుంటుంది.

డా.ఎం .వి. మైసూరారెడ్డి :- 125 కింద బిల్లు ఎప్పుడు విత్‌డ్రా చేసినా దాని వల్ల వచ్చే సమస్య ఏమిటంటే, విత్‌డ్రా చేసినందు వల్ల ఎప్పుడైనా ఆర్డినెన్సును ఇష్యూ చేయడానికి రూల్ 13 చెప్పాను. ఆర్టికల్ 213 కింద ఆర్డినెన్సు ఇష్యూ చేశారు. చేశాక సెక్షన్ 2 చెప్పాను. దాని ప్రకారం మొదట అసెంబ్లీలో పెట్టాలని పెట్టారు. కాని బిల్లు కాలేదు. 6 వారాల లోపల ఆర్డినెన్సు సీజ్ అవుతుంది. మండల ప్రజాపరిషత్తు జిల్లాపరిషత్తులకు 85, 86 నెంబరు జీఓలు ఇచ్చారు. ఆర్డినెన్సు సీజ్ చేసినపుడు ఆ జీఓలు ఉండే పరిస్థితి లేదు. ' వాయిడ్ అబ్నీషియో' అవుతుంది. కాబట్టి ' కానిస్టిట్యూషనల్ బ్రేక్‌డౌన్ ' అయ్యింది. ఆ బిల్లు విత్‌డ్రా చేసినందు వల్లనే ఈ సమస్య ఉత్పన్నమైంది. 'రీసెంట్ అక్కరెన్స్' గా అడ్జర్న్‌మెంట్ మోషనులో వచ్చాను. లేకపోతే వేరే రూపంలో రమ్మంటే వస్తాను.

MADAM SPEAKER: It has been disallowed. Please come in another form. వేరే రూపంలో రండి. I will look into it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఈ అసెంబ్లీ మొదలైనప్పటి నుండి చెబుతున్నాను. క్వశ్చనవరు ప్రతిరోజూ 10 – 15 నిముషాలు వేస్టు అవుతోంది. మా మెంబర్సుకి ఇబ్బంది అవుతోంది. అడ్జర్నుమెంటు మోషన్సు తీసుకోవడంలో రెస్ట్రిక్టు చేయాలి. లేకపోతే ఇంకో ఆలోచన చేయాలి. పూర్తి టైము ఉండాలి. లేకపోతే క్వశ్చనవరును ఎక్స్‌టెండ్ చేయాలి.

మేడమ్ స్పీకర్ ః- ఉదయం 8.30 గంటల నుంచి 1.30 వరకూ అనుకున్నాం . మీరు బి.ఎ.సి.లో డిసైడ్ చేయండి, నాకేం అభ్యంతరం లేదు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ప్రశ్న నెం .141 (66)

సర్వశ్రీ కోడెల శివప్రసాదరావు(నర్సరావుపేట), ఎం . అనంతవర్మ(బాపట్ల), పి. పుల్లారావు(చిలకలూరిపేట), శ్రీమతి బి.శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ), సర్వశ్రీ పి. రఘునాధరెడ్డి(నల్లమడ), డి. నరేంద్రకుమార్(పొన్నూరు), వై.వి. ఆంజనేయులు(సత్తెనపల్లి), డా . లక్ష్మణ్(ముషీరాబాద్): గౌరవనీయ మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. రాష్ట్రంలోని మునిసిపలు పాఠశాలల్లో వేలాది టీచరు పోస్టులు ఖాళీగా ఉన్న విషయం నిజమేనా?

బి. అయితే, అందుకు గల కారణాలేమిటి?

సి. ఆ ఖాళీ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్)ః-

ఎ. అవునండీ.

బి. ఓ.ఎ.నెం . 2190/99 బ్యాచ్ కేసులలో ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునల్ ఇచ్చిన 7-5-99 తేదీ గల స్టే ఉత్తర్వుల కారణంగా భర్తీ చేయలేదు.

సి. జిల్లా ఎంపిక సంఘం ద్వారా పోస్టులను భర్తీ చేయడానికి ఇంకా కొంత సమయం పట్టవచ్చు.

మొన్ననే డి.ఎస్.సి. ఎగ్జామ్స్ కండక్టు చేశారు. తద్వారా ఈ పోస్టులన్నీ భర్తీ కావడానికి అవకాశం ఉంది. వారం పదిహేను రోజులలో భర్తీ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. పుల్లారావు ః- అధ్యక్షా, రాష్ట్రంలో మునిసిపల్ పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయుల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న మాట వాస్తవమా? రాష్ట్రంలో మునిసిపల్ పాఠశాలల్లో పని చేస్తున్నవారి సంఖ్య ఎంత? ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులెన్ని? ఇప్పుడు డి.ఎస్.సి.పరీక్షల్లో మునిసిపల్ పాఠశాలల్లోకి ఎంతమందిని తీసుకుంటున్నారు? సదరు ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ :– గౌరవ సభ్యులు ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయని అడిగేరు. మొత్తం 4,578 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందులో స్కూలు అసిస్టెంట్సు 293, సెకండరీ గ్రేడ్ టీచర్సు 3,760. లాంగ్వేజి పండిట్స్ 411. పి.ఇ.టి.లు 84. ఇతరులు 30 . మెత్తం 4,578. ఇవన్నీ 15 – 20 రోజుల్లో భర్తీ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి :– అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ''అందరకు విద్య'' అనే పవిత్రమైన ఉద్యమాన్ని చేపట్టి, రాష్ట్రంలో 30 శాతం ఉన్న అక్షరాస్యతను 50 శాతానికి పైగా పెంచడం జరిగింది. ఈరోజు మునిసిపాలిటీలలో చాలా పోస్టులు ఖాళీగా ఉండటం, ఉన్న స్కూల్సు కూడా సరిగా జరగకపోవడం అన్నది నిజమా? అదే విధంగా ఈరోజు మునిసిపాలిటీలలో కాలనీలు చాలా పెరిగిపోతున్నాయి. అలా పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా స్కూల్సు సంఖ్య పెరగడం లేదన్నది వాస్తవమా? ముఖ్యంగా స్లమ్ ఏరియాస్‌లో స్కూల్సు లేకపోవడం వల్ల పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం లేకుండా పోతోంది. స్లమ్ ఏరియాస్‌లో స్కూల్సు శాంక్షను చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? అంతేకాదు, అర్బన్ ఏరియాస్‌లో డి.ఐ.లు హెడ్‌క్వార్టర్సులో లేనందున సూపర్‌విజన్ లేకపోవడం, ఫలితంగా స్కూల్సు సరిగా పనిచేయకపోవడం జరుగుతోంది. ఆ డి.ఐ. లను హెడ్‌క్వార్టర్సులో పెట్టే ప్రతిపాదన ఉందా?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ :–అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్లు గతంలో దాదాపు 10 సంవత్సరాల నుంచి మునిసిపల్ హైస్కూల్సులో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈమధ్యనే డి.ఎస్.సి. పరీక్షలు నిర్వహించేక మునిసిపాలిటీలలో టీచర్సును భర్తీ చేయాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చాము. అన్ని మునిసిపాలిటీలలో దాదాపు 30 నుంచి 40 శాతం వరకు భర్తీ చేయాలని కృతనిశ్చయంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయం ద్వారా వచ్చే 15 రోజులలో అన్ని మునిసిపాలిటీలలో టీచర్సు రావడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.8.50

శ్రీ ఎ. వివేకానందరెడ్డి(నెల్లూరు):అధ్యక్షా , దాదాపు 10 సంవత్సరాల నుంచి రాయలసీమ, ఆంధ్రలో టీచర్సు పోస్టులు ఖాళీగా పెడితే అక్షరాస్యత ఎట్లా పెరుగుతుంది. అసలు డిస్క్రిపాన్సీ ఎందుకు వచ్చిందని ప్రశ్నిస్తున్నాను. 74 ఎపిఎం యాక్టు సెకండు ప్రొవిజిన్ క్రింద మున్సిపాలిటీస్‌కు స్వయం ప్రతిపత్తికలిగిన అపాయింటుమెంటు కమిటీ ఉన్నది. దాని ద్వారా ఎందుకు భర్తీ చేయించలేదు? ఇన్ని పోస్టులు ఖాళీగా ఉంటే గ్రూప్స్, లాగ్వేజస్ ఇవి అన్నీ ఏవిధంగా టేకప్ చేయగల్గుతారు? అందుకే మున్సిపల్ పాఠశాలలు అన్నీ ఖాళీగా ఉంటున్నాయి.

డా .కె. లక్షణ్: అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి దాదాపు 1900 మున్సిపాలిటీస్‌లో కేవలం రాయలసీమా, ఆంధ్ర ప్రాంతాలలో మాత్రమే మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న విషయం వాస్తవమేనా? తెలంగాణాలో మున్సిపల్ పరిధిలో కొనసాగకపోవడానికి కారణాలు ఏమిటి? ప్రయిమరీ, అప్పర్ ప్రయిమరీ హై స్కూల్సులో ఏమేరకు ఖాళీగా ఉన్నాయి స్పష్టంగా మంత్రిగారు చెప్పాలి. గతంలో డి.ఎస్.సిలో నోటిఫై చేసి 4,500 పోస్టులు కలిపి నోటిఫికేషన్ ఇచ్చినటువంటి వార్తలు ఉన్నాయి. ఈ సారి డిఎస్‌సిలో స్టే ఆర్డర్ పేరు మీద మర్జి చేయకుండా సంవత్సరంపైగా కోర్టులో ఉన్నాయి. దానిని మెర్జి చేసి వెంటనే భర్తీ చేసేదానికి ఏమైనా చొరవ తీసుకుంటున్నారా?

డా.జి.ఉమ(తెనాలి): అధ్యక్షా, రాష్ట్రంలోని మున్సిపల్ స్కూల్సులో సబ్జెక్ట్సుకు సంబంధించిన టీచర్సు చాలా స్కూల్సులో లేరు. అలాగే ఉన్నటువంటి పాఠశాలలో ఒకే చోట 3,4గురు టీచర్సు ఉంటున్నారు. సెక్షన్‌లో 20 మంది స్టూడెంట్సు ఉంటే ఇద్దరు టీచర్సు ఉంటున్నారు. ప్రతి ఒకరికి న్యాయం చేసే విధానాన్ని ఇప్పుడు డిఎస్‌సి తరువాత చేపట్టేది ఉందా? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, మున్సిపాలిటీస్ వేగంగా అభివృద్ధి చెందడం మూలానా పాఠశాలలో రిక్రూట్‌మెంటు జరగడం లేదు, దీని మూలంగా ఎంతో మంది పిల్లలు నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారు. వాటిని వెంటనే భర్తీ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గతంలో మున్సిపాలిటీస్‌లో టీచర్సు రిక్రూట్‌మెంట్ వుంటే డబ్బులు పెట్టి కొనుక్కోడానికి ఆస్కారం ఉన్నది. ఎంత డబ్బులైనా ఇవ్వడానికి ముందుకు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. అవినీతికి ఆస్కారం లేకుండా ఈ రిక్రూట్‌మెంటు జరపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? లోకల్ బాడీస్ రిప్రజంటేటివ్‌స్‌ను ఇన్‌వాల్వుచేసే అవకాశాన్ని పరిశీలిస్తారా? అన్‌ఎయిడెడ్ ప్రయివేటు కాలేజీలకి చాలా వాటికి ప్రభుత్వం వారు ఎయిడ్ ఇస్తున్నారు. మున్సిపాలిటీస్‌లో పనిచేసే టీచర్సు ఎంతో కాలంగా అన్‌ఎయిడెడ్ టీచర్సుగా ఉన్నారు. వాళ్ల కి ఎయిడ్ ఇచ్చే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్: అధ్యక్షా, 1991లో టీచర్సు రిక్రూట్‌మెంట్ జరిగింది. అప్పుడు చాలా పెద్ద అవినీతి జరిగిందని చెప్పి ప్రభుత్వం టీచర్సు నియామకాలు మున్సిపాలిటీస్ నుంచి తీసివేసి ప్రభు త్వానికి అధికారం ఇవ్వడం జరిగింది. 1991లో జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. దాదాపు 10 సంవత్సరాల తరువాత మొట్టమొదటసారిగా ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పెద్ద ఎత్తున మున్సిపాలిటీస్‌లో ఉండే దాదాపు 4,578 పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకోవడం వారం, 10 రోజుల లోపల భర్తీ చేయడం జరుగుతుందని చెప్పి తెలియచేస్తున్నాను. లక్షణ్‌గారు అడిగిన ప్రశ్నకు అనాదిగా ఆ రకంగా వస్తుంది నాకు ఐడియా లేదు. వ్రాత పూర్వకంగా వారికి తెలియచేస్తాను. ఆర్టికల్ 74(2) ఎందుకు చేయకూడదు చెప్పి అడిగారు. ఆర్టికల్ 74 గౌరవించక తప్పదు. భవిషత్తులో ఇటువంటి కార్యక్రమం ఉంటే తప్పకుండా చూడడం జరుగుతుంది. కొన్ని చోట్ల టీచర్సు ఎక్కువ ఉన్నారు , కొన్ని చోట్ల టీచర్సు తక్కువ ఉన్నారని అడిగారు. మా దగ్గర ఉన్న రిపోర్ట్సు విద్యా మంత్రిగారికి ఇస్తే వారు మనకు టీచార్సును కేటాయిస్తారు. మేము ,వారు కూర్చుని తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

## అమ్మకం పన్ను హేతుబద్ధీకరణ

ప్ర .నెం .142 (379)

* సర్వశ్రీ వై .ఎస్.రాజశేఖరరెడ్డి(పులివెందుల) జె.సి.దివాకరరెడ్డి,(తాడిపత్రి) ఎం .వి.మైసూరారెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ,(పెదకూరపాడు) డి.నాగేందర్,(ఆసిఫ్‌నగర్) కె.ఆర్.సురేష్‌రెడ్డి(బాలకొండ), కె.వెంకటరెడి ్డ(నల్గొండ): గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) అమ్మకం పన్నును హేతుబద్దం చేస్తున్న మాట వాస్తవమేనా?
బి) ఈ పన్నును ఉప్పు, పాలు వంటి నిత్యావసర వస్తువులపై విధిస్తున్న మాట కూడా వాస్తవమేనా?
సి) అయితే, ఈ వస్తువుల నుండి ఆశించిన ఆదాయంతో పాటు, అటువంటి నిత్యావసర వస్తువులపై విధిస్తున్న పన్ను శాతం ఎంత?

**వాణిజ్యపన్నుల శాఖా మంత్రి (శ్రీమతి జె. లక్ష్మీపద్మావతి)**

ఎ) అవునండీ.
బి) లేదండీ.

సి) ఈ ప్రశ్నకు తావులేదు.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ట్యాక్సెస్ రేషనలైజేషన్ అంటే ట్యాక్స్ పెంచడం అనే ఒకటే అర్ధం తెలుసు.రిఫార్మ్స్ మాదిరిగా . Rationalisation means quality services at more affordable rates అని ప్రపంచం అంతా అనుకుంటూవుంటే ఇక్కడ మటుకు రేట్లు పెంచడమే, ఈ ట్యాక్స్ రేషనలైజేషన్ అనేది సెంట్రల్ గవర్నమెంటు యొక్క చొరవతో గత సంవత్సరం డిసెంబరు నెలలో ఒక కాన్ఫరెన్సు పెట్టి అన్నీ రాష్ట్రాలలోను రేషనలైజేషన్ ఆఫ్ ట్యాక్సెస్ ఉండాలి అని చెప్పి అన్నీ రాష్ట్రాలకు సంబంధించిన కమర్షియల్ ట్యాక్సెస్ మంత్రుల సమావేశంలో ఒక తీర్మానం చేయడం జరిగింది. ఆ నిర్ణయం మేరకే మన రాష్ట్రంలో ఆ నిర్ణయం తరువాత ఎక్కువ చేయడం జరిగింది. చాలా ముఖ్యమైన ఐటమ్స్ లైక్ రైస్‌పైన చేశారు. రాష్ట్రంలో ట్యాక్స్‌లో రేషనలైజేషన్ ప్రకారం ఇక్కడ తగ్గించవలసిన అవసరం ఉన్నా తగ్గించలేదు. పెట్రోలియం ప్రొడక్ట్సుపైన ప్రక్క రాష్ట్రాలో తీసుకుంటే పర్‌లీటర్ మనకంటే రూపాయి, రెండు రూపాయలు తేడా ఉన్నది. కామన్ మ్యాన్‌కు అవసరమైన పౌల్ట్రీఫీడ్ మీద ప్రక్క రాష్ట్రాలలో ట్యాక్స్ లేదు. ఇక్కడ విపరీతంగా ట్యాక్స్ ఉంటాయి. రెషనలైజేషన్ చేసి మిగిలిన అన్నీ రాష్ట్రాలతోబాటు ఈ క్విలైజేషన్ ఆఫ్ ట్యాక్సెస్ చేసే ఆలోచన ఉందా లేదా? మన రాష్ట్రంలో మిగిలిన అన్నీ రాష్ట్రాలలో కంటే ఎక్కువ ఉన్న ట్యాక్స్‌ను రైస్, పౌల్ట్రీ ఫీడ్, పెట్రోలియం ప్రొడక్ట్సు వేరియస్ ప్రొడక్ట్సు మీ ద అట్లాగే కంటిన్యూ చేసే ఉద్దేశ్యం మీకు ఉన్నదా?

శ్రీమతి జె. లక్ష్మీపద్మావతి: అధ్యక్షా, 1-1-2000 ఫ్లోర్ రేట్సు సెంట్రల్ గవర్నమెంటు నిర్ణయించిన తరువాత ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటిసారిగా వీటి అన్నీటిని ఇంప్లిమెంటు చేయడం జరిగింది. మిగతా కొన్ని రాష్ట్రాలలో ఇంప్లిమెంటు చేయడం జరగలేదు. వాళ్లను మనం ప్రెజరైజ్‌చేసి అక్కడ కూడా ఇంప్లిమెంటు చేసేటట్టు ప్రయత్నం చేయడం జరుగుతోంది. కామన్‌గా అందరికి ఒకటే రేట్సు ఇచ్చారు. ఇంకా ఇంప్లిమెంటు చేయకపోవడంవల్ల వాళ్లు ఇంకా పెంచడం జరగలేదు. సెప్టెంబరు 15వ తేదీ వారికి చివరి తేదీగా నిర్ణయం చేయడం జరిగింది.
ఉ.9.00

ఈ లోపల వారు కూడా తగ్గిస్తారని ఆశిస్తున్నాము. పెట్రోలియం ప్రొడక్ట్స్ గురించి అడిగారు. మన రాష్ట్రంలో మనం నిర్ణయించే ఫ్లోర్ రేట్స్ వారు నిర్ణయించిన రేట్స్ కంటే తక్కువగా ఉండకూడదు, పెంచుకోవటానికి అవకాశం ఉంది. మన రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని గతంలో కొన్నింటికి రేట్లు పెంచాము. ఇప్పుడు కూడా అవే రేట్లు కంటిన్యూ చేస్తున్నాము. వాటిని మాత్రం తగ్గించలేదు. పౌల్ట్రీ ఫీడ్‌గురించి చెప్పారు. పౌల్ట్రీ ఫీడ్ మీద టాక్స్ వేయాలనే ఉద్దేశం కాదిది. ఆయిల్ కేక్ మీద టాక్స్ వేస్తే దానికి పౌల్ట్రీ ఫీడ్ కొనుగోలుచేసే పౌల్ట్రీవారు బిల్లు తీసుకుంటారనే ఉద్దేశ్యంతో, తద్వారా ఆయిల్ కేక్ ద్వారా ఇన్‌కం మనకు టాక్స్ రూపంలో వస్తుందనే ఉద్దేశ్యంతోనే ఇది వేయటం జరిగింది. ఆవిధంగా పౌల్ట్రీకి సెటాఫ్ ఇవ్వటం జరిగింది. ప్రత్యేకంగా టాక్స్ దీనిపై వేసినట్లు కాదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. ఇక్కడ ఒక ఉదాహరణ చెబుతాను. ఇది బ్యాంక్స్‌కు సంబంధించిన లెండింగ్ మాదిరిగా ఉంది. రేటాఫ్ ఇంట్రెస్ట్ 12% అని రిజర్వ్‌బ్యాంక్ అప్పుడప్పుడు ఎనౌన్స్ చేస్తూ ఉంటుంది. చిన్నచిన్న ఇండస్ట్రీస్ వారు దీన్ని చూసి తక్కువ ఇంట్రెస్ట్‌కు ఇస్తున్నారు కదా అని వెళ్లి అడిగితే ఇవ్వమంటారు. టాటా, బిర్లా, అంబానీ వంటివారికే ఈ ఇంట్రెస్ట్ రేటుకు ఇస్తారుగాని ఆ ఇంట్రెస్ట్ రేటు మీలాంటివారికి, మాలాంటివారికి వర్తించవు. ఆవిధంగానే ఇప్పుడు మంత్రిగారు చెబుతున్నారు. రేషనలైజేషన్ అంటే లోయర్ స్లాబ్‌కు ఫిక్స్‌చేయాలి. మన రాష్ట్ర అవసరాలకు తగ్గట్లు ఎంత ఎక్కువ కావాలంటే అంత టాక్స్ పెంచుకోవచ్చని చెప్పారు. అదే పద్ధతిలో చేస్తాము, టాక్స్‌లు ఇంకా పెంచుతాము అంటున్నారు.

ధ న్యవాదాలు, సామాన్యుని నడ్డివిరగ్గొడుతున్నందుకు. మరొక్కసారి సామాన్యుని నడ్డి విరగ్గొడుతున్నందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ధర్మారావు(హన్మకొండ): రాష్ట్రంలో వేలాదిమంది పౌల్ట్రీ రైతులు అప్పులతో బాధలుపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా పౌల్ట్రీ ఫీడ్‌పై 4% టాక్స్ విధించి, దానిని సమర్థించుకోవటం చేస్తున్నది. ఇంతకంటే ఘోరం ఇంకెక్కడైనా ఉందా? ప్రొడక్షన్ కాస్ట్ మీద బిల్లింగ్ చేస్తున్నారు. సన్‌ఫ్లవర్ కేక్, మొదలగు కేక్స్ పౌల్ట్రీ రైతులు బిల్లు లేకుండా తీసుకునే అవకాశం కల్పిస్తారా?

శ్రీ పి.వి.వి.పి. కృష్ణారావు (ఏలూరు) : అధ్యక్షా, ఫ్లోర్ రేట్స్ ఒక పద్ధతిలో నిర్దేశించాలని కేంద్రం కోరిన మీదట మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకువచ్చి ఫ్లోర్ రేట్స్ విషయంలో డిస్కస్‌చేశారు. అయితే మిగతా రాష్ట్రాలకంటే కొన్ని ఐటమ్స్‌కు ధరలు ఎక్కువగా పెట్టారు. అందువల్ల చిన్న వ్యాపారస్తులకు చాలా ఇబ్బందైనది. కాబట్టి మిగిలిన రాష్ట్రాల్లో ఉన్న తక్కువ రేట్లను ఇక్కడ కూడా ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా చిన్న వ్యాపారస్తులకు ఈ ప్రభుత్వం ఏవిధమైన రక్షణ కల్పిస్తుందని అడుగుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, for question (b) whether it is a fact that tax is being levied on commonly used items like salt and milk; it was stated ' No Madam'.

Can the Hon'ble Minister give a categorical assurance that in the near future there will be no tax imposition on the commonly used items like salt and milk?

Secondly, there is a proposal, which is being mooted in the commercial taxes department to levy tax on commonly used items like salt and milk. If the Government decides to do this then the maximum sufferers would be the poor children because to feed them we will have to buy milk powder. Can she give an answer that in the near future this tax will not be imposed on essential commodities like salt and milk?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: స్పీకర్ మేడమ్, పాశ్చురైజ్డ్ మిల్క్‌కు పన్ను తగ్గించాలని మీరు కేంద్రప్రభుత్వాన్ని అడిగిన మాట వాస్తవమేనా? ఉప్పు, పప్పు దినుసుల మీద 0% టాక్స్ ఉండాలి. కాని మీరు 4% పెట్టారు. పాల మీద టాక్స్ తగ్గించమని కోరి ఉప్పు, పప్పు దినుసుల మీద టాక్స్ ఎందుకు విధించదలచారు?

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా, రేషనలైజేషన్ ఆఫ్ టాక్సెస్ ద్వారా పెద్దవారు వాడుకునే వస్తువుల మీద టాక్స్ తగ్గి, సామాన్యుడు వాడుకునే వస్తువుల మీద టాక్స్ పెరుగుతుంది. రేషనలైజేషన్‌వల్ల భారంపడుతున్నందువల్ల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టాక్స్‌లు తగ్గించి సామాన్యునికి రేట్లు అందుబాటులో ఉంచేవిధంగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతి:  పాలు, ఉప్పు మొదలగు వస్తువుల మీద సెంట్రల్ గవర్నమెంట్ టాక్స్ వేసినప్పటికీ మా ప్రభుత్వం స్పందించి వారితో మాట్లాడి వాటిపై పూర్తిగా టాక్స్ తీసివేయటం జరిగింది. ఇప్పుడు వాటిపై ఏవిధమైన పన్ను లేదు, కాబట్టి దానిపై ఆదాయం వచ్చే ప్రశ్నే లేదని చూపించటం జరిగింది.  బియ్యం గురించి అడిగారు.  బియ్యం మీద  మనకు రూ. 350 కోట్లు వస్తుంది.  కాబట్టి ఇంత ఆదాయాన్ని ఈ పరిస్థితుల్లో పోగొట్టుకోలేము.  దానిని తగ్గించలేము.  రేషనలైజేషన్‌లో 147 వస్తువుల మీద టాక్స్ తగ్గించటం జరిగింది.  కేవలం 35 వస్తువుల మీద టాక్స్ పెంచటం జరిగింది.  వాటికి కూడా మన పరిధిలో టర్నోవర్ టాక్స్ తీసేసి ఇబ్బందిలేకుండా చేయటం జరిగింది.  అదేవిధంగా పౌల్ట్రీ గురించి చెప్పారు.  పౌల్ట్రీలో ఫీడ్‌గా వాడుకునే కేక్‌ను కొన్నప్పుడు బిల్లు చేపిస్తే  పౌల్ట్రీవారికి మరలా టాక్స్ పడదు.  పౌల్ట్రీ వారికి సెటాఫ్ వస్తుంది.  వారు బిల్లు తీసుకుంటే డిపార్ట్‌మెంట్‌కు ఆదాయం వస్తుంది.  ఆ బిల్లు చూపిస్తే మేము పౌల్ట్రీవారిని అడగము.  ఇతర రాష్ట్రాలలో కూడా ఇదే పద్ధతి అనుసరించేట్లు వారిమీద ఒత్తిడి తీసుకురావటం జరిగుతుంది.  చాలావరకు  రాష్ట్రాలు ఆమోదించాయి.  కర్ణాటక కూడా దీనికి ఆమోదించింది.  తమిళనాడు, పాండిచ్చేరిలు చేయటంలేదు.  వారి మీద కూడా ప్రెజర్ తీసుకురావటం జరుగుతోంది.  15వ తేదీ లాస్ట్ డేట్‌గా నిర్ణయించాము.

శ్రీ పి. లక్ష్మయ్య:  మంత్రిగారు ఆయిల్ కేక్స్ మీద టాక్స్ వేస్తున్నామన్నారు.  బిల్లింగ్ తీసుకుంటే  పౌల్ట్రీవారికి టాక్స్ పడదని మంత్రిగారు  తప్పుడు సమాచారం ఇచ్చారు.  10% ఉపయోగించే ఆయిల్ కేక మీద  ఈనాడు ప్రభుత్వం 4% టాక్స్ వేయటంవల్ల రైతుల మీద డబుల్ టాక్స్ పడుతుంది.  3.2 నుండి 3.33 వరకు వారిపై మరలా టాక్స్ పడుతుంది. ఎప్పటినుండో ఉన్నటువంటి ఈ పౌల్ట్రీ ఫీడ్ మీద ప్రభుత్వం టాక్స్ వేయటం భావ్యం కాదు.  భారతదేశంలో మన రాష్ట్రం పౌల్ట్రీ ఫీడింగ్‌ల్ నంబర్ వన్ స్థానంలో ఉంది.  ప్రస్తుతం సంక్షోభంలో ఉన్నటువంటి ఈ రంగంపై ఇటువంటి భారం వేయటం మంచిది కాదు.  వెంటనే దీనిని విరమించుకోవాలి.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతి:  పౌల్ట్రీ ఫీడ్ తయారుచేసే వ్యాపారస్తుల మీద పన్ను విధించటం జరుగుతుంది.  రైతులు సొంతగా సరుకులు కొనుగోలు చేసుకుంటే వారి మీద టాక్స్ పడదు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని బి.ఎస్.సి. కోర్సులలో ఎం . పి. సి./బి.జడ్.సి., లను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం.143(887)

శ్రీమతి ఆర్. శోభ,(మదనపల్లె):      గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బి.ఎస్.సి. (ఇంగ్లీష్  మీడియం)లో  లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీలను, బి.ఎస్.సి. (ఇంగ్లీష్  మీడియం, తెలుగు మీడియం)లో బాటనీ, జువాలజీ, కెమిస్ట్రీలను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద  ఉన్నదా?

(బి) కంప్యూటర్ ప్రయోగశాలతోపాటు తగిన వసతి, ఫర్నీచర్ సమకూరుస్తూ పై కోర్సులకు తగిన సిబ్బందిని మంజూరుచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

(సి) లేనట్లయితే అందుకుగల కారణాలేమిటి?

ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు ) :

(ఎ) అవునండీ. రాష్ట్రంలో మహిళల కోసం 28 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వాటిలో 25 కళాశాలల్లో సైన్స్ కోర్సులు, సాంప్రదాయక, పునర్వవస్థీకరించిన కోర్సులు రెండూ ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు, చిత్తూరు జిల్లా మదనపల్లి, మెదక్ జిల్లా సంగారెడ్డిలలోని మూడు కళాశాలల్లో సైన్సు కోర్సులు లేవు. మూడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సైన్సు కోర్సును ప్రారంభించే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది.

(బి) అవునండీ. మంజూరు చేసిన కోర్సుకు అవసరమైన సిబ్బంది, వసతి, ఫర్నీచర్‌ను సమకూర్చటం జరుగుతున్నది. అయినప్పటికీ కంప్యూటర్ కోర్సులతోపాటు పునర్వవస్థీకరించిన కోర్సులను, స్వయంగా నిధులను సమకూర్చుకునే ప్రాతిపదిక మీది మాత్రమే పరిశీలించటం జరుగుతుంది. కంప్యూటర్ ప్రయోగశాల సిబ్బందికయ్యే ఖర్చును విద్యార్థులనుండి వసూలు చేసిన రుసుములనుండి, స్థానిక వనరులనుండి నిధులను సమీకరించటం ద్వారా భరించాల్సి ఉన్నది.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

ఉ.9.10

SMT.R. SHOBHA: Madam Speaker, till now there are no biological courses in all the colleges whether private, aided or unaided or Government in Madanapally. The Science students who complete the Intermediate course and who do not get admission into profession courses are finding very much difficulty to study B.Sc. course. I will be grateful to the Minister for Higher Education who has positively responded to the question posed by me. Further I would like to ask the Minister through you that when action will be initiated and what are the financial implications for this introduction of B.Sc. course as also site requirement.

శ్రీ కరణం రామచంద్రరావు:- అధ్యక్షా, ఈ సైన్స్ కోర్సులను ప్రారంభించి టీచింగ్ చేయడానికి మూడు సంవత్సరాలకు కలిపి17 పోస్టులు, నాన్ టీచింగ్ పోస్టులు 16 అవసరం పడతాయి. దీనికి గాను టీచింగ్ స్టాఫ్‌కు వేతనాల కింద రూ .25.50లక్షలు, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు రూ .7లక్షలు ఖర్చు వస్తుంది. ఈవిధంగా రూ . 32.50లక్షలు ప్రభుత్వానికి ఖర్చు వస్తుంది . కాలేజీవారు రూ.7.5లక్షలు కట్టవలసివుంటుంది. బోటనీ ద్వారా కెమిస్ట్రీ, మేథ్స్, ఫిజిక్స్ పెట్టాలంటే రూ.6లక్షలు, మేథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్స్ పెట్టాలంటే రూ.7.5లక్షలు, బి.ఎస్.సి . ద్వారా మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ పెట్టాలంటే రూ .6.4లక్షలు పబ్లిక్ కాంట్రిబ్యూషన్ కట్టవలసి వుంది. ఇది కాకుండా ఇంకా అదనంగా 600 స్క్వేర్ ఫీట్స్ వసతి ఏర్పాటు చేసుకోవలసివుంటుంది . ఈ నాన్ టీచింగ్ సిబ్బందికి అయ్యే ఖర్చు ప్రభుత్వ పరంగా ఇవ్వడం జరుగుతుంది. ఇది గాక యింకా ప్రభుత్వ పరంగా ల్యాబ్ మెయిన్‌టెనెన్స్‌గాని, బుక్స్ అండ్ జర్నల్స్, రికరింగ్ ఎక్స్‌పెండిచర్ కాని అదనంగా రూ .25.20లక్షలు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె .అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, ప్రభుత్వ మహిళా కళాశాలల్లో ఈ సైన్స్ కోర్సులను పెట్టామని చెప్పారు. ఇది గాకుండా రాష్ట్రంలో ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ ప్రభుత్వ మహిళా కళాశాలలున్నాయి . ఆ కళాశాలల్లో ఈ సైన్స్ కోర్సులను పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? ఎన్ని వున్నప్పటికీ ఈ కోర్సులకు ఆవశ్యకత

చాలా వుండడం వల్ల రద్దీ  బాగా పెరిగింది.  కాబట్టి ప్రభుత్వ ఇస్తున్న సీట్లే గాకుండా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను కొత్తగా  కళాశాలలో పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా?  దయచేసి మంత్రిగారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker,  would the Hon'ble Minister for Higher Education be kind enough to say what is the financial budget for providing Science Laboratories in Government Dgree Colleges.  Secondly, out of the 25 Women Degree Colleges in the State, there is only one in Old City called 'Hussaini Alam Girls Degree College' and the application to provide Science Laboratories is pending in the Education Department for nearly three years.What septs  is he taking?  First of all let him tell what is the financial allocation to provide laboratories in the Government Degree College.  Thirdly, what steps shall be taken to provide Science Laboratory   for Women Degree College in the Old City.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి(వెంకటగిరి):-      అధ్యక్షా, ఇది మహిళల ఉన్నత విద్యకు సంబంధించిన ప్రశ్న.   గౌరవ శాసనసభ్యురాలు ప్రశ్నలు వేస్తూ కంప్యూటర్స్ గురించి ప్రస్తావన తెచ్చారు కాబట్టి నేను కూడా ఒక చిన్న ప్రశ్నను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.   గతంలో ప్రభుత్వం కంప్యూటర్ సైంటిస్టులను తయారుచేసేందుకు  బిసిఎ అనే కొత్త కోర్సును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే .  కంప్యూటర్స్ కొనగలం గాని తర్ఫీదు ఇచ్చే సమర్థవంతమైన అధ్యాపకులు లేక కళాశాలల్లో విద్యార్థులు కష్టాలకు గురవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?  అయినచో ఈ సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలు ఏమిటి?   ఈ అధ్యాపకుల కొరత వల్ల ఎడ్యుకేషన్ క్వాలిటీ తగ్గిపోతున్న  విషయం ప్రభుత్వం గుర్తించిందా?  ఈవిషయంపై ప్రముఖ పత్రికలు వ్యాఖ్యానించిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?   కోర్సును పూర్తి చేసిన వాళ్లు  సంపాదన కొరక విదేశాలకు వెళ్లకుండా రెండు సంవత్సరాలు ఇక్కడే సర్వీసు చేసే విధంగా నిబంధనలు పెట్టి వారి సేవలను ఉపయోగించుకునేందుకు ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

శ్రీ కె .కోటేశ్వరరావు:-  అధ్యక్షా, చాలా నియోజకవర్గాల్లో వున్నటువంటి ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యంలో వుండే డిగ్రీ కళాశాలల్లో  సైన్స్ సెక్షన్స్ లేవు.   కావున ఆవిధంగా లేని ఆయా నియోజకవర్గాల్లోని కళాశాలల్లో ఈ సైన్స్ సెక్షన్స్‌ను కొత్తగా ప్రారంభించే  అవకాశం వుందా?  దయచేసి మంత్రిగారు సమాధానం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:-  అధ్యక్షా, ప్రభుత్వపరంగా  ప్రత్యేకంగా మహిళల కోసం 28 కళాశాలలున్నాయని చెప్పాను. గౌరవ సభ్యులు ఎయిడెడ్, అన్ఎయిడెడ్ కళాశాలల గురించి ప్రస్తావించారు.  గవర్నమెంటు పరంగా కోఎడ్యుకేషన్‌కు సంబంధించి 148 కళాశాలలుంటే,  మహిళలకు ప్రత్యేకంగా 28 వున్నాయి.   అదేమాదిరిగా మొత్తం 176 గవర్నమెంటు కళాశాలలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 181 ఎయిడెడ్ కళాశాలలుంటే,  కోఎడ్యుకేషన్‌కు సంబంధించి 150 కళాశాలలు , ప్రత్యేకంగా మహిళలకు 31 కళాశాలలు వున్నాయి. అన్ఎయిడెడ్ కళాశాలల్లో కోఎడ్యుకేషన్‌కు సంబంధించి 505 కళాశాలలున్నాయి, 114 ప్రత్యేకంగా మహిళల కోసం వున్నాయి. మొత్తం  అన్ఎయిడెడ్‌లో, ప్రైవేటులో 619 కళాశాలలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 803 కళాశాలలుంటే, మహిళలకు ప్రత్యేకంగా 173 కళాశాలలు ప్రత్యేకంగా వున్నాయి. కోఎడ్యుకేషన్, మహిళలకు సంబంధించి మొత్తం రాష్ట్రంలో 976 డిగ్రీ కళాశాలలున్నాయి.

అదేవిధంగా అడిషనల్ కోర్సులను గురిచి అడిగారు.సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను మూడు కేటగిరీలుగా  పెట్టాము.   'ఎ' కేటగిరీలో 14 కోర్సులు, 'బి' కేటగిరీలో 8కోర్సులు  'సి' కేట గిరీలో 22 కోర్సులు న్నాయి.  ఈవిధంగా 44 కొత్త కోర్సులను ఇంట్రొడ్యూస్ చేసి, దాంట్లో కంప్యూటర్స్‌కు సంబంధించినవి, హార్టికల్చర్, అగ్రికల్చర్‌కు సంబంధించినవి, ఆఫీసు మేనేజ్‌మెంటుకు

సంబంధించినవి వున్నాయి, ఈ కేటగరీలను చాలా కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల కింద ఇవ్వడం జరిగింది . ఫీజు స్ట్రక్చర్‌కు సంబంధించి కూడా అనువుగా వుండాలని 'ఎ' కేటగిరీ కి రూ.3000, 'బి' కేటగిరీ కి రూ.2000, 'సి' కేటగిరీకి రూ .1020 పెట్టడం జరిగింది . ఈవిధంగా చాలా కళాశాలల్లో అవకాశాలు కల్పించడం జరిగింది. ముఖ్యంగా బిసిఎ కోర్సు గురించి గౌరవసభ్యులు అడిగారు. వాస్తవంగా అవసరాలను దృష్టిలో పెట్టుకుని చాలా కళాశాలల్లో ఈ కోర్సులను ఇవ్వడం జరిగింది. అధ్యాపకుల కొరతను ప్రభుత్వం గమనిస్తోంది. ప్రభుత్వ కళాశాలలు ఎక్కడ పెట్టినా వాళ్లకు కావలసిన అధ్యాపకులను ఇస్తున్నాం . ప్రైవేటు యాజమాన్యంలో వుండే కళాశాలలకు కూడా అధ్యాపకులను నియామకం చేయాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతోంది . కౌన్సిల్ ద్వారా గాని కమిషనర్ ద్వారా గాని ఈ పర్యవేక్షణ కొనసాగుతోంది . ఆవిధంగా సాంకేతిక పరమైనా విజ్ఞానాన్ని కలిగించడానికి, సరైన విద్యా బోధన జరగడానికి అనువైన పద్ధతుల్లో లెక్చరర్స్‌ను నియామకం చేయడానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతోంది. లెక్చరర్స్ లేని కాలేజీలకు సంబంధించి యాజమాన్యాన్ని మందలించి నియామకం చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం . గౌరవ సభ్యులు చెప్పిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది . సరైన విద్యాబోధన వుండాలనే ఉద్దేశ్యంతో ఈవిధంగా పర్యవేక్షణ చేస్తున్నాం . కోర్సులను పూర్తి చేసిన వారు విదేశాలకు పోకుండా మన దగ్గరే రెండు సంవత్సరాలు వుండాలనే నిబంధనకు సంబంధించి ప్రభుత్వానికి ఎటువంటి ఆలోచన లేదు. ఈ సంవత్సరం ఫస్ట్ ఇయర్ బిఎసి బ్యాచ్ వస్తుంది, వారు ఆ పైన చదువుకోవడానికి రెండు సంవత్సరాల కోర్సును ఒకదాన్ని ఐడెంటిఫై చేశాం .

ఉ.9.20

ఎమ్‌సిఎ మూడు సంవత్సరాల కోర్సు. అలాగే బిసిఎకూడా మూడు సంవత్సరాలు. అన్ని కోర్సులలో మాదిరిగా ఈ కోర్సులో కూడా పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పెట్టాలని, అన్ని కళాశాలలో సన్నాహాలు చేస్తున్నాము. సిలబస్ ఫైనలైజ్ చేశాము, నెక్స్ట్ ఇయర్ నుంచి ఇంట్రడ్యూస్ చేయబోతున్నాము. గౌరవసభ్యులు అన్ని నియోజక వర్గాలలో సైన్సెస్ లేవు కాబట్టి అన్ని చోట్ల పెట్టడానికి ఏర్పాటు చేస్తారా అని అడిగారు. దానికి విధానం చెప్పాను. ప్రభుత్వ కంట్రిబ్యూషన్ రావలసి ఉంది. అక్కడ ఉండే ఎడ్యుకేషన్ కమిటీలు ఆ కోర్సును దృష్టిలో పెట్టుకొని దానికి కావలసిన కంట్రిబ్యూషన్ చెల్లించి, అకామడేషన్ చేస్తే ఏర్పాటు చేస్తాము. ప్రభుత్వ కళాశాలలో రు.25లక్షలు టీచింగ్‌కు, రు.7వేలు నాన్ టీచింగ్‌కు ప్రభుత్వ పరంగా ఇవ్వడం జరుగుతుంది. ల్యాబ్ మెయింటెనెన్సుకు బుక్స్‌కు, జర్నల్స్ తీసుకురావడానికి రు.25లక్షలు ప్రభుత్వపరంగా ఇవ్వడం జరుగుతుంది. ఒవైసిగారు ఓల్డ్‌సిటీలో ఉన్న కళాశాల గురించి చెప్పారు. అక్కడ ల్యాబ్ ఫెసిలిటీ ఉండాలి. సైన్స్ కోర్సు పెట్టాలంటే ప్రభుత్వానికి అయ్యే ఖర్చును చెప్పాను. టీచింగ్‌కు రు.25.50లక్షలు, నాన్ టీచింగ్‌కు రు.7వేలు, ల్యాబ్ మెయింటెయిన్ చేయడానికి , ఇంకా జర్నల్స్ రికరింగ్ ఎక్స్‌పెండిచర్‌కు రు.25లక్షలు ఖర్చు అవుతుంది. ఆ విధంగా ఉంటే ఏర్పాటు చేయడం జరుగుతుంది. వారు ప్రత్యేకంగా ఒక మహిళా కళాశాల పేరు చెప్పారు. దానికి సంబంధించిన వివరాలు తెలుసుకొని, వారికి తెలియచేస్తాను.

మేడమ్ స్పీకర్: ప్రశ్న నెం .144(585) మెంబర్ యొక్క కోరిక మేరకు పోస్ట్‌పోన్ చేయడం జరుగుతుంది.

## హార్టికల్చర్‌కు ప్రత్యేక కమీషన్‌ను ఏర్పాటు చేయుట

Question No. 145(529)

Sri Challa Ramakrishna Reddy, (Koilakunta): Will the Minister for Agriculture be pleased to state:

a) Whether any special Commission has been set up to encourage Horticulture in the State?

b) If so, what are the functions of this Commission? and

c) the incentives that are being given to the Horticulture ryots in the State?

**Minister for Agriculture (Sri Vadde Sobhanadreeswara Rao):**

a) No Sir,

b) Does not arise.

c) A statement is laid on the table of the House.(Annexure_1)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః మేడమ్ స్పీకర్, చాలా థాంక్స్ అమ్మా. చాలా అవకాశాలు ఇచ్చారు. కాని నా ప్రాంతంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా కుందూనది పొంగి, వ్యవసాయం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. అందువల్ల వారం లేట్ అయింది. క్షమాపణ చెప్పుంటున్నాను. హార్టీ కల్చర్‌లో ముఖ్యంగా ఫ్రూట్సు, ఫ్లవర్స్, వెజిటబుల్స్, స్పైసెస్, మెడిసనల్ ఫ్రూట్సు మొదలైనవి వస్తాయి. ఫ్లోరీ కల్చర్ కూడా ఫ్లవర్స్‌లోకే వస్తుంది. నాకు అగ్రికల్చర్ మినిస్టరు గారి మీద నాకు మంచి అభిప్రాయం ఉండేది. ఎందుకంటే, ఆయన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయినప్పటికీ, ఎన్‌జి. రంగాగారి శిష్యుడు అవటం వల్ల అతని వాసన తగిలి, ఈయనకు ఒక మంచి అథారిటీ ఉంది. ఈ రోజు ఆయనపై ఉన్న ప్రేమ, మమకారం నశించి పోతుంది. అలాంటిది జరుగకుండా చేసుకోమని మీద్వారా తెలియచేస్తున్నాను. ఒకనాడు కేంద్రంలో పి.వి.నర్సింహరావుగారి ప్రభుత్వంలో ఒక పెద్ద మహా నాయకుడు బలరాం జక్కర్‌గారు వ్యవసాయ శాఖా మంత్రిగా ఉన్నారు. అప్పుడు ........

(అంతరాయం)

ప్రతిదానికి అబ్జక్షన్ చెబితే ఎలా? నీళ్లు లేకుండా ఉందమ్మా. నన్ను మాట్లాడనివ్వండి. బలరాం జక్కర్‌గారు వ్యవసాయ శాఖామంత్రిగా ఉన్నప్పుడు రు.5వేల కోట్ల సబ్సిడీని రద్దు చేస్తే, ఏ మాత్రం పట్టించుకోకుండా సైలెంట్ అయ్యాడు. అందువల్ల ఆయన మీద గౌరవం పోయింది. ఆయనంటే నాకు చాలా గౌరవం ఉండేది. ఆంధ్రరాష్ట్రంలో, ఈ హైటెక్ పరిపాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యం అయిపోతుంటే, వడ్డే శోభనాద్రీశ్వరరావుగారు పట్టించుకోకపోవడం వల్ల చాలా బాధ కలుగుతోంది. ఇదెందుకు చెబుతున్నానంటే, వ్యవసాయ రంగంలో ఉన్నవాడిని. నేను పుట్టినప్పటి నుండి పంట పొలాలలో పెరిగి, పంటలు పండించి, భారత రాష్ట్రపతి అవార్డు తీసుకున్నాను. వరల్డ్ రికార్డు కూడా తీసుకున్నాను. అందుకని కొంచెమైనా చెప్పనివ్వండి. గొప్పలు చెప్పుకోవటం కాదు. కనీసం మమ్ములను చెప్పనివ్వండి............

శ్రీ ఇ. దయాకర్ రావుః అధ్యక్షా

(అంతరాయం)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః నవ్వడం కాదు లెండి. మా వాళ్లను నవ్విస్తున్నారు. దయాకర్‌రావు అంత వ్యంగ్యం వద్దులే. పండ్లతోటల విషయానికి వస్తే డ్రిప్ ఇరిగేషన్ ఉంది. దీని వల్ల 40 శాతం వాటర్ సేవ్ అవుతుంది. అంతే కాకుండా ఈల్డింగ్ కెపాసిటీ పెరుగుతుంది. దానికి తోడు అన్ లెవెల్, అప్ ల్యాండ్స్‌లో ఇరిగేషన్‌కు ఫెసిలిటీ ఉంటుంది. ఈ డ్రిప్ ఇరిగేషన్‌కు కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను డైవర్ట్ చేశారా, లేదా? ఒప్పుకుంటారా, లేదా? దీని గురించి మీ ద్వారా అడుగుతున్నాను. 1998వ సంవత్సరంలో డ్రిప్ ఇరిగేషన్‌కుగాను రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన సబ్సిడీలు, ఈ రోజు వరకు రిలీజ్ చేయలేదు. వాస్తవమా, కాదా? దానికి సంబందించి ముఖ్యమంత్రిగారికి ఇరిగేషన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు మే నెల ఆరవ తేదిన ఒక ఉత్తరం వ్రాశారు. అందులో రు.19.42కోట్లు బకాయిలు ఈనాటికి కూడా చెల్లించలేదని అన్నారు. ఇప్పటి వరకు ఒక్క పైసా కూడ చెల్లించలేదు.

మన నిధుల విషయంలో కేంద్ర నిధులకు మనం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల, కేంద్ర నిధులు ప్రశ్నార్థకంగా మారిన మాట వాస్తవమా? బడ్జెట్‌లో, మహారాష్ట్ర, రు.26కోట్లు కేటాయిస్తే, కర్నాటకలో రు.29.47కోట్లు కేటాయిస్తే, మన రాష్ట్రం మాత్రం కేవలం రు.13కోట్లు కేటాయించారు. హార్టీ కల్చర్ డెవలప్ కావాలంటే ఏ విధంగా డెవలప్అవుతుంది?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః నిన్న అగ్రికల్చర్ డిమాండ్ ఉంది. మీరుంటే బాగుండేది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః మేడమ్ హార్టీ కల్చర్ కు సంబందించింది. రాష్ట్రంలో దీనికి సంబందించి రైతులకు ఎలాంటి ప్రోత్సాహకాలు ఇచ్చారు? ఏమీ ఇవ్వలేదని చెప్పడానికి కూడా అవకాశం లేకుంటే ఎలా? ఇది మంచి ప్రశ్న అమ్మా.

మేడమ్ స్పీకర్ః నిన్న మీరు లేరు. అగ్రికల్చర్ డిమాండ్సులో అడిగి ఉంటే బాగుండేది.

ఉ.9.30

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః మేడమ్, నేను రెలివెంట్‌గానే అడుగుతున్నాను. హార్టీకల్చర్‌కు సంబంధించే కదా అడిగేది? కర్నాటకలో హార్టీకల్చర్ ఉంది. అక్కడ 1000 మంది ఉన్నారు. మహారాష్ట్రలో 700 మంది ఉన్నారు. డెవలప్ కాలేదని చెప్పడానికి చెబుతున్నాను. ఇక్కడ కేవలం 200 మందే ఉన్నారు. నిజమా, కాదా, కనుక్కోండి. మేడమ్, సబ్జెక్ట్ నుంచి డైవర్ట్ కానే కాను. నాకు కొంచెం అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ః నిన్న ఈ డిమాండ్ వచ్చింది. అప్పుడు మాట్లాడి ఉండవచ్చు కదా? డిమాండ్‌లో ఏం చేశారు?

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః ఇది హార్టీక ల్చరే. ఫ్లవర్స్‌కు సంబంధించి 5 సంవత్సరాల క్రిందట ఫ్లోరీ కల్చర్ మన రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు వచ్చినట్లుగా డెవలప్ అయింది. ఈ రోజు ఒక్క కంపెనీ కూడా లేదు.

మేడమ్ స్పీకర్ః మీకు చాలా టైం ఇచ్చాను. కూర్చోండి. మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః మేడమ్, రామకృష్ణా రెడ్డిగారు నిన్న డిమాండ్‌లో మాట్లాడి ఉంటే వారి విలువైన సూచనలను, అభిప్రాయాలను చెప్పి ఉంటే చాలా సముచితంగా ఉండేది. ఇది స్టార్డ్ క్వశ్చన్. చెప్పడానికి వారికీ, సమాధానం వివరంగా ఇవ్వడానికి నాకూ అవకాశం తక్కువ ఉంటుంది. ముఖ్యంగా వారు రైజ్ చేసిన వాటిలో డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి, హార్టీకల్చర్‌కు, ఇక్కడ పని చేసే ఉద్యోగుల సంఖ్య గురించి, ఫ్లోరీ కల్చర్ గురించి చెప్పారు. మన రాష్ట్రంలో హార్టీకల్చర్‌కు సంబంధించి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకుంటోంది. మన రాష్ట్రం ఇందుకు సంబంధించి ఆయిల్‌పామ్‌లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది.చిల్లీస్, టర్మరిక్‌లలో కూడా మొదటి స్థానంలో ఉన్నాము. మాంగోస్, రెండవ స్థానంలో ఉన్నాము. సిట్రస్‌లో మొదటి స్థానంలో ఉన్నాము. హార్టీకల్చర్ సెక్టార్‌లో గణనీయంగా ముందున్నాము. డ్రిప్ ఇర్రిగేషన్‌కు సంబంధించి కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోంది. నిన్నటి వరకూ దీనికి సంబంధించి 90 శాతం నుండి 70శాతం ఉండేది. దానిని కేంద్ర ప్రభుత్వం 50 శాతం నుండి 35 శాతానికి మార్చింది. ఆ స్కీమును కొనసాగిస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పారు. నిరుడు ఇవ్వవలసిన రు. 12 కోట చిల్లర విషయంలో జాప్యం అయిందని అన్నారు. ఆల్‌రెడీ రిలీజ్ చెయ్యడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. స్టాఫ్ విషయంలో చెప్పారు. మొత్తం రాష్ట్రంలో 898 హార్టీకల్చర్ శాఖలో పోస్టులు ఉన్నాయి. అందులో 200 వరకూ వేకెంట్ ఉన్నాయి. మిగతా వారు అంతా పని చేస్తున్నారు. ఇక్కడ మనవి చేసేది, ఎంత మంది ఉన్నారు అని కాదు. ఏ విధంగా వారితో పనిచేయించగలుగుతున్నాము అనేది చూడాలి. మన రాష్ట్రంలో కార్యక్రమాలు కుంటుపడకుండా ముందుకు తీసుకుపోతున్నాము

అంటే ఆ కోణంలో చూస్తే మొదటిగా రైతు బజార్లను మనమే పెట్టాము. మనను చూసి తమిళనాడులో, ఇతర రాష్ట్రాలలో కూడా పెట్టి, బ్రహ్మాండంగా ముందుకుపోతున్నారు. వినియోగదారులకు ఎక్కువ కూరగాయలు లభించాలి, రైతులకు మంచి ధర రావాలి అని పెట్టాము. 50 శాతం విత్తనాలు, కూరగాయలకుగాను సబ్సిడీ మీద ఇస్తున్నాము. చంద్రబాబునాయుడుగారు వచ్చిన తరువాత మొదటిసారిగా హార్టీకల్చర్ షోస్ ప్రారంభించాము. ఫ్లోరీకల్చర్ షోస్ కూడా పెడితే, లక్షలాది మంది చూసి వెడుతున్నారు. హైదరాబాదులోనే కాకుండా రాష్ట్రం మొత్తం మీద వ్యాపించాలి అనే ఉద్దేశంతో విజయవాడలో, విశాఖపట్నంలో  కూడా ఈ షోస్ పెట్టినందు వల్ల మొక్కలు కొనుక్కొని వెడుతున్నారు. నర్సరీ మేళాలు పెట్టాము. చాలా బాగా పని చేస్తున్నాయి. ఫ్లోరీ కల్చర్‌కు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి ఫ్లోరీకల్చర్ పార్క్‌ను పెట్టాలని కుప్పంలో అయితే బెంగుళూరుకు దగ్గరగా ఉంటుందని, అక్కడి వాతావరణం బాగుంటుందని అక్కడా, హైదరాబాదులో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వస్తుంది కనుక ఉపయోగంగా ఉంటుందని ఇక్కడ డెవలప్ చెయ్యాలని అనుకున్నాము. ఎయిర్ పోర్టు  దగ్గరగా ఉండడం వల్ల రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలకు ఉపయోగించేట్లు ఉంటుంది. వాటర్ కన్‌సర్వేషన్ హార్టీకల్చర్ గార్డెన్స్, ఫ్లోరీ కల్చర్‌కు ఉపయోగించేట్లు ముందుకు పోతున్నాము. హైదరాబాదులో అతి త్వరలో లీఫ్ ఎనాలసిస్ బయో టెక్నాలజీ ల్యాబ్ ప్రారంభించబోతున్నాము. హార్టీకల్చర్‌లో ఆయిల్‌పామ్ ముఖ్యమైన పంట. గౌరవ సభ్యులకు ఒక విషయం మనవి చేస్తున్నాను. కొన్ని సందర్భాలలో కేంద్రం నుంచి నిధులు రావడం ఆలస్యం అయితే, మన రైతుల కోసం, వారికి కావలసిన కార్యక్రమాలను తీసుకోడానికి ముందుకు పోతూ ముందు ఖర్చు పెట్టి, తరువాత రియంబర్స్ చేసుకుంటున్నాము. గవర్నమెంట్ అంటే  ఎక్కడయినా కానీ నిధులు ఒక అవసరానికి వస్తే, తాత్కాలికంగా అత్యవసరమైన వాటికి ముందు ఖర్చు చేసి, తరువాత రియంబర్స్ చెయ్యడం జరుగుతుంది. అడ్మినిస్ట్రేషన్‌లో జరిగే ప్రక్రియ. ఇది అభ్యంతరకరమైన విషయం కాదు.

శ్రీ జి.ఎస్. రావు(కొవ్వూరు)ః అధ్యక్షా, మంత్రిగారు ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్, హార్టీకల్చర్ గురించి చాలా చెప్పారు. వారి సమాధానం కూడా ఎవరూ ఇంత వరకూ చెప్పనంత పెద్దగా, వివరంగా ఇచ్చారు. ఒక ప్రశ్నకు 6 పేజీల రిటెన్ ఆన్సర్ ఇచ్చారు. చాలా సంతోషం . వారి ఇంట్రస్ట్‌కు సంతోషం . వారు ఆన్సర్‌లో ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ గురించి చెబుతూ కేవలం డ్రిప్ ఇర్రిగేషన్ గురించి చెప్పారు. వాటి సబ్సిడీల గురించి మాట్లాడారు. అదొకటే కాదు. చాలా విషయాలు హార్టీకల్చర్‌లో ఉన్నాయి. ముఖ్యంగా హార్టీకల్చర్ దెబ్బతిన్నది సైక్లోన్ వచ్చినప్పుడు. ఆ సమయంలో విపరీతంగా పళ్ల తోటలు, చెట్లు పడిపోవడం జరిగింది. గతంలో కూడా చాలా సార్లు జరిగింది. ప్రభుత్వం పట్టించుకోలేదు. వారికి సబ్సిడీలు ఇవ్వడం లేదు. సర్వనాశనం అవుతోంది. లక్షలు పెట్టుబడి పెట్టి, దశాబ్దాలు పెంచిన తోటలు పోతున్నాయి. వారు సర్వనాశనం అవుతున్నారు. సేఫ్టీ, సెక్యూరిటీ లేదు. క్రాప్ ఇన్‌స్యూరెన్స్ లేదు.

మేడమ్ స్పీకర్ః క్లారిఫికేషన్ అడగండి. స్పీచ్ ఇస్తే ఎట్లా? అప్పుడే 9. 40 గంటలయింది.

శ్రీ జి.ఎస్. రావుః రిలవెంట్‌గా  అడుగుతున్నాను. ప్లీజ్. తోటల మీద ముఖ్యంగా పెస్ట్ ప్రాబ్లం ఉంది. పెస్ట్ కంట్రోల్ చెయ్యాలి అనేది స్పెసిఫిక్ ప్రాబ్లమ్ కాదా చెప్పండి. సభ్యులను అడగనివ్వకుండా మంత్రిగారు చెబుతుంటే ఏం చెప్పాలి?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావుః వారు అడిగిన దానికి నేను ఇచ్చిన సమాధానంలోనే కొన్ని విషయాలు చెప్పాలనే ఉద్దేశంతో, హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ తరఫున ఏమేం చెయ్యాలో , ఏ కార్యక్రమాలున్నాయో, మోడాలిటీస్ ఏమిటి, ఫైనాన్షియల్ పేట్రన్ ఏమిటి, స్కీములు, సబ్సిడీలు ఏమిటి అన్ని వివరాలు తెలిపాను.  అందుకే వివరంగా ఇచ్చాను. వారు అడిగిన ప్రశ్నలో హార్టీకల్చర్ పంటలకు క్రాప్ ఇన్‌స్యూరెన్స్ గురించి చెప్పారు. దీనికి గతంలో లేదు. క్రొత్తగా పెట్టిన నేషనల్ అగ్రికల్చర్ ఇన్‌స్యూరెన్స్ స్కీములో హార్టీకల్చర్ క్రాప్స్ కూడా కవర్ అవుతాయి. కాకపోతే ఒకటి, మూడు సంవత్సరాల వ్యవధిలో వీటికి కూడా భీమా పథకం వరిస్తుంది. దీనవికి కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. వస్తుంది. మా ప్రభుత్వం నుంచి కేంద్రాన్ని అడిగాము. మిగతా రాష్ట్రాల కంటే మనది సముద్రం

ప్రక్కన ఉండడం వల్ల చాలా ఎక్కువగా తుఫానులు వచ్చి, కొబ్బరి, మామిడి, ఇతర పంటలుకు నష్టం కలుగుతోంది. దీనికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. త్వరలో ఇంక్లూడ్ చెయ్యబోతున్నారు. హార్టీ కల్చర్ అభివృద్ధి కోసం చీడపీడల నివారణ, హార్టీకల్చర్ పంటల నాణ్యత అభివృద్ధి చేసి, ఇతర దేశాలకు ఎక్కువ ధరకు ఎగుమతి చెయ్యడానికి – వీటన్నిటి కోసం కొన్ని దేశాల హార్టీకల్చర్ గ్రోయెర్స్, సైంటిస్టులతో, బిజినెస్ హవుస్‌తో, నిపుణులతో మాట్లాడి, బ్యాక్‌వర్డ్, ఫార్వర్డ్ లింకేజ్‌లను ఏర్పాటు చెయ్యడానికి తగు చర్యలు తీసుకుంటున్నాము.

మేడమ్ స్పీకర్: క్వ. నెం .146 (732) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను, క్వ. నెం.147(645) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను.

నెక్ట్స్ క్వశ్చన్ నెం . 733, మినిస్టర్ ఫర్ మైన్స్.

ఉ.9.40

## నల్గొండ జిల్లాలో గల గ్రామ పంచాయితీలలోని అటెండర్ల సర్వీసుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం . 148(733–ఎఫ్)

సర్వశ్రీ డి. గోపాల్ (కొత్తూరు), ఎం . శిఖామణి(కోడుమూరు), డి. రెడ్యానాయక్(డోర్నకల్), ఆర్. నివాస్(మిర్యాలగుడ): గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) నల్గొండ జిల్లాలో అటెండర్లు, బిల్లు కలెక్టర్లను నియమించిన గ్రామ పంచాయతీలు ఎన్ని?

(బి) గత 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఈ అటెండర్ల సర్వీసులను పర్మినెంట్ చేయని విషయం వాస్తవమేనా?

(సి) అయితే, వారిని ఎప్పుడు పర్మినెంట్ చేస్తారు?

**ముఖ్యమంత్రి తరపున గనుల శాఖా మంత్రి ( శ్రీ పి. శ్రీనివాస రెడ్డి)**

(ఎ) 79 మంది అంశకాలిక అటెండర్లను, 228 మంది అంశకాలిక బిల్లు కలెక్టర్లను అంతే సంఖ్య గల గ్రామాలలో ఏకీకృత వేతనంపై నియమించడం జరిగింది.

(బి) అవునండీ. అయితే, ఈ ఉద్యోగులు 25.11.93 నాటికి 3–10 సంవత్సరాల వరకు గల సర్వీసును పూర్తి చేశారు.

(సి) నియమాల ప్రకారం పరిశీలన చేయుట కోసం జిల్లాల నుండి ఏకీకృత ప్రతిపాదనలను పొందడం జరుగుతున్నది. అర్హులైన వారిని రెగ్యులరైజ్ చెయ్యడం జరుగుతున్నది.

శ్రీ డి. గోపాల్: నల్గొండ జిల్లాలోనే కాదు మొత్తం తెలంగాణా జిల్లాలలో గ్రామ పంచాయతీలలో కారోబార్స్, అటెండర్స్, స్వీపర్స్ వంటి పోస్టులలో పని చేసే వారిని ఇంత వరకూ పర్మనెంట్ చెయ్యలేదు. వారికి రావలసిన వేతనాలు కూడా సరిగ్గా ఇవ్వడం

లేదు. నల్గొండ జిల్లాలో మాత్రమే 11 వందల గ్రామపంచాయతీలు ఉన్నాయి. కేవలం 200 పోస్టులు ఫిలప్ చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తరువాత నుంచీ పని చేస్తున్న వారిలో ఇంత వరకూ ఎవరినీ పర్మినెంట్ చెయ్యలేదు. ఈ విషయంలో వెంటనే గ్రామ పంచాయతీ ఉద్యోగస్థులకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను ఇవ్వడం, వారిని పర్మినెంట్ చెయ్యడం గురించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః 1198 మంది పార్ట్‌టైం ఉద్యోగులు ఉన్న మాట వాస్తవం . కానీ వారిని రెగ్యులరైజ్ చెయ్యడానికి గల నిబంధనల ప్రకారం సర్వీసు కాలం పూర్తి చెయ్యాలి. అక్కడ వేకెన్సీలు ఎరైజ్ అయితే ఆ స్థానంలో నియమ నిబంధనల ప్రకారం, గవర్నమెంట్ జి.వొ ప్రకారం భర్తీ చెయ్యడం జరుగుతుంది. ప్రస్తుతానికి నల్గొండ జిల్లాలో నియమ నిబంధనల ప్రకాం రెగ్యులరైజ్ చెయ్యడానికి కేవలం 15 స్వీపర్ పోస్టులే వేకెంట్‌గా ఉనాయి. వాటిని భర్తీ చెయ్యడానికి ప్రతిపాదనలు జిల్లా అధికారుల నుంచి తెప్పించే ప్రయత్నం చేస్తాము. నియమించడం జరుగుతుంది.

శ్రీ డి. గోపాల్ః 11 వందల గ్రామ పంచాయితీలలో 15 మంది స్వీపర్స్ ఉన్నారన్నారు. నేను గ్రామపంచాయతీ సర్పంచ్‌గా 15 సంవత్సరాలు పని చేశాను. నా నియోజక వర్గంలో కనీసం మాకు గల గ్రామపంచాయతీలలో ఒక్క అటెండర్ కూడా లేరు. కారోబర్ లేదు. అప్పీల్ చేశాము. ఉద్యోగస్థులు కోర్టుకు వెళ్లారు. కేవలం ఈ విచక్షణ తెలంగాణా జిల్లాలలోనే ఉంది. కనుక దయచేసి వెంటనే దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః గోపాల్‌గారు అడిగారు. 15 స్వీపర్ పోస్టులు అరైజ్ అయినట్లు చెప్పాను.టోటల్ వేకెన్సీలు కాదు. జిల్లావ్యాప్తంగా పర్మినెంట్ స్వీపర్స్, కామాటీలు 201 మంది ఉన్నారు. కనుక దయచేసి వారు గమనించాలి. వేకెన్సీలు 15 కానీ మొత్తం కాదు.

శ్రీ డి. గోపాల్ః 11 వందల గ్రామపంచాయతీలలో 15 మందా? మంత్రిగారు తప్పు సమాచారం ఇస్తున్నారు.

(అంతరాయం)

## గ్రామ పరిపాలనాధికారుల పోస్టులను పైస్థాయికి పెంచుట

Q.No. 149(241)

S/sri Gadde Babu Rao, (Cheepurupally), N.Anjaneyulu,(Yellareddy), C. Muthyam Reddy,(Dommata), A.V. Suryanarayana Raju,(Razole), P. Raghunatha Reddy, (Nallamada) D. Uma Maheswara Rao (Nandigama), Seethamsetti Venkateswara Rao (Yellavaram) Smt. P. Varalakshmi(Visakhapatnam): Will the MINISTER FOR REVENUE be pleased to state:

a) Whether any representation has been received from the President, Andhra Pradesh Village Administrative Officers Federation urging the Chief Minister to upgrade the post of Village Administrative Officer in the State to that of Junior Assistant cadre and make it a full time one;

b) If so, the action taken by the Government in this regard;

c) Whether it is a fact that they perform the duties pertaining to many Government Departments at village level and though it is a part time job they work for not less than 16 hours a day;

d) Whether it is also a fact that they have requested for payment of enhanced honorarium due to Village Assistant Officers from July, 1996, immediately; and

e) If so, the action taken by the Government in the matter?

MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU)

a & b) Representations have been received from A.P. Village Administrative Officers Federation from time to time, demanding Village Administrative Officers to be made full time Government employees or to be made Junior Assistants. The Village Administrative Officers went on strike from 16.4.1999 to 11.5.1999, demanding among other things pay scales.

c) The Village Administrative Officers are performing the duties at Villate level as specified in Rule 18 of Andhra Pradesh Village Administrative officers Svice Rules, 1990. They perform duties as Village Administrative Officers relating to General Administration, Revenue, Police functions, Community Welfare and development duties and aother Miscellaneous duties as part time employees.

d & e) The Government in Memo No. 26740/V.O.1/98, Revenue (V.O.) Department, dated 6.10.1999 issued orders for payment of the arrears of enhanced honorarium to the Village administrative officers for the period from 9/96 to 11/96.

శ్రీ జి. బాబూరావుః ఈ గ్రామ పరిపాలనాధికారులు ప్రతి గ్రామంలో ప్రతి మనిషి పుట్టిన దగ్గర నుండి, చనిపోయే వరకూ వారి జనన మరణాల వివరాలు ఎన్‌రోల్ చేస్తారు. వీరిన జూనియర్ అసిస్టెన్స్‌గా గుర్తించి, వారికి సర్వీస్ రూల్స్ ఏ విధంగా ఉన్నాయో అదే రకంగా వీరికి కూడా వర్తింపచేసే ఆలోచన ఉందా? 1990 నవంబరులో జి.వొ.ఎంఎస్.నెం . 943లో వారి విధుల గురించి ఏమేమి చెయ్యాలో అనేది ఇచ్చిన విషయం వాస్తవమా? ఒకటి, రెండు గ్రామాలలో ఎవరయినా కరెంటును తెఫ్ట్ చేస్తే వెంటనే వారిని పట్టుకుని ప్రభుత్వానికి అప్పగించాలని 18వ రూల్‌లో గల మాట వాస్తవమేనా?

ఉ.9.50

ఎన్ని పట్టుకున్నారు? విమానాలు పడిపోయినా, హెలికాప్టర్లు పడిపోయినా వెంటనే ప్రభుత్వానికి తెలియపరచవలసిన అవసరం ఉంది. ఎన్ని కేసులు పెట్టారు? ఎన్ని విమానాలు పడిపోయాయి? ప్లేగు, కలరా వస్తే వెంటనే ప్రభుత్వానికి తెలియ పరచాలి. లేదా అక్కడ దగ్గరలో ఉన్న సంబంధించిన హాస్పిటల్‌కు తెలియపరచవలసిన అవసరం ఉంది. అసలు ఈ విధులు ఎన్ని చేశారు? ఎంతమంది చేశారు? చేయని వారి పైన చర్య తీసుకుంటారా?

శ్రీ పి. అశోకగజపతి రాజు:- జూనియర్ అసిస్టెంట్స్‌ను కన్సిడర్ చేయమన్నారు. అది ప్రస్తుతానికి వీలు కాదు. ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. అయితే మిగతా విషయాలలో బర్త్ టు డెత్ రిజిస్టర్స్ కానీ, ఎలక్ట్రిసిటీ థెఫ్ట్ గురించి కానీ ఎయిరోప్లేన్స్ క్రాష్ అసిస్టెన్స్ గురించి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం కానీ, ప్లేగు, కలరా డిసీజెస్ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం కానీ these are the part of the duties. ఎన్ని థెఫ్ట్స్ అయ్యాయి, ఎన్ని కేసులు బుక్ అయ్యాయి, ఎన్ని ఎయిరో ప్లేన్స్ క్రాష్ చేశారు ఆ వివరాలు నాదగ్గర లేవు.

మేడమ్ స్పీకర్:- ఆ వివరాలు సర్క్యులేట్ చేయండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU:- It will be too voluminous also to circulate because I do not think these are daily occurances. I cannot answer certain things. ప్లేగు జరిగిందా అంటే మన రాష్ట్రంలోనే ప్లేగు లేదు. ఎన్ని కేసులు వచ్చాయి అంటే నేను ఎలాగ వెతికేది? ఇలాంటి సమస్యలు కొన్ని ఉంటాయి. ఈ క్వశ్చన్స్ అన్ని పార్ట్ ఆఫ్ ది డ్యూటీస్ ఉన్నాయి. కానీ ఈ విషయాలకు నా వద్ద సమాచారం లేదు.

## ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాలకై ఏక రకమైన మార్గదర్శక సూత్రాలు

ప్రశ్న నెం.150 (600)

శ్రీ కె. హరి బాబు(విశాఖపట్నం): గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) రాష్ట్రంలో ప్రైవేటు మరియు యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలలలో రెండింటిలోనికి ప్రవేశాలకై ఒకే రకమైన మార్గదర్శక సూత్రాలు ఏవైనా ఉన్నావా? లేనిచో అందుకు గల కారణములు ఏమిటి?
(బి) గత మూడు సంవత్సరాలలో ప్రైవేటు మరియు యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలలకు విడుదల చేసిన గ్రాంటుల వివరాలేమిటి?
(సి) యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలలకు కేటాయించిన గ్రాంట్లను తగ్గించాలని ప్రభుత్వం యోచిస్తున్నదా?
(డి) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**సాంకేతిక విద్యాశాఖమంత్రి ( శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్)**

(ఎ) అవునండీ.
(బి) ప్రైవేటు ఇంజనీరింగు కళాశాలలకు ఎలాంటి గ్రాంటు సమకూర్చ లేదు. గత మూడు సంవత్సరాలకు విశ్వ విద్యాలయ ఇంజనీరింగు కళాశాలలకు విడుదల చేసిన సహాయక గ్రాంటు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | మొత్తం (రు. లక్షలలో) |
|---|---|

| | |
|---|---|
| 1996-1997 | 1468.03 |
| 1997-1998 | 1714.76 |
| 1998 -1999 | 2080.66 |

(సి) లేదండి.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. హరిబాబు:- అధ్యక్షా, విశ్వవిద్యాలయాలలో ఇంజనీరింగు కళాశాలల్లో, ఇంజనీరింగ్ ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశానికి ఒకే రకమైన మార్గదర్శక సూత్రాలు ఉన్నాయా, అంటే ఔనండీ అని చెప్పారు. మార్గదర్శక సూత్రాలు ఒకటే అయినప్పటికీ కొంత తేడా ఉంది. విశ్వవిద్యాలయాలలో ఉన్న సీట్లు ప్రైవేటు కళాశాలల్లో ఉన్న సీట్లు రెండు రకాలుగా జరుగు తున్నాయి. ఒకటి – ఫ్రీ సీట్లు. రెండు – పేమెంటు సీట్లు. ప్రైవేటు కళాశాలల్లో పేమెంటు సీట్లు ఫ్రీ సీట్లు ఉన్నాయి. విశ్వవిద్యాలయ కళాశాలల్లో ఫ్రీ సీట్లు ఉన్నాయి. పేమెంటు సీట్లు లేవు. ఈ మార్గదర్శక సూత్రాలలో తేడా ఉన్న మాట నిజమేనా? ఫ్రీ సీట్లకు గతంలో ఫీజు 5 వేల రూపాయలు ఉండేది. పేమెంటు సీటుకు రు.35 వేలు ఉండేది. ఎన్.ఆర్.ఐ కోటా ప్రైవేటు కళాశాలల్లో ఉంది కానీ విశ్వవిద్యాలయాలలో ఎన్.ఆర్.ఐ కోటా లేదు. 5 శాతం నుంచి 10 శాతం ఎన్.ఆర్.ఐ కోటా సీట్లు పెంచి ఫీజులు పెంచకుండా ఉండే ప్రయత్నం చేస్తామని ప్రభుత్వం చెప్పింది. ఏ విధంగా చేసింది? లేకపోతే ఫీజులు పెంచే విషయం ప్రభుత్వం అనుమతించిందా? దాదాపు విశ్వవిద్యాలయాలకు, కళాశాలలకు రు.23 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ప్రైవేటు కళాశాలల్లో ఏ విధమైన గ్రాంటు ఇవ్వలేదు. ఇవ్వాళ మీరు ఏ మార్గదర్శక సూత్రాలు ప్రైవేటు కళాశాలల్లో విధిస్తున్నారో, అనుమతిస్తున్నారో, అవే మార్గదర్శక సూత్రాల మీద కనుక మాకు అడ్మిషన్స్ చేసుకునే అవకాశం ఇచ్చినట్లయితే మా కళాశాలల్లో కూడా ఈ యొక్క మౌలిక సదుపాయాలను చేసుకోగలుగుతాము – ప్రభుత్వం నుంచి ఏమీ ఆశించకుండా మాకు ఆ విధమైన అవకాశం కల్పించమని విశ్వవిద్యాలయ కళాశాలలు ప్రభుత్వానికి ఏమైనా విన్నపం సమర్పించిందా? సమర్పించినట్లయితే ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకుంది?

శ్రీ ఏ. రాజేంద్రప్రసాద్:- గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఉన్నికృష్ణన్ జడ్జిమెంట్ ఆధారంగా చేసుకుని కొన్ని గైడ్ లైన్స్ ను ఈ అడ్మిషన్స్ కోసం మనం తయారు చేసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. వాస్తవానికి విశ్వ విద్యాలయాలలో ఉన్న కళాశాలలకు పేమెంట్ సీట్స్ లేవు. ప్రైవేటు కళాశాలల్లో జీ.ఓ.ఎమ్.ఎస్ నెం.184, ఎడ్యుకేషన్, డేటెడ్ 20-8-93 ప్రకారం కొన్ని రూల్స్ ఫ్రేం చేసుకోవడం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారంగా ఫ్రీ సీట్లు ఇన్ని, పేమెంటు సీట్లు ఇన్ని నిర్దేశించారు. ఫ్రీ సీట్లు ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో 50 శాతం, మిగతా 50 శాతం పేమెంట్ సీట్స్ ఉన్న మాట వాస్తవం. 5 శాతం ఎన్.ఆర్.ఐ కోటా క్రింద గతంలో ఉండేది. దీనిని 5 నుంచి 10 శాతానికి ఈ సంవత్సరం పెంచడం జరిగింది. జీ.ఓ.ఎమ్.ఎస్ నెం.113, 8.8.2000 నాడు దీనిని ఇష్యూ చేయడం జరిగింది. ఏవైతే పేమెంట్ సీట్స్ 50 శాతం ఉన్నాయో దానిలో నుంచి ఈ 10 శాతం తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా విశ్వ విద్యాలయాలలో ప్రభుత్వం దగ్గర ఏదైనా ప్రతిపాదన ఉందా అని అడగడం జరిగింది. ఈ నాడు అదే ఉద్దేశ్యంతో ఈ విశ్వవిద్యాలయాలను సెల్ఫ్ ఓరియంటెడ్ – వారి కాళ్ల మీద వారు నిలబడడానికి ఏ రకంగా నిలబడగలరో సూచనలు చేయమని చెప్పడం జరిగింది. వాటిని ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. అదే విధంగా ఫీజులు పెంచారా అని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ట్యూషన్ ఫీజులు మాత్రం పెంచడం జరగలేదు.

శ్రీ కె.హరిబాబు:- మన రాష్ట్రంలో ఏవైతే ఎన్.ఆర్.ఐ సీట్స్ ఉన్నాయో వాటిలో ప్రవేశం లభించడానికి ఎమ్సెట్ ర్యాంకుతో సంబంధం లేకుండా ఇస్తున్నాము. కానీ ఒక నిబంధన పెట్టాము. 60 శాతం మార్కులు రావాలి అని. కానీ మహారాష్ట్ర, కర్నాటక, మిగతా రాష్ట్రాలలో ఈ 60 శాతం నిబంధన లేకపోవడం మూలాన మన రాష్ట్రంలో ఉన్న అనేక మంది విద్యార్థులు ఎన్.ఆర్.ఐ కోటా క్రింద ఆ యా రాష్ట్రాలకు వెళ్లడం జరుగుతున్నది. మన రాష్ట్రానికి రావలసిన డబ్బు ఇతర రాష్ట్రాలకు పోతున్నది. ఈ 60 శాతం మార్కులు అన్న నిబంధన తొలగించడానికి ప్రతిపాదన ఏదైనా మంత్రి గారి దగ్గర ఉన్నదా?

శ్రీ ఏ.రాజేంద్ర ప్రసాద్:- గవర్నమెంటాఫ్ ఇండియా ఎ.ఐ.సి.ఇ.టి కొన్ని రూల్స్ ప్రిస్క్రైబ్ చేసింది. దానిని ఆధారంగా చేసుకుని జీ.ఓ.ఎమ్.ఎస్ నెం.256, డేటెడ్ 17.11.93 న minimum qualification for the candidates to be admitted in lieu of NRI and foreign students is the First Class in Intermediate or equivalent examination also in the concerned groups. అయితే మిగతా రాష్ట్రాలలో వారు చెప్పింది వాస్తవం. పక్కనున్న తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో 50 శాతం మార్కులు వచ్చినట్లయితే ఎన్.ఆర్.ఐ సీట్లలో తీసుకోవడం జరుగుతున్నది.
ఉ.10.00

మిగతా రాష్ట్రాలలో వారు చెప్పింది వాస్తవం . ప్రక్కనున్న తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో యాభై శాతం మార్కులు వచ్చినట్లయితే ఎన్ఆర్ఐ ప్రాతిపదికగా తీసుకోవటం జరుగుతుంది. మనం ఎఐసిటిఇ వారు అరవై శాతం ఉండాలని చెప్పడం వల్ల అదే ప్రాతిపదికన తీసుకోవడం జరుగుతుంది. అయినప్పటికి గౌరవసభ్యులు చెప్పిన సూచనను పరిగణనలోకి తీసుకొని చేయడానికి చూస్తాము.

ప్రకటన

MADAM SPEAKER: There is an announcement to the House.

I am to announce to the House that a working lunch has been arranged from 1.00 p.m. today, i.e. the 10th September, 2000 in the lobbies of the New Assembly Buildings for the Members. Press is also invited.

## సభాకార్యక్రమము

DR.Y.S.RAJASEKHARA REDDY: I have got a submission to make with regard to the conduct of the House. ఈ పోస్ట్ పోన్డ్ క్వశ్చన్స్ అసలు రావడం లేదు. ఇదేంటోకాని కాల్ అటెన్షన్స్, షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ అసలు లేనే లేవు. ప్రతిరోజు కాల్ అటెన్షన్లు, షార్టునోటీసులు పెట్టే సంప్రదాయం ఉంది. నిన్న ముఖ్యమంత్రిగారు నాలుగున్నర గంటల సమయాన్ని, అందరికీ విద్య అని హైజాక్ చేసుకొని వెళ్లారు. మెంబర్స్‌కు సంబందించి రైట్సు ప్రొటెక్ట్ చేయడం లేదు. 304 ఇస్తామన్నారు. నిన్న అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. జక్కంపూడి రామమోహన్‌రావు గారి భార్య, ఏ మాత్రం అన్యాయం చేయకపోయినా, కేసు పెట్టారు. దీని గురించి మీరు అడ్మిట్ చేస్తామన్నారు.

మేడమ్ స్పీకర్: ఎవ్రీడే రెండు 304లు ఇస్తున్నాము.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: 304లతోబాటు call attentions, short notice questions తప్పనిసరిగా ఉండాలి. సోషల్ టాక్స్ వల్ల అలాంటివితీసుకోవడానికి సమయం లేకుండా పోతుంది. ఈ హౌస్‌లో తప్పకుండా రెండు కాల్ అటెన్షన్లు, 2 షార్టు నోటీసు క్వశ్చన్స్ ఇవ్వండి. 304 సమయాన్ని తగ్గించండి.

MADAM SPEAKER: From tomorrow onwards, I will do something.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా మీరు లంచ్ అని చెప్పారు. చాలామంది నిన్న రాత్రి గం .10.30 వరకు ఉన్నారు. స్పోర్ట్సు ఒకటి నడుస్తున్నాయి. అక్కడ ఉన్నవారు ఇక్కడ చేయలేరు. సభ్యుల యొక్క మూడ్ చూసి, విషయం తెలిసికొని క్లోజ్ ఇట్ ఆఫ్టర్‌నూన్ ఆర్ ఆఫ్టర్ లంచ్. If we can close it in the afternoon after lunch or before lunch.......

MADAM SPEAKER: I am not able to listen to you.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: స్పోర్ట్స్ కండక్ట్ చేస్తున్నారు. హౌస్ యొక్క మూడ్ చూడండి. కనుక్కొని అందరూ అగ్రీ అయితే మధ్యాహ్నానికి క్లోజ్ చేసుకుందాము.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: నిన్న రాత్రి పదిగంటల వరకు అయింది. ఇబ్బందిగా ఉంది. సాయంత్రం స్పోర్ట్స్ ఉన్నాయి. కాబట్టి సాయంత్రం ఐదు గంటలకు కంప్లీట్ చేద్దాము. చాలామంది మెంబర్స్ మాట్లాడాలి. ఐదు గంటలకు స్పోర్ట్స్‌కు వెళతారు.

శ్రీ ఎన్.నర్సింహయ్య: మేడమ్, మేడమ్.

మేడమ్ స్పీకర్: దీనికి అందరూ చెప్పవలసిన అవసరం లేదు. మీరందరూ సహకరిస్తే చేస్తాను. ఈజ్ ఇట్ ఎ ప్రాబ్లమ్.

DR.Y.S.RAJASEKHARA REDDY: We will definitely cooperate.

శ్రీ ఎన్.నర్సింహయ్య: మా బాధ చెప్పుకోనవసరం లేదా?

SRI P.ASHOK GAJAPATHI RAJU: I want to make a submission to the Chair. Madam Speaker, Rule 298 governs the gambit of Minister's statement in the House. The Hon'ble, the Leader of the Opposition has said that the Chief Minister hijacked the House. This is an uncharitable remark. Madam Speaker, Rule 298 is as follows:

> "A Statement may be made by a Minister on a matter of public importance with the consent of the Speaker. But no question shall be asked at the time of the Statement is made."

It is very clear. Accusing the Ministers, much less the Chief Minister, of hijacking the House is rather uncharitable.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I request you to kindly cancel the working lunch and Adjourn the House at 1.30 p.m. Today is Sunday . We also have to attend to other duties.

శ్రీ ఎన్.నర్సింహయ్యః రాత్రి గం .10.30 వరకు జరిగింది మీకు తెలుసు. ఈ సందర్భంగా ఇప్పుడే పెద్దలు రాజశేఖర్ రెడ్డిగారు చెప్పారు. 304 ఇచ్చిన తరువాత మూడు రోజులు వాయిదా పడింది. కాని ఇప్పుడైనా దయచేసి ఇవ్వండి. My humble submission to the Chair is that లాస్ట్‌వీక్ రావడం వల్ల మేము ఇచ్చిన దానికి లిమిటెడ్ టైమ్‌లోనే ముగిస్తాము. సాగునీటికి, షుగర్‌కేన్‌కు సంబంధించి దానిలో అడుగుతున్నాము. మీరు గం .1.30కు ముగించండి. నిన్న పదమూడు గంటలు పని చేశాము. కొంతైనా రిలీఫ్ ఉండేలా చూడండి.

మేడమ్ స్పీకర్ః మీరు మాట్లాడిన తరువాత చెప్పడం కాదు. 9.30 తరువాత క్వశ్చన్స్‌కు ఆన్సర్ చేసేటప్పుడు సింగిల్ సప్లిమెంటరీస్ అనుకున్నాము. నేను అనౌన్సు చేశాను. మీకొక రూలు, కాంగ్రెసుకు, బిజెపికి, సిపిఎమ్‌కు, ఎమ్ఐఎమ్‌కు ఒక్కొక్కరికి ఒక్కొక్క రూలు అయితే ఎలాగండీ? గౌరవ సభ్యులు హౌస్‌లో ఉన్న వారందరికి ఆ విధంగా అవకాశం ఇస్తున్నాను. సభ్యులందరిని గౌరవించడం జరుగుతుంది. స్పీకర్ పైన మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడం మంచి పద్ధతి కాదు.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా , హౌస్‌లో కాన్‌ఫ్లిక్ట్ ఆఫ్ వ్యూస్ ఉన్నాయి. ప్రతిపక్షాలకు సంబందించి నాలుగు పార్టీలలో మూడు పార్టీల వారు 1.30కు అడ్జర్న్ చేయమన్నారు. రాజశేఖర్ రెడ్డిగారు ఎలా చెబితే అలా చేద్దాము. ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ఒ.కె. అలాగే 1.30కు పూర్తి చేయండి.

మేడమ్ స్పీకర్ః సభ్యులందరూ సహకరిస్తే 1.30కి అడ్జర్న్ చేస్తాము. Today there is no working lunch.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః రామకృష్ణుడు ఇంత త్వరగా ఎందుకు ఒప్పుకున్నారంటే జీరో బేస్డ్ బడ్జెట్ ఇంప్లిమెంట్ చేయడానికి అవకాశం దొరికింది. అందుకని ఒప్పుకున్నారు. కాబట్టి వారికి ధన్యవాదాలు.

శ్రీ వై.రామకృష్ణుడుః రికార్డ్సు ఉన్నాయి. నాలుగు పార్టీలలో మూడు పార్టీల వారు ఒప్పుకున్నారు. రాజశేఖర్ రెడ్డిగారు ఒప్పుకుంటే మాకేమి అభ్యంతరం ?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః ఫైనాన్సు మినిస్టరు ఏమి చెప్పారంటే, మెజారిటీ పార్టీల వారు చెప్పింది ఒప్పుకోవాలని అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ అవకాశం ఇస్తే చాలా బాగుంటుంది.

**ఉ.10.10**

శ్రీ ఎ.వివేకానందరెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా మున్సిపల్ శాఖా మంత్రిగారికి నెల్లూరు మున్సిపాల్టీ కి సంబంధించి ఈ సభ ద్వారా వారి దృష్టికి తీసుకొనివస్తున్నాను.

నెల్లూరు మున్సిపల్ పరిధిలో మూడున్నర లక్షల జనాభా ఉంది. 44 వార్డులున్నాయి. వీరందరికీ తాగునీటి వసతి కల్పించాలంటే సుమారు 2 లక్షల గ్యాలన్ల నీటిని సప్లయ్ చేయాలి. 25వ తేదీన వచ్చిన వర్షాల మూలంగా, దాదాపు 15 రోజుల వరకు త్రాగునీరు అందించలేని పరిస్థితి ఏర్పడింది. కేవలం 10 లక్షల గ్యాలన్ల నీటిని,అది కూడ అపరిశుభ్రత నీటిని అందివ్వడం జరిగింది. వినాయకచవితి పండగ నాడు కూ డ త్రాగేందుకు నీరు లేదు . అదే విధంగా ఆరోజంతా మురికినీళ్లతో నింపిన ఉట్లు

కొట్టడం జరిగింది. ఇన్‌ఫిల్‌ట్రేషన్ గ్యాలరీ పరిధిలో గల మున్సిపల్ వైస్ ఛైర్మన్, 17 మంది వార్డు కౌన్సిలర్స్ రిప్రజెంట్ చేసినా ఎటువంటి చర్య తీసుకోలేదు. పార్టీలకతీతంగా పనిచేయాలని పదే పదే చెప్పే ముఖ్యమంత్రిగారి మాటలను ఆధారంగా చేసుకొని కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్స్ అంతా కలిసికట్టుగా పనిచేసినా లాభం లేకుండా ఉంది. ఎలక్షన్స్ అయిన తరువాత, నెల్లూరు మున్సిపల్ ద్వారా ఒక్క నయాపైస పనిచేయలేదు . కాని 2 లక్షల రూ.ల బిల్స్ మాత్రం వేసుకొని డ్రా చేసుకోవడం జరిగింది .

మున్సిపల్ శాఖ సరిగ్గా పనిచేయని కారణంగా, పట్టణంలో అతిసార వ్యాధి ప్రబలింది. దాదాపు 100 మంది హాస్టల్ స్టూడెంట్స్ రూమ్స్ ఖాళీ చేయవలసిన పరిస్థితి వచ్చింది. అట్లాగే 20 మంది ఈ వ్యాధివల్ల ప్రభుత్వ హాస్టల్‌లో చేరవలసి వచ్చింది. 40 మంది ప్రయివేట్ హాస్పిటల్‌లో ఉండవలసి వచ్చింది. గతంలో హడ్కో ద్వారా 7 కోట్ల రూ ల విలువ ,చేసే మంచినీటి పథకం ఒక దానిని ప్రతిపాదించడం జరిగింది. దానిని కనుక ఇంప్లిమెంట్ చేస్తే, 2 లక్షల మందికి మంచి నీరు ఇచ్చే పరిస్థితి ఉంటుంది. అదే విధంగా 39 లక్షల రూపాయల అంచనాతో ఒక సమ్మర్ స్టోరేజ్ కట్టే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉంది. దానిని కూడ టేకప్ చేయమని కోరుతున్నాను. మొన్న మాకు ఇచ్చిన రిటన్ ఆన్సర్‌లో ఆ పథకం లేదన్నారు 1.3 టి.ఎం .సి.ల నీటిని కండలేరు నుండి నెల్లూరు కు మంచినీటిని అందించే అవకాశం కల్పిస్తూ ఒక జి.ఓ.ను రిలీజ్ చేశారు.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్: అధ్యక్షా, గౌరవ సభ్యులు వివేకానందరెడ్డి గతంలో మునిస్పల్ ఛాంబర్స్‌కు అధ్యక్షుడిగా పనిచేశారు. అందుకే వారికి ఇంకా మున్సిపాల్టీల మీద మోజు పోలేదు. మున్సిపాల్టీల గురించి వాళ్లు బాగా మాట్లాడుతారు. ఏది ఏమైన నేను పర్సనల్ గా అక్కడకు వెళ్లి చూసి వస్తాను . వారు చెప్పిన హడ్కో సీమ్ శాంక్షన్ చేయాలంటే దానిని క్యాబినెట్‌లో పెట్టి ఆమోదం తీసుకోవాలి. వారు చెప్పిన విషయాలన్నింటి గురించి నేను పర్సనల్ గా వెళ్లి వారితో అక్కడ డిస్‌కస్ చేస్తాను.

శ్రీ ఎ.వివేకానందరెడ్డి: 20 రోజుల నుండి త్రాగడానికి నీరు లేదు .

శ్రీ ఎన్.ఎం .డి.ఫరూక్: నేను వచ్చి పరిశీలిస్తాను. మీరు చెప్పిన విషయాలన్నింటిని నోట్ చేసుకున్నాను. మీకు రిటన్‌గా ఆన్సర్‌కూడ పంపిస్తాను.

శ్రీ టి.వెంకటరమణరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభలో ఉండి ఉంటే బాగుండేది. అధ్యక్షా, ఇటీవల కీర్తిశేషులు ఉమేష్ చంద్రగారి కాంస్య విగ్రహాన్ని నగరం నడిబొడ్డులో ఆవిష్కరించారు. అందుకు ముఖ్యమంత్రిగారికి నా ప్రత్యేక ధన్యవాదాలు.అదే విధంగా ఇంత చక్కటి విగ్రహాన్ని చెక్కడానికి సహకరించిన దాతలకు నా ప్రత్యేక ధన్యవాదాలు. అదే విధంగా ఎంతో మంది అధికారులు ప్రాణ త్యాగం చేసి కీర్తిశేషులైన వ్యాస్‌గారు, పరదేశినాయుడు, ఎ.కె.ప్రసాద్ వంటి పోలీసు అధికారులు కూడ ఉన్నారు . వారి కాంస్య విగ్రహాలను కూడ నగరంలో కాని, రాష్ట్రంలో మరెక్కడయినా కాని ప్రతిష్టంచవలసిందిగా కోరుతున్నాను. అందుకు దాతలు ఎవరు ముందుకు రాకపోయినా, వారికి సముచిత గౌరవం ఇచ్చి, వారి విగ్రహాలను ప్రతిష్టించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అదే విధంగా ప్రజాస్వామ్య బద్దంగా, రాజ్యంగ బద్దంగా తన చిరునవ్వుతో రాష్ట్ర *మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించిన* మాధవరెడ్డిగారి కాంస్య విగ్రహాన్ని కూడ జంటనగరాల్లో కాని, తెలంగాణ ప్రాంతంలో ఎక్కడయినా గాని ప్రతిష్టించడానికి స్థలం కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా చేసినట్లయతే అన్ని పార్టీల కార్యకర్తలకు గాని, పోలీసు అధికారులకు గాని వారిలో మనోస్థైర్యాన్ని కల్పించినవారమవుతాం . దీనిపై ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The suggestion for erection of bronze statues to honour the martyrs is well taken. Necessary steps will, definitely, be initiated.

ఉ.10.20



శ్రీ ఎస్.రాజయ్య: మేడమ్ స్పీకర్, నా నియోజకవర్గం అయిన భద్రాచలం, దాని చుట్టు ప్రక్కల మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గోదావరి నదికి వరద వచ్చి అపారమైన పంట నష్టం కల్గింది. ఆస్థి నష్టం జరిగింది. దాదాపు 10 వేల ఎకరాల్లో వరి, పత్తి, కంది, మిర్చి పంట నష్టం జరిగింది. కాని ఇప్పటివరకు ప్రభుత్వం అంచనాలు వేయడంతోనే సరిపెడుతుంది కాని నష్టపరిహారం ఇవలేదు . ఎరువులు, విత్తనాలు ఇవ్వలేదు. వరద తగ్గి 10,15 రోజులు అయినప్పటికీ ఎటువంటి చర్యలు

తీసుకోలేదు. అదే విధంగా రహదారులు బాగా దెబ్బతిన్నాయి. 8 మండలాల్లో 300 కి.మీ .ల రహదారులు దెబ్బతిన్నాయి. చింతూరు, వి.ఆర్.పురం మండలాల్లో ఉన్న తారు రోడ్లు అన్నీ పాడై, గుంటలు పడి, బస్సులు నడవడానికి వీల్లేని పరిస్థితి ఉంది. 9 పంచాయితీరాజ్ రోడ్స్, 6 ఆర్ అండ్ బి రోడ్లు పూరిగా దెబ్బతిన్నాయి. 51 గ్రామాలు ముంపుకు గురయ్యాయి. ఒక్క భద్రాచలం పట్టణంలోనే 400 ఇళ్లు ముంపుకు గురయ్యాయి. ఇంతవరకు ఆర్థిక సహాయం చేయలేదు.

అదే విధంగా జూలై 11వ తేదీన చర్ల మండలం, తాలిపేరు వద్ద జరిగిన పడవ ప్రమాదంలో మొత్తం 23 మంది మరణించారు. వారిలో 8 మందికి మాత్రమే ఆపద్బందు స్కీమ్ క్రింద నష్టపరిహారం ప్రకటించారు కాని, మిగిలిన వారికి ఇవ్వలేదు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో వరదల వల్ల చనిపోయిన వారందరికీ ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు కాని, పడవ ప్రమాదంలో చనిపోయిన వారందరికీ ఇవ్వలేదు . మిగిలి న వారికి కూడ ఎక్స్‌గ్రేషియా ప్రకటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలి. రహదారులకు మరమ్మతులు చేపట్టాలి. రెవెన్యూ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు మా భద్రాచలం వచ్చినపుడు వరద బాధితులను ఆదుకొంటమన్నారు. కాబట్టి వారు ఇచ్చిన హామీ మేరకు ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు: ప్రకృతి ఆగ్రహించిన కారణంగా భద్రాచలం దాని చుట్టుప్రక్కల ప్రాంతాలకు నష్టం జరిగిందని చెప్పారు. అట్లాగే పడవ ప్రమాదం గురించి చెప్పారు. సాధ్యాసాధ్యాలకు ఆలోచించి, తగిన చర్యలు తప్పకుండా తీసుకొంటాం .

డా.పి. సుభద్ర (ఆసిఫాబాద్): అధ్యక్షా, ఈనాడు మెడిసిన్,ఇంజనీరింగ్‌చదువుకోవడానికి మన రాష్ట్రం నుండి లక్షలాది మంది విద్యార్థులు ప్రక్క రాష్ట్రాలకు వెళ్లుతున్న సందర్భంలో , మన రాష్ట్రంలోనే జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, డెంటల్ కాలేజీ, అదే విధంగా రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇంజనీరింగ్ కాలేజ్ శాంక్షన్ చేసారు. అయితే మా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో జె.ఎన్.ఎస్.అనే ఒక మైనార్టీ ఇంజనీరింగ్ కాలేజ్ శాంక్షన్ చేయడం జరిగింది. అయితే అకడమిక్ ఇయర్ వేస్ట్ కాకూడదనే ఉద్దేశ్యంతో రెండు సంవత్సరాల కొరకు అని ప్రక్కనే ఉన్న సిర్‌పూర్ లో కాలేజ్ ఓపెన్ చేయడం జరిగింది. అయితే ఇప్పటికి రెండు సంవత్సరాల గడువు దగ్గర పడుతున్న సదరు కాలేజ్ మేనేజ్‌మెంట్ వారు ఆసిఫాబాద్‌లో కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టలేదు. పోయిన సంవత్సరమే మొదటి సంవత్సరపు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు తిరిగి రెండవ సంవత్సరపు అడ్మిషన్లు తీసుకొంటున్నారు. గడువు దగ్గరపడుతున్నా ఎటువంటి కన్‌స్ట్ర క్షన్ మొదలుపట్టలేదు. ఈ విషయమై అన్ని పార్టీల వారు రిలే నిరాహారదీక్షలు చేశారు. మేము కూడ అందులో పాల్గొనాం . ఆ తరువాత వారందరిని పిలిపించి, హైదరాబాద్ కు పిలిపించి, టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి, సి .ఎం గారికి రిప్రజెంటేషన్ ఇప్పించడం జరిగింది. వారు హామీ ఇచ్చాక నిరాహార దీక్ష ఉపసంహరించారు. మినిస్టర్‌గారు వెంటనే కమీషనర్ ద్వారా కాలేజ్ కరస్పాండెంట్‌కు కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టవలసిందిగా ఆదేశాలివ్వడం జరిగింది. అయితే ఇప్పటి వరకు అక్కడ కన్‌స్ట్ర క్షన్ మొదలుపెట్టలేదు . కాబట్టి వెంటనే మరొక్కసారి ఆదేశాలివ్వవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిందంతా నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకొని వెళ్లి, వీలైనంత తొందరలో సమస్య పరిష్కారం అయ్యేటట్లు చూస్తాం .

శ్రీ బి.పార్థసారథిరెడ్డి(పాణ్యం): అధ్యక్షా, నా పాణ్యం నియోజకవర్గంలోని బనగానపల్లి ,ఇంకా మూడు మండలాల్లో ప్రభుత్వ ఆసుపత్రులున్నాయి. బనగానపల్లిలో అయితే ఒక పెద్ద వైద్యవిధాన పరిషత్ హాస్పిటల్ ఉంది. ఈ హాస్పిటల్‌లో తగిన స్టాఫ్ లేరని, అంబులెన్స్ లేదని, కాబట్టి వెంటనే అందుకు చర్యలు తీసుకోవలసిందిగా జనవరి నెలలో హెల్త్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది . ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నేను అడిగిన నాలుగు హాస్పిటల్స్‌కు సంబంధించి

స్టాఫ్‌ను, అంబులెన్స్‌ను ఇవ్వలేదు. ఎప్పటిలోగా ఈ విషయంలో చర్యలు తీసుకొంటారో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా.ఎస్.అరుణ: రెస్పెక్టెడ్ మేడమ్, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది . అతి తొందరలో వారి ప్రాబ్లమ్ సాల్వ్ చేయడానికి ప్రభుత్వం తరపున చర్యలు చేపట్టడం జరుగుతుంది.

ఉ.10.30

MADAM SPEAKER: All papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of 12th Annual Report of Andhra Pradesh Technology Services Limited for the year 1997-98, in compliance with Section 619-A(3) of the Companies Act,1956.

## సభాకార్యక్రమము (కొనసాగింపు)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఒక సబ్మిషన్. ఇక్కడ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నపుడు ముఖ్యమంత్రి గారు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన శాసనసభ్యులతో, మిత్రపక్షం కూడా ఉందేమో నాకు తెలియదు, రెవ్యూ మీటింగ్సు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాకు సంబంధించిన ఆఫీసర్సును పిలిపించి, జిల్లా కలెక్టర్లను, డిఆర్‌డిఏ ఆఫీసర్సును, సోషల్‌వెల్ఫేర్ ఆఫీసర్సును, డిస్ట్రిక్టుకు సంబంధించిన ఆఫీసర్సును అందరినీ పిలిపించి, ఇన్‌ఛార్జి మంత్రులతో, ఆల్మోస్ట్ డిడిఆర్‌సి మీటింగ్సులాగా జరుపుతున్నా రిక్కడ. డీడీఆర్‌సి మీటింగ్సు ఇక్కడ జరిపితే మాకు అభ్యంతరం లేదు కాని, దానికి కేవలం తెలుగుదేశం శాసనసభ్యులను మాత్రమే పిలవడం న్యాయమా? కేవలం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యకర్త లకు, శాసనసభ్యులకు పనులు చేయాలా? తెలుగుదేశం శాసనసభ్యులతో బాటు ఆఫీసర్సును పిలిచి వారి సమస్యలను ఆఫీసర్సుతో డిస్కస్ చేయడం మొదలు పెడితే, జిల్లాకు సంబంధించిన డబ్బులు వారడిగి న సమస్యలకే కేటాయించి, పనులు నెరవేర్చడానికి వాడబడే పరిస్థితి కనబడుతోంది. ఇంతకు ముందు 54 సంవత్సరాల ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ఎన్నడూ ఇలా జరగలేదు. ముఖ్యమంత్రి గారు టూర్సుకు పోయినపుడు గాని, ఇంతకు ముందు కాంగ్రెసు పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రు లున్నపుడు గాని మొన్నటి వరకూ జిల్లాకు సంబంధించి డిడిఆర్‌సి మీటింగ్సు జరిగేవి. జిల్లాకు బోర్డు ఉండేది. జిల్లాకు సంబంధించి అందరు శాసనసభ్యులను పిలిచేవారు. Irrespective of their political affiliations వారితో మాట్లాడేవారు. వారి సమస్యలు వినేవారు. After all we represent so many people. We are also duly elected representatives. మాకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని అధికారులను పిలిచి మీటింగ్సు పెట్టేవారు. అయితే ఇప్పుడు కేవలం తెలుగుదేశం పార్టీ వారి సమస్యలనే వినడం, ఆ నియోజకవర్గ సమస్యలను డిస్కస్ చేయడం ఇది ప్రజాస్వామ్యంలో జరగకూడని విషయం . చాలా తప్పు చేస్తున్నారు. మా పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు రఘువీరారెడ్డి గారు, ఇంకా కొంతమంది ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి చెబితే, దానికి తెలుగుదేశం పార్టీ నుంచి రిటాలియేషను వచ్చింది. మీరు కావాలంటే పిటిషను ఇవ్వండి అని అన్నారు. ప్రభుత్వానికి చాలా లెటర్సు పంపిస్తున్నాము. చాలావాటికి కనీసం జవాబు రావడం లేదు. ఇప్పుడు కూడా పిటిషను అవసరం ఉంటే ప్రభుత్వానికి ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు. ఆఫ్టరాల్ అధికారంలో ఉన్నవాళ్లు గాని, ప్రతిపక్షంలో ఉన్న శాసనసభ్యులు గాని అవసరమైతే పిటిషన్సు పోస్టులో పంపడం గాని, పర్సనల్‌గా పోయి ఇవ్వడం గాని చేయవచ్చు. కాని అటువంటి మీటింగ్సు జరిగేటప్పుడు తప్పనిసరిగా కాంగ్రెసు

పార్టీ శాసనసభ్యులను కూడా తప్పనిసరిగా పిలిపించాలి. మాట్లాడాలి. రెవ్యూ మీటింగ్సు స్వంత పార్టీల వారితో చేయడం అంటే ప్రభుత్వాన్ని హైజాక్ చేయడమే తప్ప మరొకటి కాదు. After all, we are also elected representatives. ఈవేళ చిత్తూరు, కృష్ణా జిల్లా కలెక్టర్లున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి గారిని కలుస్తున్నారు, ముఖ్యమంత్రి గారు రెవ్యూ మీటింగ్సు ఏర్పాటు చేస్తున్నారన్న దానిలో ఏ విధమైన సత్యమూ లేదు. ఎందుకంటే ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి గారిని కలవడానికి ఎప్పుడైనా అవకాశం ఉంది. ఏ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలైనా కలవవచ్చు. అయితే ఇప్పుడు జరుగుతున్న మీటింగ్సు రూలింగు పార్టీకి సబంధించిన ఎమ్మెల్యేలవి. రెవ్యూ మీటింగ్సులా కాకుండా ఒక్కొక్కరూ సి.ఎం . గారిని కలుస్తున్నారు. సి.ఎం . గారు వారి సమస్యలను చెప్పుకోడానికి టైము ఇచ్చారు. దానిలో మొన్న దివాకరరెడ్డి గారు కూడా కలిశారు. ఒక విషయం, ఈ మీటింగ్సులో అధికారులను పిలవలేదు. కలెక్టర్సు వారి పనుల మీద వస్తున్నపుడు వారు మాట్లాడుతున్నారు తప్ప, కలెక్టర్లను పిలవలేదు. అది యదార్థమని మనవి చేస్తున్నాను.

( కాంగ్రెసు పక్షం నుండి అంతరాయం )

మీరు ప్రూవ్ చేయండి. అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి. 4 జిల్లా మీటింగ్సు అయ్యాయి. Please let me complete. ఎప్పుడైనా ముఖ్యమంత్రి గారు గాని, మంత్రి గారు గాని అఫీషియల్‌గా మీటింగ్సు పెడితే అందరు ఎమ్మెల్యేలను, ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీస్, పిలవాల్సిన అవసరం ఉంది. దానిలో అనుమానం లేదు. ఇప్పుడు అఫీషియల్‌గా మీటింగ్సు జరగడం లేదు. జిల్లాలో ఉండే అధికారులను గాని, రాష్ట్రంలో ఉండే అధికారులను గాని పిలిచి మాట్లాడటం లేదు. ఎమ్మెల్యేలు విడివిడిగా వెళ్లి మాట్లాడుతున్నారు. వారి అభిప్రాయాలు చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఇంటరాక్ట్ అవుతున్నారు. మొన్న దివాకరరెడ్డి గారు కూడా కలిశారు. ఎవరైనా కలవవచ్చు. సమస్యలుంటే పరిష్కరించుకోవచ్చు. డిడిఆర్‌సి గురించి చెప్పారు. డీడీఆర్‌సి మీటింగ్సు ఎప్పుడైనా అఫీషియల్‌గా నోటీసు ఇచ్చినపుడు అందరం దానిలో మెంబర్సుమే. దానికి పార్టీల ప్రమేయం లేదు. ఇక్కడ రామ్మోహనరావు గారు కూడా ఉన్నారు, జిల్లాకు ముఖ్యమంత్రి వస్తే, అపుడు వారు కూడా వస్తున్నారు. వారికీ ఇంటిమేట్ చేస్తున్నాము. అట్లాగే అందరూ కూడా కలుస్తున్నారు. దీనిలో పక్షపాత ధోరణి ఏమీ ప్రభుత్వానికి లేదు. అఫీషియల్ మీటింగ్సు, కాన్ఫరెన్సెస్ ఎప్పుడున్నప్పటికీ అందరు మెంబర్సునూ సమానంగా చూసే సాంప్రదాయం ప్రభుత్వానికి ఉంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- స్పీకరు గారూ, మంత్రి రామకృష్ణుడు గారు పూర్తిగా సత్యదూరమైన విషయాలు చెబుతున్నారు. దయచేసి గమనించండి. అఫీషియల్‌గా ఇప్పుడు జరుగుతోంది బయట ముఖ్యమంత్రి గారి రూములో. కృష్ణా జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు, ఆ జిల్లా అధికారులు, కలెక్టరుతో సహా సమావేశం జరుగుతోంది. అధ్యక్షా, కేవలం ఎమ్మెల్యేలనే కాదు, ఓడిపోయిన ఎమ్మెల్యేలను కూడా పిలవడం జరుగుతోంది.

( కాంగ్రెసు పక్షానికి చెందిన గౌరవ సభ్యులు 'షేమ్, షేమ్ ' అని అన్నారు.)

ఆ పార్టీకి సంబంధించిన తెలుగుదేశం పార్లమెంటు సభ్యులను కూడా పిలవడం జరిగింది. ఇది పూర్తిగా పార్టీ వ్యవహారం మాదిరిగా చేస్తున్నారు. మంత్రి గారు ఎన్నిసార్లు చెప్పినా, ఏ విధంగా చెప్పినా జరుగుతున్నది తేటతెల్లంగా కనిపిస్తోంది. వార్తాపత్రికలు రిపోర్టు చేస్తున్నాయి.

( ఒక వార్తాపత్రిక నుంచి చదివేరు.)

''ఆదర్శ జిల్లాగా ఆదిలాబాదు – బాబు. అంటే చంద్రబాబు. ఆదిలాబాదు, సెప్టెంబరు 9. ఈనాడు. నాబార్డు, ఎఐపిపి సంస్థల ఆర్థిక సహాయంతో మరో 6 ప్రాజెక్టులను చేపట్టేందుకు వీలుగా రిపోర్టులు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంతవరకూ 30 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేయడం పట్ల ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. అక్టోబరులోగా టెండర్లు పిలిచి తక్కిన 70కోట్ల రూపాయలతో పనులు పూర్తి చేయించాలని ఆయన అధికారులను ఆదేశించారు. శాసనసభ ఆవరణలో శుక్ర, శనివారాల్లో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఎంపి, ఎమ్మెల్యేలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పలు అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. ఎంపి వేణుగోపాలాచారి, మంత్రి పడాల భూమన్న , ఎమ్మెల్యే నగేష్ ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. జిల్లాలో నీటిపారుదల రంగానికి గత నాలుగేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధిక నిధులు కేటాయించారని ఎంపి వేణుగోపాలాచారి అనంతరం తనను కలిసిన విలేఖరులతో చెప్పారు.''

'' అలాగే ఆదిలాబాదు ఎస్‌పి సందీప్ శాండిల్య పై ఆ జిల్లాకు చెందిన తెలుగుదేశంపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కొందరు ముఖ్యమంత్రితో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.'' What sort of a thing is this? జిల్లాకు సంబంధించిన అధికారులు, జిల్లా కలెక్టరును ముఖ్యమంత్రి పిలిచి చెప్పడం ఏమిటి? మేము సెకండ్ గ్రేడ్ సిటిజన్సుమా? Are we second grade citizens? Are we not elected representatives of the people? మేము 90 మందిమి ఎలక్ట్ అయ్యాము.అధికారులను పిలిచి మీటింగు పెడితే, మరి అధికారులు స్వంతంగా వచ్చారా? గవర్నమెంటు డబ్బుతో వచ్చారా? టిఏ డిఏ లు క్లెయిం చేయడం లేదా? ప్రజల డబ్బు కాదా? వారిని పిలిచి మీటింగు పెట్టినపుడు మమ్మల్ని ఎందుకు పిలవడం లేదూ అని అడుగుతున్నాను.
ఉ.10.40

ఈ విధంగా సవతి తల్లి ప్రేమ మామీద ఎందుకు చూపించవలసి వస్తోంది? చాలా తప్పు చేస్తున్నారు. జిల్లాలవారీగా మీరు మీటింగులు పెడుతున్నారు.

**(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)**

**శ్రీ పై.రామకృష్ణుడు** : అధ్యక్షా, ............

**(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)**

**డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి** : అధ్యక్షా, మేము మాట్లాడేటపుడు మైకు కట్ చేసే కార్యక్రమం ఎందుకు? నేను చెప్పేది పూర్తి కానేలేదు. మీరు మీ సిబ్బందికి చెప్పండి. వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి. నేను మాట్లాడుతున్నపుడు అవతల మినిస్టర్ ఎవరు లేచినా నాకు మైక్ కట్ చేసి వారికి ఇస్తున్నారు. పద్ధతి మార్చండి. మేము సెకండ్ గ్రేడ్ సిటిజన్స్‌ము కాదు. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు. We are also duly elected representatives. అధికారులు ఇక్కడకు వచ్చారంటే, ప్రజల డబ్బుతో వచ్చారు, టి.ఎ., డి.ఎ.లు క్లెయిమ్ చేస్తున్నారు. మీరు పిలిచినపుడు వారు ప్రజల డబ్బు ఖర్చు పెట్టుకుని వచ్చారు. ఇక్కడ మీటింగ్స్ జరుగుతున్నాయంటే వచ్చారు. ఆ మీటింగ్స్‌కు మమ్మల్ని ఎలిమినేట్ చేయడం మంచిది కాదు. ఎటువంటి మీటింగ్ అయినా, జిల్లాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై రెవ్యూకి సంబంధించి, ముఖ్యమంత్రి అధికారులను పిలిచి, తెలుగుదేశం పార్టీ ఎం .ఎల్.ఎ.లతో మీటింగ్ పెట్టడం మంచి పద్ధతి కాదు. ఇది చాలా తప్పు, పద్ధతులను మార్చుకోవలసిన అవసరం ఎట్టి పరిస్థితులలోనూ వుంది. మీరు క్యాటగరికల్‌గా అస్యూర్ చేయవలసిన అవసరం వుంది. మా నియోజక వర్గాలకు సంబధించిన ప్రజలు టాక్స్‌లు కట్టడంలేదా? కాంగ్రెస్

పార్టీ గెలిచిన చోట్ల మీరు టాక్సులు వసూలు చేయడంలేదా? లేకపోతే తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు గెలిచిన చోట్ల మటుకే మేము టాక్సులు వసూలు చేస్తాము, మిగిలిన చోట్ల టాక్సులు వసూలు చేయము అని చెప్పండి. ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రా? లేకపోతే ఆయన కేవలం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రా? ఎట్టిపరిస్థితులలోనూ క్యాటగారికల్‌గా దీనికి సమాధానం రావలసిన అవసరం వుంది. దయచేసి సత్యదూరాలు మాట్లాడకండి.

**శ్రీ వై.రామకృష్ణుడు :** అధ్యక్షా, ఇప్పుడే రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ లోపల జరుగుతున్నదానిని మళ్లీ వక్రీకరించి మాట్లాడుతున్నారు. నేను మీటింగ్‌లో వున్నాను., రాజశేఖర రెడ్డిగారు ఇస్యూను లేవనెత్తినపుడు నేను సమాధానం చెప్పాలని మీటింగ్‌లోంచి లేచి వచ్చాను. నిన్న గ్రౌండ్‌నట్ మీద జరిగిన చర్చపై మెంబర్లు స్పందించిన, వెలిబుచ్చిన అభిప్రాయాలపై చర్య తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు ఒక మీటింగ్ జరుపుతున్నారు. అక్కడ ముఖ్యమంత్రిగారు అధికారులను పిలిపించి ఇమ్మీడియట్‌గా సమస్యలపై అటెండ్ అవండి, నేను రేపు విజిట్ చేస్తాను, జరుగుతున్న డామేజ్‌ను ప్రివెంట్ చేయడానికి అన్ని చర్యలూ తీసుకోండని చెప్పారు. కాని కృష్ణా జిల్లాకు సంబంధించిన మీటింగ్ జరుగుతోందని చెబుతున్నారు రాజశేఖర రెడ్డిగారు. ఇది ఎంతమాత్రం కూడా నిజం కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రాజశేఖర రెడ్డిగారికి కాని, ఇతర గౌరవ సభ్యులకు కాని నేను మనవి చేసేదేమిటంటే, ఎప్పుడైనా అఫిషియల్ మీటింగ్ జరిగినపుడు తప్పకుండా అందరు ఎం .ఎల్.ఏ.లను పిలవవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. ఆ విధంగా అఫిషియల్ మీటింగ్స్ అన్నిటికి తప్పకుండా ఇన్‌వైట్ చేస్తాము. కాని రూలింగ్ పార్టీకి సంబంధించిన ఎం .ఎల్.ఏ.లు అన్‌అఫిషియల్‌గా వారి సమస్యలను చెప్పుకోడానికి ముఖ్యమంత్రిగారిని కలుస్తూ వుంటే దానిని అఫిషియల్ మీటింగ్ అనడం సబబు కాదు. ఇక్కడ ముఖాముఖి అంటే ఆ ఎం .ఎల్.ఏ., ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. అందులో మినిస్టర్స్ ఎవరూ వుండడం లేదు. వారి రాజకీయ సమస్యలు కాని, మరొక సమస్యలు కాని, నియోజక వర్గ సమస్యల గురించి కాని మాట్లాడుకుంటున్నారు. నేను అక్కడ వుండగా రఘువీరా రెడ్డిగారు వచ్చారు, రిప్రజంటేషన్ ఇచ్చారు, దివాకర రెడ్డిగారు వచ్చారు, రిప్రజంటేషన్ ఇచ్చారు. ఎవరైనా ఎం .ఎల్.ఏ.లు ముఖ్యమంత్రిగారిని కలవడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. కాని నేను క్యాటగారికల్‌గా అస్యూరెన్స్ ఇస్తున్నాను, ఎప్పుడైనా అఫిషియల్ మీటింగ్ జరిగినపుడు అధికారులను, స్థానిక శాసన సభ్యులను పిలవడం జరుగుతుంది, అందులో ఎటువంటి అభ్యంతరం లేదు.

**(కాంగ్రెస్ పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)**

Dr.Y.S.RAJASEKHARA REDDY: Madam Speaker, Assembly premises are supposed to be under your control. మీ కంట్రోల్ వున్న ఈ అసెంబ్లీ ప్రెమిసెస్‌లో ఈ విధంగా పక్షపాత ధోరణి జరుగుతోంది. మాకు అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం కేవలం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన శాసన సభ్యులకు మాత్రమే ప్రభుత్వం అనిపిస్తోంది, తెలుగు దేశం పార్టీకి సంబంధించిన శాసన సభ్యులను, ఓడిపోయిన క్యాండిడేట్స్‌ను ఇక్కడకు పిలిచి మీ ప్రెమిసెస్‌లో ఇక్కడ మీటింగ్ పెడుతుంటే, మీరు మా రెస్క్యూకు రాకపోతే అది చాలా అన్యాయం అది మీద్వారా జరిగినట్లు అవుతుంది. దయచేసి మీరు మా రెస్క్యూకు రావాలి, ముఖ్యమంత్రిగారు రావాలి. ఇది మొన్నటి నుంచి జరుగుతోంది. మేము ప్రెస్ స్టేట్‌మెంట్స్ ఇచ్చినా, అది అరణ్య రోదనే అవుతోంది. అది ప్రెస్‌లో వ్రాయబడింది. ఇప్పుడు కృష్ణా జిల్లాకు చెందిన శాసన సభ్యులు ఎంతమంది వున్నారో చూడండి. చిత్తూరు జిల్లాకు చెందిన శాసన సభ్యులు ఎంత మంది వున్నారో చూడండి. అక్కడ మీటింగ్ ఒక 5 నిమిషాలు వెనుకా ముందులో జరగవచ్చు. ఈ రోజు, ఈ

రెండు జిల్లాలకు చెందిన శాసన సభ్యులను, జిల్లాకు సంబంధించిన అధికారులను, కలెక్టర్‌తో సహా పిలవడం జరిగింది. This is absolutely a fact. ఇది కాదని అనడానికి లేదు. ఈ అసెంబ్లీ ప్రెమిసెస్‌లో ఇంత అన్యాయం జరుగుతుంటే మీరు మా ప్రొటెక్షన్‌కు రాకపోతే ఇది అన్యాయమే అవుతుంది.

**(అంతరాయం)**

**మేడమ్ స్పీకర్ :** రాజశేఖర రెడ్డిగారూ, ముఖ్యమంత్రిగారి రూమ్‌కు కాని, మంత్రుల రూమ్‌కు కాని ఎం .ఎల్.ఏ.లు వెళుతూ వుంటారు. ఎక్స్-ఎం .ఎల్.ఏ.లు వెళుతుంటారు. ఎక్స్-ఎం .ఎల్.ఏ.లు ఎట్లా వెళ్లారని మీరు అడగడం భావ్యం కాదు.

**(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)**

**శ్రీ వై.రామకృష్ణుడు :** అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు అనేక పర్యాయాలు చెప్పాను. టి.డి.ఎల్.పి. మీటింగ్‌లో రూలింగ్ పార్టీకి చెందిన ఎం .ఎల్.ఏ.లు మాకు కొంత సమయం ఇవ్వండి, మా సమస్యలు చెప్పుకోవాలని అంటే సమయం ఇచ్చారు. అదే విధంగా నాన్-ఎం .ఎల్.ఏ.లు వస్తున్నారు, వేరే పార్టీల వారు వస్తున్నారు, పబ్లిక్ కూడా వస్తున్నారు. వారికందరికీ టైమ్‌నుబట్టి ముఖ్యమంత్రిగారు ఇంటర్‌వ్యూ ఇస్తున్నారు. మీరు కూడా అడిగితే తప్పకుండా ఇస్తారు. అఫిషియల్ మీటింగ్స్ వుంటే, it is the responsibility of the Government to invite all the Members of Legislative Assembly irrespective of the political affiliations.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం. కాంగ్రెస్, సి.పి.ఐ.-ఎం పార్టీల సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

MADAM SPEAKER : What is this?

ఉ. 10.50

( అంతరాయం)

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇంతకు ముందే నేను చెప్పడం జరిగింది. ఏదో ఒక వంకతో సభని స్టాల్ చేయాలనే వారు చేస్తున్నారు తప్ప మరో అంశం దీంట్లో లేదు. ఏ పార్టీకి చెందిన శాసనసభ్యులైనా ముఖ్యమంత్రి గార్ని కలవాలని అనుకొంటే, అప్పాయింట్‌మెంట్ తీసుకొంటే, కలవడానికి సిద్ధంగా ఉన్నారు. మీరు ( సభ్యులు) వెళ్లి సపరేట్‌గా మాట్లాడాలని అనుకొంటే మీరు చెప్పండి . ఆయన కలుస్తారు. దాంట్లో అభ్యంతరమేమీ లేదు. అఫీషియల్ మీటింగ్స్ ఉంటే, మిమ్ములందర్ని పిలుస్తారు. అఫీషియల్ మీటింగ్స్ జరగడం లేదు. అధికారులు ఎవరూ రావడం లేదు. అధికారులు దగ్గర ఉంటే, ఇండివిడ్యువల్‌గా ఎమ్.ఎల్.ఏ.లతో ఎవరూ మాట్లాడడం లేదు. అధికారులు అనేక రకాలైన పనులతో వస్తారు. వీరు ఈ విధంగా హౌజ్‌ని స్టాల్ చేస్తూ వేరే బిజినెస్ జరుగకుండా ఉండాలని అడ్డుపడే సాంప్రదాయం మంచిది కాదు.

(అంతరాయం )

( కాంగ్రేస్ పార్టీ సభ్యులు '' ముఖ్యమంత్రి గారి పక్షపాత వైఖరి నశించాలి '' ''ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయకండి '' అని పదే పదే నినాదాలు చేశారు.)

( అంతరాయం)

గౌరవ సభ్యులు శ్రీ రాజశేఖరరెడ్డి గారు, వారి పార్టీ సభ్యులు ఎవరైతే కలుసుకోవాలని అనుకొంటున్నారో, వారి పేర్ల లిస్ట్ ఇస్తే, దాని ప్రకారంగా ముఖ్యమంత్రి గారు కలవడానికి సమయం కేటాయించడం జరుగుతుంది. వార్ని లిస్ట్ ఇవ్వమనండి. హౌజ్‌ని ఇలా స్టాల్ చేయడం మంచిది కాదు. ఎవరెవరు ముఖ్యమంత్రిని కలవాలని అనుకొంటున్నారో వారి పేర్లను హౌజ్‌లో చెప్పండి. ఆ ప్రకారంగా వారు కలవడానికి అవకాశం ఉంటుంది. ఏదీ పట్టించుకోకుండా, ఇలా హౌజ్‌ని స్టాల్ చేయడం మంచిది కాదు. గౌరవ సభ్యులు శ్రీ రాజశేఖరరెడ్డి గార్కి, మరో మారు మనవి చేసేదేమంటే ఎవరైతే కలుసుకోవాలని అనుకొంటున్నారో వారి పేర్ల లిస్ట్ ఇస్తే, ముఖ్యమంత్రి గారి టైమ్ అవేలబిలిటీని చూసుకొని, కలవడానికి అవకాశం ఇస్తారు.

మేడమ్ స్పీకర్ :- సభ్యులు దయచేసి తమ తమ స్థానాల్లో కూర్చోవాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ ఎన్. నర్సింహయ్య :- అధ్యక్షా, ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్ పై దాడి జరిగితే దిక్కులేదు.

(అంతరాయం)

( ముఖ్యమంత్రి గారు సభకి రావాలి. . శాసనసభ్యుల హక్కులను కాపాడాలి అని కాంగ్రేస్ శాసనసభ్యులు పదే పదే నినాదాలు చెశారు. )

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, సమావేశాలు ప్రారంభమై ఇప్పటికి దాదాపు నెల రోజులయ్యింది. ఒకే ఇస్యూ పై చాలా రోజులు వారు సభా కార్యక్రమాలను స్టాల్ చేశారు. నేడు, వారికి ఏ ఇస్యూ కనిపించడం లేదని, క్రొత్త ఇస్యూని తీసుకురావడం జరిగింది. అసలు ఇది ఇస్యూనే కాదు. వారు కలవాలని అనుకొంటే లిస్ట్‌ని ఇవ్వమనండి. ముఖ్యమంత్రి గారు టైమ్ చూసుకొని వారికి సమయం ఇస్తారు. అఫీషియల్ మీటింగ్స్ కావు. జిల్లా గ్రూప్‌వైజ్ మీటింగ్స్ కావు. సభ్యులు కలవడానికి ముఖ్యమంత్రిగారు సమయం ఇవ్వాలని అడిగారు. ఆ ప్రకారంగా వీలున్నప్పుడు సభ్యులు విడి విడిగా కలుస్తున్నారు. ఫలనా ఫలనా సభ్యులు కలవాలని అనుకొంటే వారు సమయమడిగితే ఆయన టైమ్ అవేలబిలిటీని బట్టి అవకాశం ఇస్తారు. వెళ్లి విడివిడిగా కలవమనండి. ఎప్పుడైనా అఫీషియల్ మీటింగ్స్ అధికారులతో పెడితే, సభ్యులను, పార్టీలకు సంబంధం లేకుండా పిలుస్తాము. వారు అటెండై వారి సమస్యలను చెప్పుకోవచ్చు. ఈవిధంగా స్టాల్ చేయడం మంచిది కాదు.

( అంతరాయం )

( సభ్యుల హక్కులను కాపాడాలి అని కాంగ్రేస్ శాసన సభ్యులు పదే పదే నినాదాలు చేశారు. )

ఉ.11.00

అధ్యక్షా, ఈవిధంగా హౌస్‌ను స్టాల్ చేయడం మంచి పద్ధతి కాదు. గౌరవ సభ్యులు రాజశేఖర రెడ్డిగారికి మనవి చేస్తున్నాను. హౌస్ విషయాలు హౌస్‌లోను, బయటి విషయాలు హౌస్‌లోనూ మాట్లాడటం అనేక సందర్భాలలోజరుగుతూ వుంటుంది. నేను మనవి చేసేది ఏమంటే మంత్రులను సభ్యులు వారి వారి అవసరాన్నిబట్టి కలుస్తుంటారు. మాట్లాడుతుంటారు. వాళ్ల సమస్యలకున్న ప్రాధాన్యతను బట్టి వెంటనే వాటిని పరిష్కరించుకుంటుంటారు. ఆ విధంగా అనఫిషియల్‌గా ఎన్నో జరుగుతూ వుంటాయి. వాటిని గూర్చి ఇక్కడ మాట్లాడ కూడదు. వారు కూడా ఏదైనా విషయమై మాట్లాడాలనుకుంటే ముఖ్యమంత్రిగారి వద్ద ఇంటర్వ్యూ తీసుకుని మాట్లాడవచ్చు. వాళ్లు ఎవరెవరు మాట్లాడా లనుకుంటున్నారో లిస్టు యిచ్చినట్లయితే , అందరికీ అవకాశం యివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అంతేగానీ ఈ విధంగా చేయడం మంచి సంప్రదాయం కాదు.

(అంతరాయం)

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులను మీద్వారా కోరుతున్నాను. ఇది కొత్త సంప్రదాయం ఏమీ కాదు. సమావేశాలు జరుగుతున్నప్పుడు , కావాలనుకున్నప్పుడు, అవసరం అనుకున్నప్పుడు ముఖ్యమంత్రి గారిని ఈ విధంగా సభ్యులు తమ సమస్యలను పరిష్కారం నిమిత్తం కలవడం జరుగుతూనే వుంటుంది. కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు కూడా ఈ విధంగా శాసన సభ్యులు ముఖ్యమంత్రి గారి నుండి ఇంటర్వ్యూ పొందడం సహజమే. మీరు కూడా ఏవైనా సమస్యలు వుంటే పర్మిషను అడిగి కావాలంటే మాట్లాడవచ్చు. అంతే తప్ప ఈ విధంగా హౌస్‌ను స్టాల్‌చేయడం భావ్యం కాదు.

(అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- స్పీకర్ మేడమ్, గౌరవ సభ్యులు ముఖ్యమంత్రి గారిని కలుస్తున్నారని చెప్పి, అలా చేయడం తప్పని మంచి పద్ధతి కాదని వారంటున్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ముఖ్యమంత్రిగారిని గౌరవ సభ్యులు తమ నియోజక వర్గాల సమస్యలకు సంబంధించి పరిష్కారం కావాలనుకున్నప్పుడు ,ఈ విధంగా వారి ఇంటర్వ్యూను పొంది మాట్లాడటం ఎప్పుడూ వున్న పద్ధతే. అలాంటప్పుడు ముఖ్యమంత్రి గారు సభ్యులకు వారి వారి సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం యివ్వడం జరుగుతూ వుంటుంది. ఇప్పుడు కూడా అలాగే జరిగింది. అంతే తప్ప ప్రత్యేకంగా , కొత్తగా మొదలు పెట్టిన సంప్రదాయం కాదు. సభ్యులు తమ సమస్యలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు పోవడంతో, అక్కడి కక్కడే ముఖ్యమంత్రిగారు సంబంధిత అధికారులకు ఆదేశాలను యివ్వడం, సమస్యల పరిష్కారం జరగడం పరిపాటి వ్యవహారం . అసలు సమస్యలను గురించి మనం ఆలోచన చేయవలసి వుంది. కావాలంటే మీరు కూడా మీ సమస్యలను చెప్పుకోండి. అంతే తప్ప ఈ విషయాన్ని ఒక సమస్యగా చేసి ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమని అడగడం పద్ధతికాదు. మీకు సమస్య లున్నాయేమో మాకు చెప్పండి తప్పనిసరిగా మీకు కూడా ముఖ్యమంత్రిగారితో ఇంటర్వ్యూ యిప్పిస్తాము. ఒకసారి మీరు ఆలోచన చేయాలి. దీనిని పెద్ద సమస్యగా చేయవద్దని వారికి చెప్పండి. వారిని కూర్చోమని మీరు చాలా గట్టిగా చెప్పాలి. మీరు ఏది చెప్పినా పాటించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలియజేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- చాలా మంది మ్యుఖ్య మంత్రి గారు వచ్చి చెప్పాలంటున్నారు. నేను ఒకటి చెపుతాను. ఇది చాలా సింపుల్ ఇష్యూ. వాళ్లు టైము అడిగారు. వారికి అవకాశం కల్పించాము. మీరు టైము కావాలని అడగండి. మీకు కూడా టైము యిప్పించడం జరుగుతుంది. గౌరవ సభ్యులు, ఇతర ప్రతిపక్ష నాయకులు బయట ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లడం, వారు సమస్య పరిష్కారం గురించి మాట్లాడటం , డిస్కస్ చేయడం పరిపాటి. ఇప్పుడు కూడా అనఫిషియల్ మేటర్స్ గూర్చి, తమ నియోజక వర్గాలకు చెందిన విషయాలను గురించి మాట్లాడటానికి

వారు వెళ్లారు. ముఖ్యమంత్రిగారు వారికి ఇంటర్వ్యూ యివ్వడం జరిగింది. మీకు అవసరం అయితే మీరు కూడా ఇంటర్వ్యూకు పర్మిషను తీసుకోండి. మాట్లాడండి. అంతే తప్ప ముఖ్య మంత్రి గారిని గూర్చి అడగడం, వారి యిక్కడికి వచ్చి చెప్పే పద్ధతి లేదు. అది సంప్రదాయం కాదు.

(అంతరాయం)

ఉ.11.10

మేడమ్ స్పీకర్: దయచేసి మీ స్థానాల్లో కూర్చోండి.

(అంతరాయం)

మీ లీడరు మాట్లాడుతుంటే మీరు ఇక్కడే కూర్చుంటారా? హౌస్ ఆర్డర్లో ఉంటే వారు మాట్లాడింది నాకైనా క్లారిటీ ఉంటుంది. మీరు వెళ్లండి. లెజిస్లేటివ్ ఎఫైర్సు మంత్రిగారిని దీని విషయంలో క్లారిఫై చేయమన్నాను.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, హౌస్ ఆర్డర్లో లేనప్పుడు ఎవరికి మైక్ ఇవ్వవద్దని మొన్న బి.ఎ.సి . మీటింగ్‌లో చాలా క్లియర్‌గా డిసైడ్ చేయడం జరిగింది. హౌస్ ఆర్డర్లో లేకపోయినా మీరు మాకళ్ల ముందే తెలుగుదేశం పార్టీకి సంబంధించిన 3,4గురు మంత్రులకు మైక్ ఇవ్వడం జరిగింది. ఈ పక్షపాత ధోరణి ప్రతిబింబియింప చేస్తుందా లేదా? దయచేసి ఆలోచన చేయండి. మీరే మైకు ఇప్పిస్తున్నారో లేకపోతే మంత్రిగారు లేస్తేనే వాళ్లు మైక్ ఇస్తున్నారో మాకు తెలియదు. మాకు మైకులు రావడం లేదు. హౌస్ ఆర్డర్లో లేకపోయినా వాళ్లకి అయితే మైకులు వస్తున్నాయి. ఇది తప్పు ఇక్కడే అర్థం అవుతోంది. ఈ హౌస్ యొక్క సభ్యుల యొక్క హక్కులను కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉన్నది. జరుగుతున్న విషయానికి ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పవలసిన అవసరం ఉన్నది, ప్రక్కనే ఉన్నారు, వారు రావాలి. ఈ రోజు రెండు జిల్లాలకు సంబంధించిన అధికారులను పిలవడం జరిగింది. కృష్ణా జిల్లాకు సంబంధంచిన కలెక్టర్ క్యాటగారికల్‌గా ఆ జిల్లాకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులతో ఫోనులో మాట్లా డి మీకు ఉన్న అవసరాలు ఏమిటి? మీరు ప్రపోజల్ పంపించండి ఫ్యాక్సు చేయండి అని నిర్ద్వంద్వంగా చెబితే ఫ్యాక్సులు కూడా చేశారు. ఆ ఫ్యాక్సుల ప్రకారం కలెక్టరు ప్రపోజల్ తీసుకొని వచ్చారు. కృష్ణా జిల్లా కలెక్టర్ హైద్రాబాదులోఉన్న తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ లకు సంబంధించిన టెలిఫోను నెంబర్లకు ఫోను చేసింది లేనది మీరు కావాలంటే చెక్ చేయండి. ఫ్యాక్సు లు కూడా పంపించారు. ఆ ఫ్యాక్సుల ప్రకారం వారు అక్కడ నుంచి ప్రపోజల్ తీసుకొని రావడం జరిగింది. ఇక్కడ ఆఫీసర్లతోను తెలుగుదేశం పార్టీకి సంబంధించిన శాసనసభ్యులతోను , పార్లమెంటు సభ్యులతోను డి.డి.ఆర్.సి. మీటింగ్‌వలే ఏర్పాటు చేసి తీర్మానాలు చేయడం చాలా తప్పు. ప్రతి రెండు నెలలకు ఒకసారి డి.డి.ఆర్.సి. మీటింగ్‌లు జరగాలి. ఎన్నికలు జరిగి సంవత్సరం అయినా ఇప్ప టికీ ఒక్కొక జిల్లాలో ఒకటి , రెండు సార్లు కూడా జరగలేదు. రాజ్యాంగ బద్ధంగా , రూల్సు ప్రకారంగా జరగవలసిన డి.డి.ఆర్.సి . మీటింగ్‌లు జరగడం లేదు. ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు అడగాలన్నా కాంగ్రేస్ పార్టీ శాసన సభ్యులకు అవకాశాలు రావడం లేదు. ఇ.ఎ.ఎస్ వర్క్స్ సెంట్రల్ గవర్నమెంటు గైడ్‌లైన్సు ప్రకారం ఎం .పి.లు, ఎం .ఎల్ .ఎలు సలహాలు తీసుకోమని చెప్పడం జరిగింది. EAS works proposed by the Hon'ble Minister for Higher Education. Construction of C.D road at Sirpur under PWD works. Narsapur Mandal SLP Road-2 proposed by the Hon'ble Minister for Higher Education. Formation of Kistapally - Kazipet Road. కాంగ్రేస్ పార్టీకి చెందిన ఎంఎల్ఏలను ఎంఎల్ఏలు అనుకోకుండా వాళ్లు కేవలం తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన

సభ్యులే సభ్యులని అనుకొంటున్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో శారద అని ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థి వర్క్స్ ప్రపోజ్ చేస్తుంది. ఆమె చెప్పిన వర్క్స్ ఇవ్వమని ముఖ్యమంత్రిగారి దగ్గర నుంచి ఆదేశాలు వస్తున్నాయి ఏమి చేయమంటారని ఆ జిల్లా కలెక్టర్ స్వయంగా చెబుతున్నారు. ఆ విధంగా జరగడం న్యాయమా అని అడుగుతున్నాను. ఎస్.ఆర్.ఎస్పి.కి సంబంధించిన మీటింగ్ 5 జిల్లాల్లకు సంబంధించిన శాసన సభ్యులతో ఈ అసెంబ్లీ సమావేశాల లోపల పెడతామని ఈ అగస్టు హౌస్‌లోనే ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఈ 5 జిల్లాలకు సంబంధించిన సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. పూర్తిగా ఇది తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వ్యవహారంగా ఈ ప్రభుత్వానికున్న అధికారులను మల్చడము ధర్మమా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇది చాలా తప్పు. ఇది ఎప్పుడు కూడా జరగంది. ప్రజాస్వామ్యంలో నాకు గడచిన 22 సంవత్సరాలుగా అనుభవం ఉన్నది. అసెంబ్లీ సమావేశాల్లో ఏ విధంగా వ్యవహరిస్తారు? మంత్రులు ఏ విధంగా వ్యవహరిస్తారు? ఎప్పుడైనా ఇక్కడ సమావేశాలు జరిగినప్పుడు జిల్లాకు సంబంధించిన మొత్తం శాసన సభ్యులను పిలచే అలవాటు ఉన్నది. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన శాసన సభ్యులనే పిలవడం , మీటింగ్ పెట్టి అధికారులను పిలవడం ఇది మంచి సాంప్రదాయం కాదని చెప్పి మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేస్తున్నారు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, శాసన సభ రూల్సు ప్రకారం కొన్ని నియమాలు పెట్టుకొని ఇక్కడ ప్రమాణం చేస్తాము. రూలు 5 (ఎ )లో ప్రతి సభ్యుడు తన స్థానాన్ని స్వీకరించే ముందు సభా నియమావళికి కట్టుబడి ఉంటానని, మర్యాదలను పాటిస్తానని , సాంప్రదాయాలను గౌరవిస్తానని మీరు వారి చేత ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రూలు 227 క్రింద సబ్ సెక్షన్ 12 లో సభలో నినాదాలు చేయకూడదు, అధ్యక్షస్థానానికి వీపు పెట్టికొని కూర్చొండడం నిలబడడం చేయకూడదు. కాని ఇప్పుడు హౌస్ ఆర్డర్లో లేకుండా ప్రతిపక్షనాయకుడు మాట్లాడుతు న్నారు. ఆయనకు సంబంధించిన పార్టీ సభ్యులు నిలబడి ఇప్పటివరకు కూడా అడ్డుకుంటున్నారు. ప్రతి నిత్యం, ప్రతిరోజు ఈ పోడియం దగ్గరకు వచ్చి సభ నడవకుండా చేస్తున్నారు. రూలు 5 (ఎ) ఏదైతే క్రింద ప్రమాణం చేశారో దానికి భిన్నంగా ప్రతి నిత్యం కూడా వ్యవహారం చేస్తావున్నారు అంటే తాము చెప్పిందే వేదము. తాము చెప్పిన విధంగా నడపాలంటే చాలా దురదృష్టకరం . ఇప్పుడు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడింది రికార్డులోకి పోకూడదు . ఎందుకంటే హౌస్ ఆర్డర్లో లేదు.

(అంతరాయం)

వారి సభ్యులు ఇక్కడ కూర్చొన్నారు. వారు అంతా కూడా నియమాలకు విరుద్ధంగా నడుస్తున్నారు. సభని ఆర్డర్ ప్రకారం నడిపించాల్సిన అవసరం వున్నది. ఆరకంగా నడపడం సరైనటువంటి విధానం కాదు. ఇదే విధంగా అరాచకంచేస్తే మేము కూడా మాహక్కులను కాపాడడంకోసం తగిన విధంగా స్పందించవలసిన అవసరం ఉంటుంది. వారి సభ్యులను అదుపులో పెట్టి, కూర్చొపెట్టి మాట్లడితే బాగుంటుంది. వారు అంతా వెల్‌లో కుర్చొని స్పీకర్ దగ్గర నిలబడి మాట్లాడడం సరైనా విధానం కాదు.

(కాంగ్రేస్ శాసన సభ్యులు తమ, తమ స్థానాలలో కూర్చొన్నారు )

ఉ.11.20

శ్రీ వై .రామకృష్ణుడు:అధ్యక్షా , 10వ శాసనసభలో వెల్‌లోకి వచ్చి శాసనసభ జుగకుండా అడ్డుకొనేటటువంటి సందర్భంలో ఒక కోడ్ఆఫ్ కాండక్టు తీసుకరావడం జరిగింది. Yes. We are not denying your right. You have got every right to do whatever you want to stall the proceedings. మనం బ్రిటీష్ లో హౌస్ ఆఫ్ కామన్స్ లో ఉండే సాంప్రదాయన్ని ఇక్కడ ప్రవేశిపెట్టడం జరిగింది. నిత్యం పోడియం, వెల్, స్టాల్ చేయడం ఈ పరిస్థితిని అరికట్టడానికి రెడ్‌లైన్ ఒకటి పెట్టడం జరిగింది. ఆ సమయంలో ఫ్లోర్ లీడర్‌గా జనార్దనరెడ్డిగారు ఉన్నారు, మా చాంబరులో మీటింగ్ పెట్టినప్పుడు

రెడ్‌లైన్ చేయడం మంచిది కాదు , హౌస్‌కి సాంప్రదాయంగా ఉండదు,గౌరవప్రదంగా ఉండదు, మనల్నిమనమే కించపర్చుకున్నట్లు ఉంటుంది రెడ్‌లైన్ తీసివేయండి అంటే లేదని రెడ్‌లైన్ ఉన్నట్టుగా ఎవరం కూడా పోడియం దగ్గరకు వెళ్లకుండా ఉండాలని ఒక అండర్ స్టాడింగ్‌కు వచ్చాము. 10వ అసెంబ్లీ చివరి రోజుల్లో చూసినట్లయితే బహుశ నాగేందర్‌గారు కూడా అంతవరకు వచ్చి ఆగిపోయారు ఎవరు కూడా పోడియం దగ్గరకు స్పీకర్ దగ్గరకు వచ్చే వారు కాదు. ఆ సాంప్రదాయాన్ని రెడ్‌లైన్ ఉన్నా లేకపోయినా ఉన్నటు గానే భావించేవారం . 10వ అసెంబ్లీలో సభ్యులందరూ ఆ విధానాన్ని పాటించుకుంటూ వచ్చి కొంచెము సాంప్రదాయాలు పాటించడానికి ప్రయత్నాలు చేస్తూ బిగిన్ చేశాము. ఇప్పుడు చాలా మంది కొత్త సభ్యులు వచ్చారు . పోడియం దగ్గర కు రాకూడదని రాసి పెట్టుకోవడం జరిగింది. ఎవరైనా పోడియం దగ్గరకు ఏ పరిస్థితులలో వచ్చినప్పటికి That will be treated as inviting suspension. వాళ్ల ఎవరినీ కూడా సస్పెండు చేయవలసిన అవసరం లేదు. మనకు ఉన్న ప్రొసీజర్ ప్రకారంగా మోషన్ మువ్ చేసిన తరువాత సస్పెండు చేయాలి. లేకపోతే మోషన్ మువ్ చేసి సస్పెండు చేసే పద్ధతిలో కాకపోతే ఎవరు వాలంటరీగా పోడియం దగ్గరకు వస్తారో, స్పీకర్ దగ్గరకు వస్తారో That implies that they are inviting suspension. కేటగారికల్‌గా పెట్టుకోవడం జరిగింది. బహుశ కొత్త సభ్యులు తెలుసుకోవలసిన అవసరం వుంది. పోడియం అనేది కొంత పవిత్రమైనటువంటిది. వెల్‌లోకి ఏదైనా పెద్ద ఇస్యూవస్తే వెల్‌లోకి వచ్చి ప్రొటక్ట్ చేయవచ్చు. చిన్న ఇస్యూని పెట్టుకొన్తి దాదపు గంట టైము వృధా చేయడం మంచి సాంప్రదాయం కాదు.

Dr.M.V. MYSOORA REDDY: Madam, Point of Order.

MADAM SPEAKER: Mysoora Reddy garu, what is your Point of Order?

Dr.M.V. MYSOORA REDDY: Madam, I am referring to Schedule-V of Rule 327 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Lsegislative Assembly. The sixth point is like this:'A Member should not unduly influence the Government officials or the Ministers in a case in which he is interested financially either directly or indirectly.' చట్ట సభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులం చట్ట సభలో చట్టాలు చేయడమే కాకుండా ప్రజాప్రాముఖ్యంగల విషయాన్ని ఇక్కడ మీ దృష్టికి తేవడమే కాకుండా కొన్ని బాధ్యతలు మాకు ఉన్నాయి. శాసనసభ్యులుగా మా నియోజక వర్గాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేదానికి రాజ్యాంగం ఫ్రేమ్ చేసేటప్పుడు స్థానిక శాసన సభ్యులకు అభివృద్ధిలో పార్టిసిపేట్ చేసే దానికి అవకాశాలు ఉండాలని చెప్పి చర్చించారు. కావాలనుకుంటే వారిని చర్చలు చూసుకోమనండి. ఫ్లోర్ లీడర్ గురించి ప్రశ్నించాల్సిన అవసం లేదు అయినా ప్రస్తావిస్తాను. I also refer to Kaul and Shakdhar. 'The responsibility of the Leader of the House is not only to the Government and its supporters in the House but to the Opposition in the House as a whole. He is the guardian of the legitimate rights of the Opposition as well as those of the Government also.'

ఉ.11.30

అధ్యక్షా, పరిస్థితి ఎట్లా ఉందంటే శాసనసభ్యులు వెళ్లి ముఖ్యమంత్రిగారికి రిప్రజెంట్ చేసుకోవటానికి కూడా అవకాశం ఉండటంలేదు. శాసనసభ్యులు ముఖ్యమంత్రిగారితో చర్చించటంలో తప్పులేదు. కాని వారు శాసనసభ్యులను కాకుండా అధికారులను, వేరేవారిని ప్రక్కన కూర్చోబెట్టుకుని ఇన్‌ఛార్జ్‌గా పంపిస్తున్నారు. మాకు కూడా నియోజకవర్గాలు ఉన్నాయి. అక్కడ ఓడిపోయినవారిని వెనకేసుకుని వచ్చి ఇ.ఎ.ఎస్. పనులు వారికి శాంక్షన్ ఇస్తున్నారు. ఇ.ఎ.ఎస్. వర్క్స్‌కు గైడ్‌లైన్స్ ఉన్నాయి. లేటెస్ట్ గైడ్‌లైన్స్ ప్రకారం ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి శాసనసభ్యులు, ఎం.పి.లు ఇచ్చిన ప్రతిపాదనలను చర్చించి ఆ ప్రాజెక్ట్ ఫైనలైజ్‌చేయాలి. అయితే ఆవిధంగా జరగటంలేదు. తమ దృష్టికి ఒక ఉదాహరణను తీసుకువస్తున్నాను. నర్సాపూర్, మెదక్ జిల్లాకు సంబంధించిన సి. మదన్‌రెడ్డి తన లెటర్‌ప్యాడ్‌లో ఇన్‌ఛార్జ్‌గా వేసుకున్నారు. ఇ.ఎ.ఎస్. వర్క్స్ అతను చేస్తున్నట్లు ఉన్నది. దీన్ని మంత్రిగారు, ఎం.పి.గారు ఎండార్స్ చేశారు. మీటింగ్ పెట్టి చేయాల్సింది ఆవిధంగా చేయలేదు. ప్రతి నియోజకవర్గంలో ఇదే పరిస్థితి ఉంది. నాబార్డ్‌నుండి లోన్స్ వస్తే తెలుగుదేశం ఇన్‌ఛార్జ్‌లు రిప్రజంటేషన్ ఇస్తేనే ప్రభుత్వం రికమండ్ చేస్తుంది. ఇంకొక

ఉదాహరణ ఒక EX-MLAకు బి.టి. సర్ఫేస్ రోడ్స్, ఎస్.ఎం.టి. రోడ్స్ ఇచ్చారు. ప్రతి చోటా జరిగే కార్యక్రమాలే ఇవి. మార్కెట్స్‌కు టెంపరరీ డీలర్స్‌గా హరిజనులను తీసుకోండ ంటే ఆర్.టి.ఓ.గారు సి.ఎమ్.గారి ఓ.ఎస్.డి. ఫోన్ చేశారని చెబుతున్నారు. ఎవరయ్యా వారంటే, తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ అని చెబుతున్నారు. స్థానిక శాసనసభ్యులుగా మా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టిసిపేట్ చేసే హక్కు రాజ్యాంగబద్ధంగా మాకు ఉంది. ఇన్‌ఛార్జ్‌లను పెట్టుకుని, ఆఫీసర్లను కూర్చోపెట్టుకుని చర్చించటం ముఖ్యమంత్రిగారికి సమంజసం కాదు. ఇది తప్పుడు సాంప్రదాయం, ఇది మంచిది కాదు. వారు ఫ్లోర్ లీడర్, రాష్ట్రానికి ముఖ్యమంత్రి, ప్రజలందరికీ ముఖ్యమంత్రి. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులనేది వేరే విషయం. రాజకీయం ఎక్కడా చేయవద్దు, రాజకీయం ఎక్కడా మాట్లాడవద్దంటూ ఆయనే రాజకీయం చేస్తున్నారు. '' చెప్పేందుకే నీతులు''. నీతులు ఇవతలి వారికే కావాలి, అవతలివారికి అవసరం లేదు. బి.ఎ.సి. మీటింగ్ మీరు పెట్టుకున్నారు. సభ ఆర్డర్‌లో లేనప్పుడు ఎవరికీ మైకులు ఇవ్వకూడదని నిర్ణయించినట్లు మా లీడర్ మాకు చెప్పారు. మంచో, చెడో మాకు చెప్పుకోవటానికి మాకు మైక్ ఇవ్వనందున తమకు చెప్పటానికి తమవద్దకు వచ్చాము. ఆ సమయంలో సభ ఆర్డర్‌లో లేనప్పటికీ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గారు మాట్లాడారు. మీ ముందే ఇంత పక్షపాత ధోరణితో వారు వ్యవహరిస్తున్నారు.

మేడమ్ స్పీకర్: గౌరవసభ్యులు ఒక ఇస్యూపైన పోడియంవద్దకు రావటం జరిగింది. సభ ఆర్డర్‌లో లేనప్పటికీ వారికి నేను మాట్లాడటానికి అవకాశం ఇచ్చానని మీరు చెప్పారు. మినిష్టర్ ఫర్ లెజిస్లేటివ్ ఎఫైర్స్‌కు మాట్లాడటానికి అవకాశం ఇచ్చాను.

శ్రీమతి కె. సురేఖ: మీరు అవకాశం ఇవ్వకపోయినా వారు మాట్లాడారు.

మేడమ్ స్పీకర్: వినండి. వారు ఒక ఇస్యూ చెప్పారు. అనంతరం సభ్యులు పోడియంవద్దకు వచ్చారు. గవర్నమెంట్ తరపున లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్ చెబితే శాటిస్‌ఫై అవుతారని నేను మంత్రిగారికి అవకాశం ఇచ్చాను. మీరు శాటిస్‌ఫై అవ్వలేదు. మినిష్టర్ ఫర్ హోమ్ కూడా అడిగారు. వారు చెబితే శాటిస్‌ఫై అవుతారేమోనని వారికి కూడా అవకాశం ఇచ్చాను. తరువాత రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడతానంటే అవకాశం ఇచ్చాను, మాట్లాడారు. తరువాత బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడతానంటే అవకాశం ఇచ్చాను. తరువాత మీరు అడిగితే మీకు కూడా అవకాశం ఇచ్చాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: కాంగ్రెస్‌పార్టీ విప్‌ను నేను. నేను అనేకసార్లు కోరినప్పటికీ ఎలవౌ చేయలేదు. కాని మీరు బుచ్చయ్య చౌదరిగారు అడిగితే వారిని తప్పనిసరిగా ఎలవౌ చేస్తున్నారు. మీరు మాకు మైక్ ఇవ్వరు. మరి అటువంటప్పుడు మేము అక్కడకు రాక ఎక్కడకు పోతాము?

మేడమ్ స్పీకర్: ముఖ్యమంత్రిగారు రిప్లై ఇవ్వాలి. సభ ఇట్లా ఉంటే వారు రిప్లై ఎట్లా ఇస్తారు?

శ్రీ ఎన్. నరసింహయ్య: ఎథిక్స్‌కు సంబంధించిన విషయం ఇది. కొంచెం క్లారిఫికేషన్ కావాలి. ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. వారు ఎథిక్స్‌గురించి చెప్పారు మేడమ్.

మేడమ్ స్పీకర్: అందరూ ఎథిక్స్ చెబుతారు, ఆచరించాలి.

శ్రీ ఎన్. నరసింహయ్య: మీరు ప్రతిదానికి మా గొంతునొక్కుతున్నారు. మీరు మమ్మల్ని చెప్పనీయటంలేదు.

మేడమ్ స్పీకర్: ఎథిక్స్ ఫాలో అయితే ఈ సమస్యే ఉండదు. ఎథిక్స్ ఆచరిస్తే నాకెందుకు ఈ సమస్య ? ముఖ్యమంత్రిగారూ, మాట్లాడండి.

శ్రీ ఎన్. నరసింహయ్య: మీరు కావాలని మా గొంతునొక్కుతున్నారు. వారు ఎథిక్స్‌కు సంబంధించిన విషయాలు చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీకు అవసరం లేకపోతే నేను చెప్పను. ఇది పద్ధతి కాదు. ఈరోజు మీరు చూస్తున్నారు. మైసూరారెడ్డిగారు ప్రజాస్వామ్యంగురించి మాట్లాడారు. ఇదే ప్రజాస్వామ్యం అంటే. ఇద్దరు మెంబర్స్ ఉండి ఈ రకంగా గొడవచేస్తున్నారు. ఇదే ప్రజాస్వామ్యం.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేడమ్. ముఖ్యమంత్రిగారు నా పేరు ప్రస్తావించారు. నరసింహయ్యగారు సాంప్రదాయ ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడారు. నరసింహయ్యగారు చెప్పబోయేది ఇంపార్టెంట్ కాదా? వారు ఎథిక్స్ మీద ఎక్స్‌ప్లనేషన్ అడగాలని అనుకుంటున్నారు. పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అడుగుతున్నారు. సాంప్రదాయబద్ధంగా వారికి అవకాశం ఇవ్వాలి కదా?

మేడమ్ స్పీకర్: సభ్యులందరూ ఎథిక్స్ ఫాలో అయి, తరువాత అడిగితే బాగుంటుంది. ఇప్పుడు సభ్యులు ఎథిక్స్ ఎక్కడ ఫాలో అవుతున్నారు?

శ్రీ ఎన్. నరసింహయ్య : అధ్యక్షా, .................

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇద్దరు సభ్యులు ఉన్నారు. మైసూరారెడ్డిగారూ, వీరిద్దరి కోసం 249 మంది సభ్యులు బాధపడుతున్నారు. ఇది ప్రజాస్వామ్యమా? ఇవే సభాసాంప్రదాయాలా? అవి చూడకుండా మీరు ఊరకే మాట్లాడుతున్నారు. ప్రతి ఒక్క రోజూ చూస్తున్నాము. ఏ ప్రజాస్వామ్యంలోనైనా ప్రజల అభిప్రాయం జరుగుతుందిగాని మన ఇష్టం వచ్చినట్లు జరగదు. ఈ హౌస్‌లో ఒకరిద్దరు ఉన్నప్పటికీ మేము పోడియంవద్దకు వస్తాము, పోడియంవద్ద కూర్చుంటాము అనటం సరికాదు.

( ఈ సందర్భంగా శ్రీ ఎన్. నరసింహయ్య మరియు శ్రీ ఎస్. రాజయ్యలు వెల్‌లోకి దూసుకువచ్చారు )

శ్రీ ఎన్. నరసింహయ్య: మీరు మాకు కావాలనే అన్యాయం చేస్తున్నారు. ఛైర్‌ద్వారా మాకు అన్యాయం జరుగుతోంది.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్: ప్లీజ్, వెళ్లి కూర్చోండి.

( ఈ సందర్భంగా శ్రీ ఎన్. నరసింహయ్య మరియు శ్రీ ఎస్. రాజయ్యలు తమతమ సీట్లవద్దకు వెళ్లారు )

ఉ 11.40

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు:- ఈ హౌస్‌లో మిమ్ములనందరినీ కోరుతున్నాను. దయచేసి సహకరించండి. మేడమ్, మీరు హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టకపోతే మేము నిస్సహాయులం అయిపోతాం . ఒకరిద్దరు మెంబర్ల కోసం ఈరోజు హౌస్‌ను స్తంభింపచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీ ఇష్టం వచ్చినట్లు చేయడం సమంజసం కాదు, ఇది మంచి సాంప్రదాయం కాదు. మేడమ్, మీరు హౌస్‌ను ఆర్డర్‌లో పెడితే సమాధానం ఇస్తాను, వద్దనుకుంటే నేను గమ్మున కూర్చుంటాను.

శ్రీ ఎన్.నర్సింహయ్య:- మేడమ్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MADAM SPEAKER: Under wha rule?

SRI N.NARSIMHAIAH: Under Rule 323, Chapter XXVII (Miscellaneous): Every Members should declare his / her assets and liabilities to the Speaker within 30 days from taking of Oath etc. ఎథిక్స్‌ను మనం ఫ్రేమ్ చేసుకున్నపుడు ప్రతి మెంబర్ కూడా తనకున్న అసెట్స్‌ను డిక్లేర్ చేయాలి. ఈ రూల్స్‌ను ఉల్లంఘించిన వారిమీద చర్యలు తీసుకోవలసి వుంటుంది . ఇంతవరకు ఎంతమంది ఇంకా తమ ఆస్తులను డిక్లేర్ చేయలేదు? అటువంటి వారిమీద ఏదైనా చర్యలు తీసుకున్నారా? ఎథిక్స్ ఇప్పటివరకు కూడా సరిగా అమలు కావడం లేదు. బిఏసిలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం లేదు . మేము ప్రశ్న వేసినా మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదు, అదేవిధంగా 304 మీద కూడా మాట్లాడనీయడం లేదు. ఈవిధంగా చేస్తే ఎలా? ఇది చాలా అన్యాయం . సభాసాంప్రదాయాలను పాటించండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- ఈరోజు ఏ సమస్య లేకపోతే ఏదో ఒకదాన్ని తీసుకొని సమస్యగా తీసుకువచ్చి...

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

వారంతా ఎంతో ఇదిగా ప్రవర్తిసున్నారు.మేము చెప్పేది వినండి, వినే ఓపిక వుండాలి, మీరు చెప్పిందే వినాలనడం మంచిది కాదు. అందరూ చెప్పేది వినండి.

డా. జి.చిన్నారెడ్డి:- మీరు చెప్పేదేదో చెప్పండి, కాని అనవసరంగా కామెంట్ చేయకూడదు, మీరు చెప్పేది వింటున్నాం .

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు:- నేను కామెంట్ చేయడం లేదు. ఇక్కడ జరిగేదంతా రాష్ట్ర ప్రజానీకం చూస్తోంది . మనం ప్రజాస్వామ్యంలో వున్నాం, ప్రజాస్వామ్య సాంప్రదాయాల గురించి చెప్పారు. ఈ హౌస్‌లో నేను లీడర్ ఆఫ్ ది హౌస్‌గా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నిన్న అందరూ అయిదు గంటల పాటు మాట్లాడితే, ప్రతి ఒక్కరు చెప్పిన దానిమీద సమాధానం చెప్పడమేగాకుండా, సమస్యల పరిష్కారం కోసం ఎంతవరకు వీలైతే అంతవరకు ప్రయత్నం చేశాను. నిన్న ఉదయం ఇదే హౌస్‌లో అనంతపురం జిల్లాకు సంబంధించి సమస్య వస్తే, వెంటనే స్పందించి చర్యలు తీసుకోమని అధికారులకు చెప్పడం జరిగింది . నన్ను చాలా మంది కలుస్తున్నారు, తెల్లవారిన దగ్గర నుంచి ప్రజలను కలవడం, అడ్మినిస్ట్రేషన్‌ను రన్ చేయడం కూడా నా విధి . మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంఎల్ఏ లు జోక్యం చేసుకుంటున్నారన్నారు. ఇక్కడ మనం చట్టాలను చేస్తున్నాం, పనులు ఏమి జరుగుతున్నాయో చూస్తున్నారు, మినిస్టర్ వున్నారు, ఎగ్జిక్యూటివ్స్ వున్నారు, వాళ్ల పనులు వాళ్లు చేస్తున్నారు. ఎక్కడ తప్పులున్నా, సమస్యలున్నా వాటిని తిరిగి ఇక్కడ రెయిజ్ చేయడంలో తప్పు లేదు. మా నియోజకవర్గం వరకు మేమే వుంటాం, మేము చెప్పిందే జరగాలి, అక్కడ ఇంకా ఏమీ కాకూడదు, మేము ఎంఎల్ఏ లుగా ఎన్నికయ్యాం కాబట్టి మా సామ్రాజ్యం అనే పద్ధతిలో వ్యవహరించడం మంచి పద్ధతి కాదు. ఈ హౌస్‌లో జరుగుతున్న విషయాలను ప్రజలు వాచ్

చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా ఇక్కడే కాదు, ఎక్కడా కూర్చున్నా వచ్చి ఎంఎల్ఏలు, ఎంపి లు, లేకపోతే ఎజిటేషన్ చేస్తూ వచ్చిన వాళ్లుగాని, అందరూ వచ్చి నన్ను కలుస్తున్నారు. మీ కాంగ్రెస్ ఎంఎల్ఏ లు నాలుగుసార్లు వచ్చి వారి సమస్యలు చెప్పుకుంటే విన్నాను. తెలుగుదేశం ఎంఎల్ఏ లు కూడా నన్ను కలవాలని అడిగారు. వాళ్లను కూడా కలుసుకోవలసిన బాధ్యత వుంది . బిజెపి వాళ్లు కూడా వచ్చి కలిశారు. ఎంఐఎం వారైతే నాలుగైదు సార్లు వచ్చి ప్రక్కన కూర్చున్నారు, లోపలకు వచ్చి కూర్చున్నారు, నాతో మాట్లాడుతున్నారు. మీరు ఎవరు వచ్చి చెప్పినా, మీ సమస్యలను వింటున్నాను, కాదనడం లేదు. ఇక్కడే కాదు ఎక్కడైనా వింటున్నాను. మీరు ప్రతిపక్షనాయకులను కలుస్తున్నారు, వాళ్ల సభ్యులను కలుస్తున్నారు, కాని కనీసం మా సమస్యలను మీతో చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వడం లేదని తెలుగుదేశం పార్టీ సభ్యులు బాధపడుతుంటే, వాళ్లకు ఒక మాట చెప్పాను, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి మీరు కూడా రండి, ఒక్కొక్కరు రండని చెప్పాను. వాళ్లు వచ్చి కలిస్తే తప్పా? వారుండగానే మీరు కూడా వచ్చారు నాదగ్గరకు. ఈరోజు ఉదయం నర్సాపూర్ ఎంఎల్ఏ సునీతా గారు వచ్చి మాదగ్గర రోడ్లు సరిగా లేవు, రోడ్లు కావాలని అడిగారు. వారు వచ్చి అడిగితే కూడా విన్నాను. కృష్ణా జిల్లా డిడిఆర్సి మీటింగుకు సంబంధించి ఎంఎల్ఏ లతో మాట్లాడుతున్నారని చెప్పారు, ఆ జిల్లా సభ్యులంతా ఈ హౌస్‌లోపలే వున్నారు, మీరు ఆవిధంగా అనడం చాలా బాధాకరం . మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, ఇఎఎస్ డబ్బుల గురించి మాట్లాడారు. ఎంపి లను కన్సల్ట్ చేసి, జిల్లాలో డిడిఆర్సి గాని లేకపోతే కలెక్టర్స్‌గాని, లేకపోతే జిల్లాపరిషత్ వాళ్లు గాని దానికి సంబంధించిన వాటిని ఫైనలైజ్ చేస్తారు. ఆవిధంగా చేయడానికి ఆర్డర్స్ వుంటే, పనులకు సంబంధించి ఎంఎల్ఏ లు చెబుతున్నారు, ఇన్‌ఛార్జ్ ఎంఎల్ఏ లు, మంత్రులు ఆర్డర్స్ ఇస్తున్నారని మీరు అంటుంటే నాకు అర్థం కావడం లేదు. తెలుగుదేశం పార్టీకి ప్రతి నియోజకవర్గంలో ఇన్‌ఛార్జీలున్నారు . మీరు అధికారంలో వున్నపుడు అయిదు సంవత్సరాలు మీ ఇన్‌ఛార్జీలు పోయి పని చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి ప్రతి నియోజకవర్గంలో ఇన్‌ఛార్జీలు ఉన్న మాట వాస్తవం, దీంట్లో తప్పు లేదు. ఎందుకంటే మీపార్టీకి లేరా? అని అడుగుతున్నాను. మీ నియోజకవర్గాలకు, జిల్లాలకు, మండలాలకు కూడా ఇన్‌ఛార్జీలున్నారు, వారిని మీరు రద్దు చేసుకుంటారా? అని అడుగుతున్నాను. అది పార్టీ ఆర్గనైజేషన్, ఇది ప్రభుత్వం, దానికి దీనికి లింక్ పెట్టడం కోసం ఎందుకు వేశారు, ఎందుకు చేస్తారని అడిగే పరిస్థితికి మీరు వచ్చారు.

చాలామంది కలెక్టర్స్ గురించి మాట్లాడారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ వచ్చి మాకు కరువు వుంది, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం, మాకు త్రాగు నీరు లేదు, ఏమి చేయాలని అడిగితే, దానికోసం ఏమి చేయాలో ఆలోచించి, దాన్ని చేయమని చెప్పి పంపించడం జరిగింది . రాష్ట్రంలో వున్న కలెక్టర్స్ అందరూ ఫోన్ చేస్తున్నారు, నావద్దకు కూడా వస్తున్నారు, అయితే మేము మీటింగు పెట్టుకున్నది ఏమీ లేదు. ఎవరైనా వస్తే వ్యక్తిగతంగా వస్తున్నారు, వారు ఏదైనా చెబితే వింటున్నాను. కాంగ్రెస్, కమ్యూనిస్ట్, బిజెపి, ఎంఐఎం పార్టీల వారు తమ సమస్యల గురించి చెప్పినపుడు వాటిని పరిష్కారం చేయడం జరుగుతోంది. కేవలం ఎంఎల్ఏ లకే పరిమితం కావడం లేదు. ప్రజలు కూడా నన్ను కలుస్తున్నారు, సెక్రటేరియట్‌లో, పార్టీ ఆఫీసులో , టూర్‌లో కలుస్తున్నారు. అందరి దగ్గర సమస్యలు విన్న తర్వాత, వీలైనంత వరకు వాటిని పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామే తప్ప మరొకటి కాదని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు ప్రభుత్వ ఉన్నది ప్రజల సమస్యలను పరిష్కారం చేయడం కోసం . మీరు చెప్పిన పనులు చేస్తే మీకే క్రెడిట్ వస్తుందని అనుకుంటున్నారు. కాని పనులు చేసేది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం, ప్రజల కోసం ఈ తెలుగు దేశం ప్రభుత్వం పనులు చేస్తుంది, ఇది వాస్తవం .

ఉ 11 .50

మనం డెమక్రసీలో వున్నాం . మనమందరం కూడా బాధ్యత వహించవలసిన అవసరం వుంది . రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పదేపదే కోరాను . ప్రతీది కూడా రాజకీయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప రాజకీయాలకు అతీతంగా రావడం లేదు . ఇది ప్రజలు గుర్తించుకొంటారని మరొక్కసారి నేను చెప్పుతున్నాను . తెలుగుదేశం ఎంఎల్ఏ లను కాకుండా అందరిని

కలుస్తున్నాను. శ్రీ రాజశేఖరరెడ్డిగారిని కూడా కలిశాను. ఎవరిసైనా రమ్మనండి? ఆబ్జెక్షన్ లేదు. ఎవరు అయినా ఎంఎల్ఏగాని, ఎంపి. గాని ప్రజలు గాని ఎవరు వచ్చినా కలుస్తాను. ప్రజలు, ప్రజాప్రతినిధులు కలువవచ్చు. వారు చెప్పింది వింటాను. వారు చెప్పిన పనులు చేస్తామని మరొక్కసారి తెలియచేసుకుంటున్నాను. మీరు కూడా మీ సమస్యలు చెప్పడానికి మా తలుపులు తెరచే వుంటాయి. మీరు కూడా (కాంగ్రెసు పార్టీ సభ్యుల నుద్దేశించి) రండి, మీరు కూడా చెప్పండి? సభను జరుగనీయండి? ప్రతి 5 నిముషాలకు పోడియం దగ్గరికి వస్తున్నారు. ఒక మహిళా శాసనసభ్యురాలు సభాపతిగా వుండగా కూడా పోడియంలోకి వస్తున్నారు. ప్రజలు చూస్తారని ఫీలింగు లేకుండా చేస్తున్నారు. దాని వల్ల మీ సంప్రదాయం ఏమిటో తెలుస్తున్నది. ఇది మంచి పద్ధతి కాదు. పోడియం దగ్గరికి వస్తేనే మీ మాట వింటాం అనుకుంటె ప్రజలు చూస్తున్నారు. దయచేసి గమనించాలి.

(ఈ సందర్భంలో కాంగ్రెసు పార్టీ శాసనసభ్యులు ఆహా-- ఆహా -- అన్నారు.)

ఆహా .... ఆహా .... అనడం కాదు. మీ చేతలన్ని ప్రజలు చూస్తున్నారి. ఇదే మాదిరిగా చేస్తే తిరిగి ఈ శాసనసభలోకి వచ్చే అవకాశం కూడా మీకు వుండదని తెలియచేసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- ప్రజలు చూస్తున్నారు. ఎనిమిది కోట్ల ఆంధ్రు లు చూస్తున్నారు. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా శాసనసభలో మాట్లాడారా? లేక రాష్ట్ర ముఖ్యమంత్రిగా మాట్లాడారా? శ్రీ చంద్రబాబునాయుడుగారు మొత్తం హౌసుకు నాయకునిగా మాట్లాడారా? లేక తెలుగు పార్టీ కి సంబంధించిన నాయకుడిగా మాట్లాడారా? ( రెండూ అంటూ తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు అనడం జరిగింది. ) మేము ఆయనకు బాజ బజాయించకపోతే మళ్లీ ఈ శాసనసభకు రాము అంటున్నారు కూడా. పిల్లి శాపనార్థాలు పెడుతున్నారు. నేను చెపుతున్నాను -- 26 సంఖ్య నుంచి 91 సంఖ్యకు పెరిగాము మేము. మీరు చెప్పండి? కేవలం బిజెపి. పుణ్యమాయని మీరు అక్కడ కూర్చున్నారు. మీ అంతకు మీరు స్వంత బలంతో వచ్చిన ఘనత మీకు ఏమైనా వుందా అని అడుగుతున్నాను. (ఈ సందర్భంలో శ్రీ జి. బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడడానికి లేవబోతారు.) శ్రీ బుచ్చయ్య చౌదరిగారు కూర్చోండి. ... నీ కంటె ముందు శాసనసభ్యులుగా వున్నాం. నాకు వున్న అనుభవంలో I am not yielding కూర్చో ....

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు :- అధ్యక్షా ....

Dr. Y.S. RAJASEKHARA REDDY:- I am not yielding చీఫ్ మినిష్టరుగారు కూర్చోండి .. .. సమస్య లేకుండా సమస్యను సృష్టిస్తున్నామంటున్నారు. సమస్యను సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నామంట ...

( తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు నిల్చుని అభ్యంతరం తెలుపుతారు. )

SRI Y. RAMAKRISHNUDU :- I am on a point of order ... గౌరవ రాజశేఖరరెడ్డిగారు రూలు చెప్పండి? గౌరవ రాజశేఖరరెడ్డిగారు ఏది మాట్లాడినా కూడా సంప్రదాయం ప్రకారంగా , రూల్సు ప్రకారంగా ఏమి మాట్లాడినా అభ్యంతరం లేదు. ఒక లీడర్ ఆఫ్‌ది హౌసు - ముఖ్యమంత్రిగారిని పట్టుకుని కూర్చో అనడం మంచి పద్ధతి కాదు. కాబట్టి ఆ మాటను విత్‌డ్రా చేసుకోవాలని కోరుచున్నాను.

Dr. Y.S. RAJASEKHARA REDDY: For Heaven's sake,..... I have the highest respect to the office of the Chief Minister. I have the highest respect to the office of the Speaker. చీఫ్ మినిష్టరుగారూ కూర్చోండి అన్నాను. అంతకంటె ముందు ముఖ్యమంత్రి కూర్చోండి అన్నాను. నేను ఒప్పుకుంటున్నాను. కాదు అనడం లేదు. మాకు వున్న పాత పరిచయంతో అనడం జరిగింది. But as far as the office of the Chief Minister is concerned, I have the highest respect. ముఖ్యమంత్రీ కూర్చో అన్న తరువాత వెంటనే నేను ముఖ్యమంత్రిగారు కూర్చోండి అని అన్నాను. రికార్డులో చూసుకోండి. నేను అని వుండవచ్చు. రాజకీయంలో ప్రతిపక్షంలో వుండవచ్చు - వ్యతిరేకించవచ్చు. కాని, మర్యాద ఇచ్చుకోవడంలో, తీసుకోవడంలో నేను తక్కువ చేయను. ఒకవేళ ఎప్పుడైనా, పొరపాటున ముఖ్యమంత్రిని పాత పరిచయంతో, పాత స్నేహితంతో నీవు అని అనవచ్చు తప్పు కించపరిచే ఉద్దేశ్యం ఎప్పుడూ వుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, పాపం శ్రీ రాజశేఖరరెడ్డిగారు ఒప్పుకోవడం పట్ల నేను, హర్షం తెలయచేస్తున్నాను. కాని, పాత పరిచయాలు ఉన్నప్పటికీ కూడా నేను ఎప్పుడూ రాజశేఖరరెడ్డిగారిని గౌరవంగా అపొజిషన్ పార్టీ లీడర్‌గా చూస్తున్నాను. ఆ విధంగా మర్యాద చేస్తున్నాను. కాని, పాపం - గౌరవం తెలియదు అని కాదు -- వారి యొక్క మైండు లో వుండె సెటప్ - ఏదో తెలియదు కాని, ఏమేమి మాట్లాడారో -- ఇక్కడే కాదు బయట కూడా మా పాత పరిచయాలు పురస్కరించుకొని ఎన్నో మాటలు అన్నారు. ఉచ్చరించరాని మాటలు ఎన్ని తిట్టారో తెలియదు కాని, అది కూడా పాపం పాత పరిచయాలు పురస్కరించుకొని తిట్టారు అని అనుకుంటున్నాను. అది వారి సభ్యతకే వదిలి పెడుతున్నాము. ఇంకొకటి కాదు అని మీకు తెలియచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- O.K. అధ్యక్షా, నేను ప్రతిపక్ష పార్టీ కి సంబంధించిన నాయకుడిగా తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారిని ఇక్కడ గాని, బయటగాని అవసరం అయిన మేరకు విమర్శ చేయడంలో ఏ ఒక్కరోజు కూడా తక్కువ చేయను. అందులో తేడా లేదు. తప్పులు చేసినప్పుడు ఎత్తి చూపించడం మా పవిత్ర కర్తవ్యం. అందుకే ప్రజలు మమ్మల్ని పంపించింది ఇక్కడకు. కాని, మీకు బాజ బజాయించడానికి కాదు. మా మైండు సెటప్ గురించి, లేకపోతే మా ఆలోచనా విధానం గురించో ఆయనకు పెద్దగా అనుమానం వుండక్కరలేదు. నా మైండు సెటప్ టోటల్‌గా ప్రజాస్వామ్య బద్ధంగా వుంటుంది. ముఖ్యమంత్రి గారిని విమర్శించడంలో టోటల్‌గా ఏమీ తేడా వుండదు. ఎప్పుడు విమర్శించినా కూడా ముఖ్యమంత్రిగారూ..... మీ మామ, శ్రీ ఎన్.టి. రామారావుగారు విమర్శించినంతగా విమర్శించలేము. అధ్యక్షా, రిపీట్ చేయాలంటె, మాకు బాధగా వుంది. మీ మామను అడగండి? లేకపోతే క్యాసెట్స్‌ను చూడండి? ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమంత్రిగా ప్రజలను కలుస్తామన్నారు. రాజకీయ నాయకులును కలుస్తామంటున్నారు. శాసనసభ్యులను కలుస్తామంటున్నారు. ఓడిపోయిన శాసనసభ్యులను కూడా కలుస్తాను అంటున్నారు. అందరిని కలవడం కొత్త ఏమీ కాదు. ఏ ముఖ్యమంత్రి అయినా చేసే పని ఇది. మీరు ప్రత్యేకంగా చేస్తున్నారా? ఇంతకుముందు చేయలేరా? వచ్చేవారు చేయరా? అని అడుగుచున్నాను. ఆ ఆలోచనను ఏవరు కూడా కాదనడం లేదు. ప్రచారం చేస్తున్నారు. తప్పనిసరిగా కలవడం కాదు. తెలుగుదేశం పార్టీకి సంబంధించి ఎంఎల్ ఏ లను ఏ విధంగా చూస్తారో అదే విధంగా కాంగ్రెసు పార్టీకి చెందిన ఎంఎల్ఏ లను కూడా కొంచెం ఇంచుమించుగా అదే విధమైన పద్ధతిలో చూడవలసిన అవసరం ప్రభుత్వా ధి నేతగా మీకు వుంది. రాజకీయం చేయకుండా చూడవలసిన అవసరం మీకు వుంది. లీడర్ ఆఫ్‌ది హౌసు గా మీకు వుందని మనవిచేస్తున్నాను. రాజ్యాంగంలో క్లియర్‌గా నిర్వచించబడింది.
మ.12.00

ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాబడిన ప్రతినిధులకు అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకునే అవసరం ఎంతైనా ఉందనే విషయంలో తేడాగా మాట్లాడుతారని నేను అనుకోను. మేము 90 మందిమి ఉన్నాము. వారు 180 మంది ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు వారి వారి నియోజక వర్గాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో ఏ విధంగా పాలు పంచుకోవాలని అనుకుంటారో అదే విధంగా మా పార్టీ శాసన సభ్యులు కూడా అనుకోవడంలో ఏ మాత్రం తప్పులేదని అనుకుంటారని నేను అనుకుంటున్నాను. బిజెపి, ఎంఐఎం, సిపిఐ–ఎం, న్యూడెమాక్రటిక్ పార్టీ, ఇండిపెండెంట్స్ అందరికీ కూడా ఉంటుంది. శాసన సభ్యులకు రైట్స్ ఉన్నా కానీ, మా శాసన సభా నియోజక వర్గాల నుంచి ఎన్నికయి వచ్చాము కనుక అవి మా ప్రయివేట్ ఎస్టేట్స్ అని ఏ ఒక్కరూ అనుకోరాదు. మేము ఎప్పుడూ అనుకోము. నిర్దేశించిన గైడ్‌లైన్స్‌కు, చట్టాలకు అతీతంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ స్కీముకి సంబంధించిన పనులు for example the following estimates of road submitted to the Chief Engineer, PR, NABARD, Hyderabad as per the representations of M.L.As. and Ministers అని ఒక లిస్టు ఉంది. మిగతా చోట్ల రిప్రజంటేషన్ ఆఫ్ ఎం ఎల్ ఎ, ఎం ఎల్ ఎ అనే విధంగా ఉన్నా కానీ నర్సపూర్‌కు వచ్చేసరికి representation of Ex-MLA dated 3-4-2000 providing of B.T.Surface road from Hathnur etc .

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

నేను అంటున్నాను. ఆ ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు ఏం కావాలి అనేది ఆ ఎం ఎల్ ఎ చెప్పడానికి, ప్రభుత్వం వినడానికి కానీ మాకు అర్హత లేదా? జన్మభూమి పనుల గురించి ఆలోచిస్తే, అది కేవలం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యక్రమంగా చెయ్యడానికి ప్రయత్నం చేశారా లేదా, గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పండి. ప్రతి డబ్బు – కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేవి – ఇ.ఎ.ఎస్ డబ్బు కానీ ఇందిరా ఆవాసయోజనా డబ్బు కానీ, డి.పి.ఎ.పి డబ్బు కానీ, వృద్ధాప్య ఫించనులకు సంబంధించిన డబ్బు కానీ విడో పెన్షన్ డబ్బు కానీ , ఆపద్బంధు డబ్బు కానీ ప్రతిదీ 'మా స్వంతానికి సంబంధించిన కార్యక్రమం' అని చెప్పే కార్యక్రమంగా చేస్తున్నారా, లేదా? ఇది ప్రజాస్వామ్యంలో తప్పు కాదా?

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

గడచిన సంవత్సరం లోగా – ఆల్‌మోస్ట్ 11 నెలలు అయింది, క్రొత్తగా ముఖ్యమంత్రి అయినారు. చట్ట ప్రకారం, రూల్ ప్రకారం డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటల్ రెవ్యూ కమిటీలో ప్రతి రెండు నెలలకు ఎం ఎల్ ఎలను కలవాలి. ఎన్నో జిల్లాలలో డిడిఆర్‌సి మీటింగ్స్ ఒకటి,రెండు సార్లే జరిగాయి.అంతకు మించి జరగలేదు. కొన్ని కొన్ని చోట్ల అసలు జరగనే లేదు. వరంగల్‌లో అసలు జరగలేదు. కరీంనగర్‌లో ఒకసారి, విజయనగరంలో ఒకసారి, కడపలో ఒకసారి, నెల్లూరులో ఒకసారి, చిత్తూరులో ఒకసారి, తూర్పుగోదావరిలో ఒకసారి జరిగాయి. శాసన సభ్యులు వారి నియోజక వర్గాలకు సంబంధించి డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ రెవ్యూ చెయ్యడానికి చట్టప్రకారంగా గల అవకాశాన్ని ఇవ్వరు. ఇక్కడ కూడా పూర్తిగా దాదాపు డిడిఆర్‌సి సమావేశాల మాదిరిగానే చేస్తున్నారు. జిల్లాలకు సంబంధించిన ఎం .పిలు, ఎం .ఎల్.ఎలను,ఓడిపోయిన వారిని – వారి పార్టీలకు సంబంధించిన వారిని ఇన్ ఛార్జిలుగా పెట్టి, ఇక్కడ సమావేశాలు పెట్టి, జిల్లా కలెక్టర్లను, అధికారులను పిలిచి, సమావేశాలు పెడుతున్నారు. హౌసింగ్ ఎండిని కానీ
డిఆర్ డిఎ, ఈ రకంగా వివిధ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు ఇక్కడకు వస్తారు, మీటింగ్స్ పెడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఇప్పుడు అన్నారే, చిత్తూరు జిల్లా కలెక్టరు ఇక్కడకు వస్తే, మాట్లాడాను అని అన్నారు. వారు దయచేసి ఒక్కటి చెప్పగలరా? చిత్తూరు జిల్లా కలెక్టరు తనకు తానుగా వచ్చారా, వారి ఆఫీసు నుంచి ఫోన్ వస్తే వచ్చారా? కృష్ణా కలెక్టరు వారు పిలిస్తే ఇక్కడకు వచ్చారా, తనకు తానుగా పని ఉండి వచ్చారా? అదిలాబాదు కలెక్టరు, అధికారులు వారి ఆఫీసు నుండి పిలిస్తే వచ్చారా, వారంత వారు స్వంత పనుల మీద వచ్చారా? దయచేసి చెప్పమనండి. ప్రభుత్వము, వారి అధికారులు పిలిస్తే వచ్చారు తప్ప, వారంతట

వారు  రాలేదు. వారు వస్తే, మీటింగ్ పెట్టి, శాసన సభ్యులతో, జిల్లాకు సంబంధించిన ఇన్‌ఛార్జి మంత్రులను పిలిచి, ఆ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి రెవ్యూలు – అదీ అసెంబ్లీ ప్రెమిసిస్‌లో జరపడం, ఇది ఎప్పుడయినా జరిగిందా? వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా – మాకూ, ముఖ్యమంత్రిగారికీ కూడా రాజకీయాల గురించి తెలుసు. వెంగళరావుగారు ఉండగా మాకు తెలుసు.  నెల రోజుల పాటు బడ్జెట్ సమావేశాలు జరిగితే అప్పుడు అందరినీ పిలిచి, జిల్లాలకు సంబంధించిన అధికారులను పిలిచి, ఈ శాసన సభలోనే మొత్తం శాసన సభ్యులను పార్టీలతో నిమిత్తం లేకుండా జిల్లాకు ఒక రోజు సమావేశం పెట్టిన సంగతి ఉంది.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరిః  ఆయన దిగిపోయిన విషయం కూడా ఉంది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః వారు దిగిపోయిన సంగతీ తెలుసు, వారు ముఖ్యమంత్రిగా ఉండగా, నేనూ, ముఖ్యమంత్రిగారు యూత్ కాంగ్రెస్‌లో తిరిగిన విషయం తెలుసు.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

నేను శాసన సభ్యుడిని అని అనలేదు.  అయినా అన్ని పార్టీలకు చెందిన సభ్యులను పిలిచి, వారు సమీక్ష చేసేవారు.  డిడిఆర్‌సి అనే పేరు అప్పుడు లేదు.  అప్పటికప్పుడు సమస్యలను తీర్చే కార్యక్రమాన్ని ఆ రోజు నుంచీ మొదలు పెట్టారు.  రకరకాల పేర్లు మారినా, కార్యక్రమాలు జరుగుతున్నాయి. నిన్న కాక మొన్న, రెండు మూడు రోజుల క్రితం ఇదే శాసన సభలో ఎస్ ఆర్ ఎస్ పి, వరద కాలువకు సంబంధించి 5 జిల్లాల సభ్యులను అసెంబ్లీలో సమావేశం పెట్టండి అంటే ఒప్పుకున్నారు. కానీ ఆ మీటింగ్ మాత్రం జరగడం లేదు.  వారి పార్టీ వారికి సంబంధించి మాత్రం జరుగుతున్నాయి.  ఇది న్యాయమా? వారికి కావలసి వచ్చినప్పుడు అయిదారు  గంటలు, ఎప్పుడు కావాలంటే అప్పుడు స్టేట్‌మెంట్ పెడతారు.  హవుస్‌కి హైజాక్ చేస్తారు. మా పూరి సహకారాన్ని కోరుతారు.  ఫ్యామిలీ ప్లానింగ్ కానీ, ఎడ్యుకేషన్ కానీ, ఈకాలజీ కానీ ఏదయినా సరే.

(అంతరాయం)

SRI P.ASHOK GAJAPTHI RAJU:  I am on a point of order.  Madam Speaker,  I call your attention to Rule 298 which governs  the statements made by Ministers. A  Statement may be made by a Minister on a matter of  public importance with the consent of the Speaker, but  no question shall be asked at the time  the statement  is  made.

మ.12.10

ఎవరైనా స్టేట్‌మెంట్ చేసేటప్పుడు ముఖ్యమంత్రి గారు చేసిన స్టేట్‌మెంట్ పైన, మంత్రి గారు చేసిన స్టేట్‌మెంట్ పైన చర్చ రూల్స్‌లో లేకపోయినా చేసి అసలు ఈ హౌస్‌లో ఈ రోజు అజెండా లో ఉన్నా, లేకున్నా ఇదీ చర్చ చేసి ఈ సభా సమయాన్ని  ప్రతి నిముషం పాడు చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని హరిస్తూ,  తీరా మోసి అభాండాలు అన్‌ఛారిటబుల్ రిమార్క్స్ ముఖ్యమంత్రి గారి పైన, ప్రభుత్వం పైన చేస్తూ, అంతా చేసి మేము చెప్పిందే వేదం అని  మా మాటలు వినకపోతే స్పీకర్ గారి పోడియం మీదకే కాదు, తల ఎక్కి

కూర్చుంటాము అన్నట్లు ప్రవర్తిస్తూ, ఎథిక్స్‌లో ఉన్న ప్రతి అంశాన్ని ఉల్లంఘిస్తూ ప్రజాస్వామ్యం అంటే ఇదే అంటే ఏమి న్యాయం? This is my point of order. This behaviour has to be condemned unequivocally by every democratic force, every citizen of Democracy and every force that loves Democracy.

శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- ఇందులో పాయింటాఫ్ ఆర్డర్ ఏముంది?

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- మేడమ్, దయచేసి అశోకగజపతి రాజు గారు చెప్పిన మాటలు ఒకసారి చూడండి. స్పీకర్ తలపైన కూర్చుంటారు అన్నారు. ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్ -----

శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఆయన ముద్దుగా, ముద్దగా ఇంగ్లీషు, తెలుగు మాట్లాడితే ------

శ్రీ నోముల నర్సింహయ్య:- ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్, మేడమ్.

మేడమ్ స్పీకర్:- వాటీజ్ యువర్ పాయింటాఫ్ ఆర్డర్?

SRI N. NARASIMHAIAH: It is against the privileges of the Chair and the House. గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ స్పీకర్ గారి తల పైన ఎక్కి కూర్చుంటారు అని అన్నారు. It is clearly mentioned in the rules. He commented against the Chair.

మేడమ్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:- లెట్ హిమ్ కంప్లీట్ మేడమ్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మేము స్పీకర్ గారి తలపైన ఎక్క కూర్చున్నామో, నా కుర్చీలో నేను కూర్చున్నానో అన్న విషయం 8 కోట్ల ఆంధ్రులు చూశారు. పాపం ఆయనకు కనపడలేదు. Rule 298 of the Assembly Rules is like this:'A statement made by a Minister on a matter of urgent public importance with the consent of..' Statements have to be made. నాకు తెలిసినంత వరకు స్టేట్‌మెంట్ చదవాలి.. నన్ను పూర్తిగా చెప్పనివ్వండి మేడమ్. ముఖ్యమంత్రి గారికి స్టేట్‌మెంట్ చదివే అలవాటు లేదు. స్టేట్‌మెంట్‌కు సంబంధించి ఉన్నా, లేకపోయినా చాలా చాలా విషయాలు చెప్పేస్తారు. నాలుగు గంటలు వాయిస్తారు. దయచేసి ఒక విషయం గుర్తించండి. నిన్న వారు చేసిన స్టేట్‌మెంట్‌లో బడ్జెటు స్పీచ్‌లో దాదాపు అన్నీ ఉన్నాయి. కొత్తగా చెప్పింది ఏమీ లేదు. ఆల్‌మోస్ట్ ఎవ్రీ థింగ్ ఈజ్ ఇన్ ది బడ్జెట్ స్పీచ్. మళ్లీ ఏదో టి. వి కవరేజ్ కోసమో, వరల్డ్ ఎడ్యుకేషన్ డే కాబట్టి 2, 3 గంటలు ఉచితంగా టి.వి. కవరేజ్ కోసమో ఆయన చేసే ఏర్పాట్లు మాకేమీ కొత్త కాదు.

(అంతరాయం)

ఒక పాలకపక్ష సభ్యుడు : వాస్తవాలు చెప్పినా తప్పు పడుతుంటే ఎలా ?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, దయచేసి ఇది గమనించండి. ఫామిలి ప్లానింగ్ విషయమో, యూనివర్సల్ ఎడ్యుకేషన్ విషయమో, ఫారెస్ట్రీ గ్రోత్ ఎన్విరాన్‌మెంట్ కు సంబంధించిన విషయం అవన్నీ మాట్లాడడానికి పనీ పాటా లేకుండా మాట్లాడుకోవడానికి చాలా ముందుకు వస్తారు. కానీ మేమంతా అడిగితే ఆయన అటువంటి విషయాలు మట్లాడడానికి మా

కోఆపరేషన్ కావాలంటారు. పార్టీలకు అతీతంగా అంటారు. రాజకీయాలు చేయకూడదు అంటారు. మిగిలిన డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ కూడా ఎమ్.ఎల్.ఏలు ఎక్కడెక్కడ ఇన్వాల్వ్ కావాలి అని చెప్పి అనుకుంటారో, ఎమ్.ఎల్..ఏలు ఏవైతే సజెషన్స్ ఇవ్వాలనుకుంటారో వాటిలో కుడా మమ్మలను ఎందుకు పిలవరు? మా ప్రజలు మమ్మలను ఎన్నుకున్నారు కాబట్టి మా ప్రాంతానికి సంబంధించిన ప్రజలు వోట్లు వేసి మమ్మలను గెలిపించారు కాబట్టి వారి అభిప్రాయాలు మీ ద్వారా, సభ ద్వారా, ప్రభుత్వం ద్వారా ఎంతో మందికి పనులు చేయించవలసిన అవసరం ఉంది కాబట్టి అప్పుడు కూడా రాజకీయాలకు అతీతంగా ఎందుకు వ్యవహరించరు? అప్పుడు కూడా మా అభిప్రాయాలు ఎందుకు వినరు? మీకు కావలసినప్పుడు మా అభిప్రాయాలు వినడానికి ముందుకు వస్తారు. అటువంటి కార్యక్రమాల దగ్గర మాది మాదే, మీది మీదే అంటారు. ''ఎక్కడైనా బావ కానీ వంగ తోట దగ్గర మాత్రం బావ అనవద్దు '' అంటారు. అధ్యక్షా దయచేసి గమనించండి అని కోరుతున్నాను.

నర్సాపూర్‌లో ఒక మహిళా శాసన సభ్యురాలు ఉంటే ఆమె యొక్క ఇంటరెస్టును కూడా ప్రొటెక్ట్ చేసే బాధ్యత మీ పైన ఉంటుంది. దయచేసి ఆలోచించండి. వెంకటగిరిలో ఇంకో మహిళా శాసన సభ్యురాలు ఉంది. మా శాసన సభ్యురాలితో కలక్టరు గారు అంటున్నారు మీరు మహిళా శాసన సభ్యురాలు కాబట్టి మీకు ఏదైనా మేలు చేయాలని మీరు చెప్పినా, డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ చేయాలని ఉద్దేశ్యం ఉన్నా ముఖ్యమంత్రి గారి ఆఫీసు నుంచి మాకు ప్రెజర్స్ వస్తున్నాయి అక్కడ ఓడిపోయిన శారద అనే ఎక్స్ ఎం.పి వారు చెప్పిన కార్యక్రమాలే చేయవలసి వస్తుంది అని అంటే నిజంగా ప్రజా స్వామ్యం ఏ విధంగా ముందుకు పోతుందో, ఏ విధంగా పరిఢవిల్లుతున్నదొ దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. అందరికీ ఒకే చట్టం ఉండాలి. తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులను ఏ విధంగా చూసుకుంటారో, అదే విధంగా ఇతర శాసన సభ్యులను కూడా చూసుకోవాలి అని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్:- మీరు ఎంతసేపు మాట్లాడితే అంతసేపు మైకు ఇవ్వాలి. మైకు ఇస్తే ఎంత సేపైనా మాట్లాడతారు.

(అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- మీరు కావాలంటే మీరు కూడా రండి.. మీతో కూడా మాట్లాడతాము. మా పార్టీకి సంబంధించిన శాసన సభ్యులను పిలవండి. మేము కూడా వస్తాము. మీ మిత్ర పక్షం వారిని పిలవండి. మా పార్టీకి సంబంధించిన శాసన సభ్యులకు కూడా మళ్లీ ఇదే విధంగా జిల్లాలకు సంబంధించిన అధికారులను పిలిచి మళ్లీ ఇంకొక మీటింగ్ పెట్టడానికి సిద్ధ పడతారా? దయచేసి చెప్పండి. మీ పార్టీకి సంబంధించిన శాసన సభ్యులను, జిల్లాకు సంబంధించిన అధికారులతో ఏ విధంగా మీటింగులు పెట్టారో, అదే విధంగా మా పార్టీకి సంబంధించిన శాసన సభ్యులను పిలిచి అధికారులను పిలిచి మీటింగు పెట్టడానికి సిద్ధపడకపోతే ఇది పక్షపాతం చూపించినట్లు అవుతుంది. ప్రజాస్వామ్యంలో ఇటువంటి పక్షపాత ధోరణి చూపించడం న్యాయమా ముఖ్యమంత్రి గారూ అని అడుగుతున్నాను. దయచేసి ఆలోచన చేయండి. కనీసం ముఖ్యమంత్రి గారికి సబంధించిన పర్యటన కార్యక్రమాలు జరిగితే జిల్లాల్లో అక్కడ టిడిపి కి సంబంధించిన శాసన సభ్యులకు ఇన్‌ఫర్మేషన్ పోతుంది కానీ, మాకు ఇన్‌ఫర్మేషన్ రావడం లేదు. టిడిపి కి సంబంధించి కాన్‌స్టిట్యుయెన్సీలో ఇన్‌ఛార్జిలకు కలక్టర్, ఆఫీసర్స్ ఫోన్స్ చేసి చెబుతారు కానీ అక్కడ మా శాసన సభ్యులు ఉన్నా కూడా ఇన్‌ఫర్మేషన్ పోదు. ఇది పలపక్షం కాదా? పక్షపాత ధోరణి కాదా? దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. వారు హౌస్‌కి నాయకులు. సభకి నాయకులు. సభలో ప్రతి ఒక్కరికీ సమానమైన హోదాను కల్పించాలి. మీ పార్టీకి సంబంధించిన ఇన్‌ఛార్జిలు మీకు ఉంటారు. మాకు అభ్యంతరం లేదు. ఉంచుకోండి. మా పార్టీకి సంబంధించిన ఇన్ ఛార్జిలు మాకు ఉంటారు. కానీ వాళ్లతో పార్టీకి సంబంధించిన పనులు చేయించుకోండి. మాకు అభ్యంతరం లేదు. కానీ పూర్తిగా వారు ప్రభుత్వ కార్యక్రమాలలో పాలు పంచుకోవడం, వారు చెప్పిన వారు చెప్పిన డెవలప్‌మెంటల్ కార్యక్రమాలే చేయడం రోడ్లు వేయడం, వారు చెప్పిన వారికే ఇళ్లు ఇస్తాము , వారు చెప్పినట్లే చేస్తాము అనడం మంచిదా? ఎక్కడైనా శాసన సభ్యులు ప్రజస్వామ్య బద్ధంగా ప్రజలచేత ఎన్నికైన శాసన సభ్యులకు ఎటువంటి అవకాశాలు ఇవ్వము

అంటే – ముఖ్యమంత్రి గారూ ప్రజాస్వామ్యంలో అటువంటివి జరగకూడదు. మీ పాలనలో శాసన సభ్యులను అందరినీ సమానంగా చూడండి. కానీ పచ్చ చొక్కాల వారికి వేరే రూలు, తెల్ల చొక్కాల వారికి వేరే రూలు అనే పద్ధతిలో ఉండ కూడదు అని సవినయంగా మనవి చేస్తున్నాను. Please rise above petty politics. రాజకీయాలు చేయవద్దు. చిన్న చిన్న ఆలోచనలు చేయవద్దు. కొంచెం పెద్దగా ఎదగండి. అధికారంలో ఇవ్వాళ ఉంటారు. రేపు ఉండక పోవచ్చు. ఎప్పుడు అధికారంలో ఎవరు ఉంటారు అనేది కాదు. అధికారంలోఎవరూ శాశ్వతంగా ఉండరు .కానీ అధికారంలో ఉన్నన్ని రోజులూ మీరు ప్రజలకు శాసన సభ్యులకు బాధ్యత వహించాలి . రాష్ట్ర ప్రజలు పూర్తిగా చూస్తున్నారు అన్న విషయాన్ని దయచేసి గుర్తు పెట్టుకోండి. Let us rise a little above petty politics.

ను. 12.20

డాక్టర్ ఆర్. రవీంద్రవాథ రెడ్డి: అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

మేడం స్పీకర్: ముఖ్యమంత్రిగారు రిప్లయ్ యిచ్చేముందు సభకు ఒక విషయం తెలియజేయాలని అనుకుంటున్నాను. గౌరవసభ్యులకు ఒక విషయం విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ప్రతి రోజు సభలో ఏవయితే విషయాలు చర్చించుకుంటున్నామో, వాటిని బిఎసి లో డిసైడ్ చేసి , ఆ విధంగా ఎజండా తయారుచేసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగానే ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అవసరమైతే సభ్యులు యిస్తారు. క్వశ్చన్ అవర్ వన్ అవర్, తరువాత జీరో అవర్, పిటిషన్స్, 304 నిబంధన క్రింద లేవనెత్తే అంశాలు లేదా రూల్ 74 క్రింద డిస్కషన్స్ వుంటాయి. బిఎసిలో డిసైడ్ చేసుకొని టైమ్ ఎడ్జస్ట్ చేసుకుంటూ మనం బిజినెస్ చేసుకుంటున్నాము. ఆ విధంగానే గౌరవసభ్యులందరు ఫాలో కావలసిన అవసరం వుంది. జీరో అవర్ తరువాత ఏ సభ్యులైనా స్పెషల్ మెన్షన్ గాని మరొకటి గాని మాట్లాడాలనుకున్నప్పుడు ఫలానా పాయింట్ మీద మాట్లాడడం కోసం అనుమతి కావాలని స్పీకర్ గారిని కోరడం, స్పీకర్ గారు అనుమతించడం పరిపాటి. ఆ రకంగా అనుమతి తీసుకోకుండా మాట్లాడినా , పెద్దలు మాట్లాడుతున్నారులే అని అనుమతిస్తే అది ప్రొలాంగ్ కావడం , అందువల్ల అజండా పూర్తికాకపోవడం జరుగుతోంది. ఈ సభకు నేను తెలియజేసేది ఏమంటే సభ్యులందరు దయచేసి సహకరించి బిఎసిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా కార్యక్రమం జరిగే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను. అందుకు సహకరించవలసిందిగా సభ్యులందరినీ కోరుతున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: మా కోఆపరేషన్ పూర్తిగా మీకు వుంటుంది.

మేడమ్ స్పీకర్: ఎంతవరకు కోఆపరేషన్ యిస్తున్నారో మీరే ఆలోచించండి.

డాక్టర్ వై.యస్ . రాజశేఖరరెడ్డి: అధ్యక్షా యు ఆర్ ది కస్టోడియన్. ఎట్టి పరిస్థితుల్లోను మీతో సహకరించడానికి పూర్తిగా సిద్ధంగా వుంటాము తప్ప తేడా ఎప్పుడూ వుండదు. మా హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత తమ పైన వుంది.

మేడమ్ స్పీకర్: తప్పకుండా పరిరక్షించడం జరుగుతుంది.

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మా హక్కులను పరిరక్షంచే విషయంలో, తెలుగుదేశం శాసనసభ్యులు మైకులు విరగ్గొట్టి మమ్ములను కొట్టకుండా చూడండి. అంబికా కృష్ణగారు మైకు విరగ్గొట్టి మమ్ములను కొట్టడానికి చూస్తున్నారు.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథరెడ్డి: అధ్యక్షా, విషయం తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల మధ్య మాత్రమే పరిమితం కాలేదు. ఈ నడుస్తున్నటువంటి వివాదం రాజ్యాంగేతర శక్తులకు, రాజ్యాంగ శక్తులకు మధ్య నడుస్తున్నటువంటిది. ఆ విషయం యిప్పుడు

చర్చకు వచ్చింది. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన లెజిస్లేటర్స్ యొక్క హక్కులను ఉపయోగించుకొని కొంతమంది రాజ్యాంగేతర శక్తులు నడిపిస్తున్నారనే యిస్యూ రెయిజ్ అయింది. ముఖ్యమంత్రిగారు కూడా యిక్కడే వున్నారు. వారిది స్ప్లిట్ పర్సనాలిటీ. That means two personalities rolled in one person. ఒక పర్సనాలిటీ ఏమో రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగబద్ధంగా ట్రాన్స్‌పరెంట్‌గా , రాగద్వేషాలకు అతీతంగా నేను పరిపాలిస్తాను అనేటటువంటిది. రెండవ పర్సనాలిటీ పార్టీ కన్వెన్షన్ ద్వారా తెలుగుదేశం పార్టీ వారిది. మెజారిటీ సభ్యుల అభిప్రాయం ప్రకారం వారు అధ్యక్షులు అయినారు. రెండింటిని మిక్స్ చేయకూడదు. వారు రెండు ఆపరేషన్స్ ఈజీగా చేయాలి. ఒకటి ముఖ్యమంత్రిగా రాజ్యాంగబద్ధంగా వున్నారు. రెండవది వారు పార్టీ అధ్యక్షులు. రెండూ మిక్స్ చేయడానికి వీలులేదు. ఒకటి కాన్‌స్టిట్యూషనల్ పవర్, రెండవది ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ పవర్. He has to treat every Member in the House as equal. Nobody is above equal including the Minister, Chief Minister or Opposition Members. We are all equal in the House. ముఖ్యమంత్రిగారు మొన్న ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు. చాలా చక్కగా వుంది. నేను ఎప్రిషియేట్ చేస్తున్నాను. పేపర్‌లో కూడా వచ్చింది. దాని ప్రకారం ఇంతకుముందు ఏవయితే అక్రమాలు జరిగాయో, లేదా డిస్క్రిమినేషన్ జరిగిందో, ఎక్కడయితే షేరింగ్ ఆఫ్ ఫండ్స్ వున్నాయో, వాటికి సంబంధించి కాన్‌స్టిట్యుయెన్సీ డెవలప్ కాకపోతే సమానంగా డెవలప్ చేస్తామని , యింబ్యాలెన్సెస్ సరిచేస్తామని చెప్పారు. మేము ఎప్రిషియేట్ చేస్తున్నాము. కొన్ని మీరు చేయడానికి సిద్ధంగా వున్నారని మేము భావిస్తున్నాము. కొంతమంది సభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. కొన్ని వారి దృష్టికి రాకపోవచ్చునని నేను అనుకుంటున్నాను. అన్ని వారి దృష్టికి రావాలనేమీ లేదు. కొన్ని చోట్ల ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ పవర్స్ అధికారం ఉపయోగించుకుంటున్నారు. వారు తమ పెత్తనంతో మండల్, తాలూకా, జిల్లా స్థాయిలో అధికారుల మీద తమ పెత్తనం చెలాయిస్తున్నారు. ముఖ్యమంత్రిగారి పేరు , మంత్రుల పేర్లు కూడా వాడుకుంటున్నారు. దీన్ని కంట్రోల్ చేయవలసిన అవసరం వుంది. ఇటువంటివి ముఖ్యమంత్రిగారి దృష్టికి వస్తే వెంటనే ఖండిస్తారని తెలుసు. భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా , మంత్రులు ఇటువంటి తప్పులు జరుగకుండా చూస్తే బాగుంటుంది. రాజ్యాంగ బద్ధంగా అందరం సమానంగా వున్న భావన కలుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు నిన్న సభలో మంచి స్టేట్‌మెంట్ యిచ్చారు. చదువు వెలుగుకు సంబంధించి యింప్రూవ్ చేసుకోవడం, అక్షర జ్ఞానం పెరగడం కోసం బాగా కృషి చేయాలని అనుకుంటున్నాము. రాజకీయాలకు రాగద్వేషాలకు అతీతంగా పని చేద్దామని వారు చెప్పారు. మేమంతా అన్నిరకాలుగా మా సహాయసహకారాలు యిస్తామని చెప్పాము. ఒక విషయం ఏమంటే ముఖ్యమంత్రిగారు రాజ్యాంగేతర శక్తుల బాధితుడిగా వామపక్షాల, ఇతరుల సహకారంతో అధికారంలోకి రాబడ్డారు. వారికి తెలుసు రాజ్యాంగేతర శక్తుల వల్ల కలిగే బాధలు ఏమిటనేది. మేము ఈరోజు ఎంఎల్ఏలుగా అనేక యిబ్బందులకు గురియగుచున్నాము. మా మెడికల్ బిల్స్ డిసెంబర్‌లో పెట్టినా యింకా రాకుండా పెండింగ్‌లో వున్నాయి. కనీసం కరస్పాండెన్స్ కూడా లేదు. మీరు ఎంఎల్ఏలను పిలుస్తున్నారు, మంచిదే. కానీ వఅధికార పార్టీ ఎంఎల్ఏలతో కలిసి వీడియో కాన్ఫరెన్సులు పెట్టి ఏవో కొన్ని ఆర్డర్స్ యిస్తున్నారు. అవి మిగతా ఎంఎల్ఏలకు తెలీకుండా పోతున్నాయి. దానితో మీ వారిలో కూడా ఆందోళన మొదలు అయితే కావచ్చు. వారిని సమర్థించడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు, అది ఒక భాగం . అదే సందర్భంలో ప్రజాస్వామ్యం గురించి మీరు రోజూ మాట్లాడుతున్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్‌తో, ఇతర కలెక్టర్లో వచ్చినప్పుడు , ఆ జిల్లా ఎంఎల్ఏలను కూడా పిలిచి సమస్యలను గురించి మాట్లాడితే ప్రజాస్వామ్యం మీద అన్ని రకాలుగా విశ్వాసం వుందనుకోవడానికి వీలుంటుంది. అది ఆలోచించండి . ముఖ్యమంత్రిగారు మరొక మాట కూడా అన్నారు. పెద్దమనిషిగా ఆలోచించండని అన్నారు. వారు '' టిడిపి గవర్నమెంట్ '' అనే మాట వాడారు. It is not Telugu Desam Government. It is the Government of Andhra Pradesh. It is the people's Government.

ప్రజల ప్రభుత్వం ఇది. '' టిడిపి గవర్నమెంట్ '' అనే మాట సరిచేయాలి. టిడిపి గవర్నమెంట్‌గా వ్యవహరించవద్దు. ఓడి పోయిన ఎంఎల్ఏలు వచ్చి దరఖాస్తు యిస్తే మంజూరు చేస్తున్నారు. గెలిచిన ఎంఎల్ఏల అప్లికేషన్స్ పక్కకు పెడుతున్నారు. దానివల్ల నష్టం

జరుగుతోంది. మీరు ఇంటర్‌నెట్ ద్వారా, ఎలక్ట్రానిక్ యంత్రాల ద్వారా సమీక్షలు చేస్తున్నారు. మా వెనుకబడిన నియోజకవర్గాల గురించి పఆలోచించడం లేదు. ఆలోచించవలసిన అవసరం వుంది .
మ.12.30

ఈరోజు వున్న పరిస్థితుల్లో ఎంఎల్ఏలకు ఎంతో యిబ్బంది కలుగుతోంది.ఎంఎల్ఏ క్వార్టర్స్ మీద దాడి జరిగినా దిక్కు లేదు. అన్ని రకాల యిబ్బందులు వున్నాయి. ప్రజాస్వామ్యబద్ధం అందరు ఎంఎల్ఏలను కలుపుకొని పని చేయండి. మా కాన్‌స్టిట్యుయెన్సీలో ఏవైనా కార్యక్రమాలుంటే దయచేసి మాకు కూడా సమాచారం యివ్వండి. అందరం కలిసి పని చేయడానికి వీలుంటుంది.

శ్రీ ఇ. దయాకరరావు(వరదన్నపేట): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాల్లో చెప్పడం జరిగింది. జిల్లాలలో చాలా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రిగారు పాల్గొన్నప్పుడు పదేపదే చెప్పడం జరిగింది. ఏ నియోజకవర్గం అవతే అభివృద్ధి చెందదో ఆ నియోజకవర్గానికి తప్పకుండా ఫండ్స్ రిలీజ్ చేసి అన్ని రాజకీయ పార్టీలను బ్యాలెన్స్ చేయడం జరుగుతుందని పదేపదే ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో శాసనసభ్యులు పాల్గొన్నప్పుడు – ఏ పార్టీ పశాసనసభ్యులు అయినా ఫరవాలేదు – ఆ ప్రభుత్వాన్ని విమర్శించుకుంటూ, ముఖ్యమంత్రిగారిని విమర్శించుకుంటూ పాల్గొనడం ఎంతవరకు సమంజసమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ, జన్మభూమి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ, నిధులు తీసుకుంటూ, గ్యాస్ పొయ్యిలు తీసుకుంటూ, ప్రభుత్వాన్ని మా ముఖ్యమంత్రిని విమర్శించడం కాంగ్రెస్ వారికి మర్యాదా, అధ్యక్షా.

శ్రీ డి. నాగేందర్: మేడం స్పీకర్ '' మా ముఖ్యమంత్రి '' ఏమిటి? మన ముఖ్యమంత్రి అనమనండి.

శ్రీ ఇ. దయాకరరావు: నర్సింహయ్య గారిని నేను ఒకటి కోరుతున్నాను. అసెంబ్లీలో రాజశేఖరరెడ్డి గారి కంటే, ముఖ్యమంత్రిగారి కంటే ఎక్కువ టైమ్ నర్సింహయ్య గారే తీసుకుంటున్నారు. వారు మాట్లాడేటప్పుడు మైకు యివ్వకపోతే రాజయ్య గారిని పోడియం దగ్గరకు పంపుతారు. అలా బ్లాక్‌మెయిల్ చేసి మైకు తీసుకుంటున్నారు. దీన్ని అరికట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఒకటే కోరుతున్నాను. మేము కూడా 180 మంది దాకా వున్నందున మాకు కూడా అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను. ప్రతి సమస్య మీద వారు మాట్లాడతారు. వారికి ఎంత టైము యిచ్చినా సరిపోదు. వారికి ఎంత సమయం కేటాయించారో, మాకు ఎంత సమయం కేటాయించారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఈ సందర్భంగా మరొక విషయం తెలియజేయదలచుకున్నాను. రాజశేఖరరెడ్డి గారికి ప్రతిపక్ష నాయకుడి హోదా వుంది. ఆ హోదా ప్రభుత్వం సంకల్పించిందే. కారు కానివ్వండి, మెయిన్‌టెనెన్స్ కానివ్వండి ప్రభుత్వం భరిస్తోంది. వారు దాన్ని గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా వ్యవహరించవద్దని వారికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: అది అత్తగారి సొమ్మా, తాతగారి ప్రాపర్టీనా?

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి: దయాకరరావు గారు ఆలోచనతో మాట్లాడుతున్నారో, ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వం యిచ్చిన కారు, హోదా అనుభవిస్తున్నాను కాబట్టి ముఖ్యమంత్రికి బాజా బజాయించాలా? రాజ్యాంగపరంగా, కాన్‌స్టిట్యూషన్ ప్రకారం ఒక ప్రతిపక్ష నాయకుడిగా వచ్చిన హోదానే గాని మీరు గాని, మీ పార్టీ గాని యిచ్చింది కాదు స్వామీ . మా ముఖ్యమంత్రి అనకండి హౌస్‌లో. మా ముఖ్యమంత్రి సమస్య కాదు యిది. ఈ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. మా ముఖ్యమంత్రి అని న్యూనత పర్చవద్దు. వారు ఈ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రిగారండీ. డాక్టర్ రవీంద్రనాథరెడ్డి గారు చెప్పినట్లు ఆయన మా పార్టీ అధ్యక్షుడు అనే భావనను అసెంబ్లీ

బయట , ప్రభుత్వానికి బయట పెట్టండి. మీకు, మీ పార్టీకి సంబంధించి మీ ముఖ్యమంత్రి కావచ్చు. అదంతా ఎల్ అండ్ టి వారు కట్టించిన పార్టీ ఆఫీసులో చూసుకోండి

మేడమ్ స్పీకర్: నిన్న 13 గంటల 24 నిముషాల సేపు సభ జరిగింది. ముఖ్యమంత్రిగారు కానీయండి, మంత్రులు కానీయండి 4 గంటల 11 నిముషాలు మాట్లాడారు. టిడిపి వారు 2 గంటల 38 నిముషాలు, ఐయన్సి వారు 4 గంటల 10 నిముషాలు, బిజెపి వారు 1 గంటా 1 నిముషం, ఎఐయంఐయం వారు 20 నిముషాలు సిపిఐ(యం) వారు 57 నిముషాలు మాట్లాడారు. వారికి (సిపిఐయం) అవకాశం యిచ్చాను. మీ ఇద్దరు సభ్యులు దయచేసి పోడియం దగ్గరకు రావద్దు. ముఖ్యమంత్రిగారూ , మాట్లాడండి .

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, బిజెపి ఎంఎల్ఏ రవీంద్రనాథ రెడ్డిగారు రిలవెంట్ పాయింట్ లేవనెత్తారు. మనమందరం ప్రజాస్వామ్యంలో వున్నాము. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు, పొలిటికల్ పార్టీస్ రెండూ వున్నాయి. ఈరోజు మనమందరం రాజకీయపార్టీలుగా మన సిద్ధాంతాలను ప్రజలకు చెప్పాము. ప్రజలు అధికారం యిస్తే మనం యిక్కడకు వచ్చా ము. తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా తన సిద్ధాంతాలను ప్రజలకు చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వారు కూడా అదేమాదిరిగా చెప్పారు. ప్రజలు తెలుగుదేశం పార్టీకి అధికారం యిచ్చారు. రాజ్యాంగపరంగా వచ్చే అధికారాన్ని , రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మనం యిక్కడకు వచ్చాము. వారన్నట్లు నాకు రెండు బాధ్యతలు వున్నాయి. ఒకటి పార్టీ అధ్యక్షుడుగా, రెండు ముఖ్యమంత్రిగా. ఒక పార్టీ యిచ్చిన అధికారాన్ని రాష్ట్ర ప్రజల కోసం వినియోగించవలసిన బాధ్యత నా పైన వుంది. అదేమాదిరిగా ప్రజలందరినీ సమానంగా చూసుకొని రాగ ద్వేషాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి కోసం న్యాయం చేయడం నా కర్తవ్యం . దాని నుండి నేను ఒక్క యించ్ కూడా డీవియేట్ అయ్యే పరిస్థితి లేదు. మీరు గుర్తు పెట్టుకోండి . పార్టీ సభ్యులు నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఒక వైపు పార్టీ అధ్యక్షుడిగా అధికారాలను ఎక్సర్సైజ్ చేయాలి . రెండవవైపు ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధి చేయడం, ఎంఎల్ఏలను అందరిని కలుపుకొని పోవడం, వారిని గౌరవించడం రెండూ చేయవలసిన అవసరం వుంది. హౌస్‌లో మనం చూస్తూ వున్నాము. చాలామంది మాట్లాడుతూ రాజకీయాలు కాకుండా యింకో విధంగా చేయాలని అంటున్నారు. ఐవై హౌసెస్‌కు సంబంధించి నిర్దుష్టమైన అధికారాలు జిల్లా కలెక్టర్లకు వున్నాయి. గైడ్‌లైన్స్ వున్నాయి. ఎవరు వయొలేట్ చేసినా దానికి వారే బాధ్యులు. గైడ్‌లైన్స్ ప్రకారం చేయవలసిందిగా చెప్పాము. ఇఎయస్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ యిచ్చింది. యంపిలను కన్సల్ట్ చేసి ఆ తరువాత జిల్లా ప్రజాపరిషత్తు మీటింగ్‌లో పెట్టి ఫైనలైజ్ చేయవలసిందిగా నిర్దుష్టమైన గైడ్‌లైన్స్ వున్నాయి. ఆ ప్రకారం ఇఎయస్ నిధులు ఖర్చయ్యే పరిస్థితి వుంది.

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి: ఎంఎల్ఏలను కూడా కన్సల్ట్ చేయవలసి వుంటుంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: కలెక్టర్ యింప్లిమెంట్ చేస్తారు. మీ దగ్గర జీవో వుంటే చెప్పండి. నా దగ్గర జీవో లేదు. ఎంపిలతోబాటు ఎంఎల్ఏలను కూడా కన్సల్ట్ చేయాలనే జీవో మీ దగ్గర వుంటే పంపించండి . ఈ రెండు కాకుండా ఇళ్లు వున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే చాలా నిర్దుష్టంగా ఎంఎల్ఏలకు 50 శాతం, అపోజిషన్ పార్టీస్‌కు లేదా అదర్ ఎంఎల్ఏస్‌కు 50 శాతం కోటా యింప్లిమెంట్ చేయడం జరిగింది. దాన్ని ప్రారంభించింది తెలుగుదేశం పార్టీ కాదు. కాంగ్రెస్ పార్టీ ఆరోజు ప్రారంభించిన దాన్నే ఇంతవరకు కొనసాగిస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. ఇందులో మార్పు లేదు.

(డాక్టర్ వై.యస్ . రాజశేఖరరెడ్డి లేచి నిలబడ్డారు)

దయచేసి కూర్చోమనండి . ఇది మంచి సాంప్రదాయం కాదు. మీరు మాట్లాడినప్పుడు మధ్యలో నేను మాట్లాడలేదు. నేను మాట్లాడిన తరువాత వారికి అవకాశం యివ్వండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: ఆల్ రైట్.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, పరిస్థితులు ఈ మాదిరిగా వున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలు తీసుకునే విషయంలో మేము చాలా క్లియర్‌గా వున్నాము.
మ. 12.40

ఇదే హౌస్‌లో ప్రతిపక్షనాయకుడు ఎప్పుడు మాట్లాడినా ఎనిమిది కోట్ల జనాభా అంటున్నారు. మన రాష్ట్ర జనాభా ఏడు కోట్ల 60 లక్షలు మాత్రమే, ఇంకా పెరగాలని వారు భావిస్తున్నారేమో తెలీదు. జనాభా పెరగకుండా అదేమాదిరిగా వుండాలని నేను అనుకుంటున్నాను. ఈరోజు 26 మంది 90 మందికి పెరిగామని , బిజెపి సహాయంతో తెలుగుదేశం పార్టీ గెలిచిందని పదేపదే ఈ హౌస్‌లో చెబుతున్నారు. మేము, బిజెపి, యిద్దరం కలిసి పోటీ చేశాము. భారతదేశం లోని అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా ఆంధ్ర రాష్ట్రం నుండి వున్న 42 సీట్లలో 36 సీట్లు గెలిచాము పార్లమెంట్ ఎన్నికల్లో. మిగతా అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ సీట్లు వచ్చింది వఆంధ్ర రాష్ట్రంలోనే .

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

బిజెపి, తెలుగుదేశం రెండు పార్టీలు కలిపి పోటీ చేశాము. ప్రజలు అప్రిషియేట్ చేసి వోట్లు వేశారు. మీకు ఐదు సీట్లు వచ్చాయి . ఆ విషయం మర్చిపోయి 26నుండి 90 కి పెరిగామని చెబుతున్నారే తప్ప అదేమాదిరిగా 22 సీట్ల నుండి 5 సీట్లకు తగ్గిపోయామని చెప్పే పరిస్థితిలో మీరు లేరు. అది ఒప్పుకునే పరిస్థితిలో మీరులేరు. గెలుస్తే నా మహాత్యం అంటున్నారు. ఓడిపోతే ఎవరి తప్పో గాని నాది కాదు అనే సంస్కృతిలో రాజశేఖరరెడ్డి వున్నారు. మీరు పిసిసి అధ్యక్షునిగా ఏమి చేశారో తెలియదా? పిసిసి అధ్యక్షుని సంగతి సరేసరి . కాంగ్రెస్ నాయకులవుతే తమకు పదవులు వస్తాయని, ఎవరెవరికి ఏ పోర్ట్‌ఫోలియోలు వస్తాయో కూడా, ఎవరెవరి ఇళ్లకుఏ రిపెయిర్స్ చేయించాలో, ఏకలర్ పెయింట్ వేయించుకోవాలో అన్నీ చెప్పడం జరిగింది. ప్రజల నాడి మీకు తెలియదు. ఇప్పుడే కాదు ఎప్పుడూ ప్రజల నాడి మీకు తెలియదని తెలియజేసుకుంటున్నాను. అందులో అనుమానం లేదని మీకు తెలియజేస్తున్నాను. అదేమాదిరిగా ఈరోజు నేను అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. నాగేందర్: ఐజి కూడా మా దగ్గర తిరిగారు . ఐజి మొదలుకొని మీ అధికారులందరూ వచ్చారు.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: కొంతమంది వచ్చి మీకు భజన చేస్తే మీరు నమ్మారు. ప్రజల నాడి మీకు ఎప్పుడూ తెలియదు. భజన చేసే కొంతమందే మీకు తెలుసు. అందుకే ప్రజలు మీకు అధికారం యివ్వడం లేదు. అదే మాదిరిగా ఎప్పుడూ అధికారం యివ్వరు. గుర్తుంచుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ సభలో ఒక రిప్రజెంటేషన్ చూపించారు. నా దగ్గరకు కొన్ని లక్షల రిప్రజెంటేషన్స్ వస్తూ వుంటాయి. ఎగ్జామిన్ చేయవలసిందిగా ఎప్పటికప్పుడు ఆర్డర్స్ యిచ్చి పంపుతూ వుంటాము. మంత్రులకు జిల్లా లెవెల్‌లో చాలా రిప్రజెంటేషన్స్ వస్తూ వుంటాయి. ఓడిపోయిన ఎంఎల్‌ఏలు కూడా రిప్రజెంట్ చేసి వుండవచ్చు. అలాంటి అప్లికేషన్స్ ప్రాసెస్ చేయకూడదు, ముందుకు పంపకూడదు అనే పరిస్థితి వస్తే నిజంగా చాలా బాధాకరం . ఇది

ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధం, ఇది కరెక్టు కాదు అని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. ఎవరు రిప్రజెంట్ చేసినా, కాంగ్రెస్ పార్టీ వారు చేసినా తదుపరి చర్య కోసం పంపుతున్నాము. అధ్యక్షా, తమరువ అన్నట్లు ఈనాడు ఒక్క నిముషం సభ జరగడానికి రు. 7,000 ఖర్చవుతోంది. ఇప్పటికి రెండు గంటలు అయింది. ఈరోజు డిడిఆర్‌సి మీటింగ్స్ పెడుతున్నాము. సమస్యలను మీరు అక్కడ చర్చించండి అంటున్నాము. నేను జిల్లాలకు వెడుతున్నాను. ఎంఎల్ఏలకు సమాచారం యిస్తున్నాము. నేను మిర్యాలగుడా పోతే స్థానిక శాసనసభ్యుడు శ్రీనివాస్ వచ్చారు. లక్సెట్టిపేట వెడితే స్థానిక శాసనసభ్యుడు వచ్చారు. ఎవరు చెప్పినా వింటున్నాను.

డాక్టర్ ఎం . వి. మైసూరారెడ్డి: మిమ్మల్ని గౌరవించడం మా సాంప్రదాయం .

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: మీరు రెండూ చేస్తున్నారు. సభలకు వస్తున్నారు, ధర్నాలు చేస్తున్నారు. డిమాన్‌స్ట్రేషన్స్ చేస్తున్నారు. అయినా మీకు సమాచారం పంపుతున్నాను. నా మీటింగ్స్‌లో డిమాన్‌స్ట్రేషన్స్ చేసే పరిస్థితులు వున్నాయి. అయినా ఎప్పుడూ వొదిలిపెట్టలేదు. ప్రజాస్వామ్య పద్ధతుల కోసం, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం , ఎంఎల్ఏలను గౌరవించడం కోసం మీరు ఎన్ని డిమాన్‌స్ట్రేషన్స్ చేసినా, బ్లాక్ ఫ్లాగ్స్ పెట్టుకొని వచ్చినా పిలుస్తున్నామే తప్ప ఎప్పుడూ ఎవాయిడ్ చేయలేదని తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఈవిధంగా మనం పోతూ వున్నాము. పోచంపాడు ఎంఎల్ఏ ఫ్లడ్స్ గురించి చెప్పారు.

డాక్టర్ యం . వి . మైసూరారెడ్డి: సాంప్రదాయం, సిద్ధాంతం రెండూ చెప్పారు ముఖ్యమంత్రిగారు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: సాంప్రదాయాలు, సిద్ధాంతాలు రెండూ వున్నాయి. కొన్ని సిద్ధాంతపరంగా వ్రాత పూర్వకంగా వున్నాయి. కొన్ని సాంప్రదాయబద్ధంగా వచ్చేవి సభలో పాటిస్తున్నాము. రెండూ వున్నాయి, నేను కాదనడం లేదు. మీకు ఒకటే సాంప్రదాయంగా కనబడుతోంది. మాట్లాడితే 24 గంటలూ పోడియం దగ్గరకు రావడం తప్ప వేరే సాంప్రదాయం, సిద్ధాంతం మీకు లేదు. ఈరోజు వారు ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి మాట్లాడారు. నేను పిలుస్తానని చెప్పాను. ఈ అసెంబ్లీ సమావేశాలు అయ్యేలోపలే పిలుస్తానని చెప్పాను. ఆలోపలే పిలవబోతున్నానని తెలియజేసుకుంటున్నాను. అదేమాదిరిగా స్టేట్‌మెంట్ గురించి ఈరోజు మాట్లాడారు. స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత మొదట మీరే లేచారు. నేను మాట్లాడడానికి లేస్తే మీవైపు నుండి పది మంది లేచారు. కృష్ణారెడ్డి గారు అలిగే పరిస్థితిలో వుంటే, సత్యనారాయణ గౌడ్ మీతో గొడవపడే పరిస్థితికి వచ్చారు. మీరు అడిగితే అవకాశం యిచ్చాము. కానీ మీకు నా స్టేట్‌మెంట్ పైన, క్లారిఫికేషన్స్ పైన ఆసక్తి లేదు. మాకు యిబ్బంది లేదు. ఆ విధంగా మేము సమాధానం చెప్పడం మీకు యిష్టం లేదు. మేము సమాధానం చెప్పకూడదు. మీరు చెప్పేదే చెప్పాలి. ఊకదంపుడు ఉపనాగసం ఎవరిది? నేను ఆవిధంగా మాట్లాడలేను. నేను కెమెరా కోసం మాట్లాడడం లేదు. నేను ఎన్విరాన్‌మెంట్ గురించి, పర్యావరణం గురించి, చదువుగురించి మాట్లాడాను. ఇలాంటి సమస్యలు మీకు ఊకదంపుడు ఉపన్యాసాలుగా వున్నాయి. పోడియం దగ్గరకు రావడం సరియగు చర్య. వారు సాంప్రదాయాలను గురించి మాట్లాడుతున్నారు. రాజశేఖరరెడ్డి గారు మాట్లాడితే ఏకవచనంతో సంబోధిస్తారు. నోటితో ఉచ్చరించరాని భాషలో మాట్లాడతారు. నన్నే కాదు, ఎవరి మీద వారికి డిస్క్రిషన్ లేదు. నన్ను అదే భాషలో తిడతారు. వారి పార్టీ ముఖ్యమంత్రులను అదే భాషలో తిడతారు. ప్రధానమంత్రులను అదే భాషలో తిడతారు. ఇక్కడ వుండే కాగ్రెస్ పార్టీ నాయకులను , మా పార్టీ నాయకులను అందరిని అదే భాషలో, అదే మాటలతో ఉచ్చరించే సాంప్రదాయం వారిది. అది నేను చేయలేను. నేను ఒక పద్ధతి ప్రకారం పోతాను. నాకు రాజశేఖరరెడ్డి గారి పైన గానీ, మరొకరి పైన గానీ వ్యక్తిగతంగా ద్వేషం లేదు, వైరం లేదు. ప్రజా సమస్యలను గురించి ఎవరు అడిగినా చెబుతున్నాను. ఎవరు అడిగినా పరిష్కారంకోసం ప్రయత్నం చేస్తున్నాము. మనమందరం ఒక పద్ధతి ప్రకారం

ముందుకు పోవలసిన అవసరం వుంది. మరొకసారి స్పష్టంగా చెబుతున్నాను. ఎంఎల్ఏలను కించపరచాలని, వారికి పనులు చేయకూడదని నావుద్దేశం కాదు. నేను ప్రతి రోజు చెబుతున్నాను. ఎన్నికలప్పుడు రాజకీయాలు చూసుకుందాము.
మ. 12.50

ఎన్నికలు అయినాక అభివృద్ధి కార్యక్రమాలకు పరిమితమవుదాం అని నా ఉద్దేశం. నిన్న అనంతపురం గురించి చెప్పినపుడు ఇమీడియెట్‌గా రెస్పాండయ్యాను. నాకు వచ్చిన ఇన్ఫర్మేషను తక్కువ ఉందని కలెక్టరుతో మాట్లాడేను. కలెక్టరు గారు చెప్పింది, మీరనుకున్నదానికంటే కూడా ఎక్కువుంది అని, ఇమీడియెట్‌గా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరుకు చాలా స్పష్టంగా హామీ ఇచ్చి, రూ.10 – 15 కోట్లయినా ఫరవాలేదు, అగ్రికల్చర్ సెక్రటరీ అక్కడ ఉంటారు, రేపు నేను వస్తాను, ఈలోపు ఏమి కావాలో అన్నీ మొబిలైజు చేయమని కలెక్టరుకు ఆదేశాలు ఇచ్చామని తెలియజేసుకుంటున్నాను. ఇలాంటి విషయాలలో తెలుగుదేశం వాళ్లు చెప్పారా, కాంగ్రెసు వారు చెప్పారా, కమ్యూనిస్టులు చెప్పారా, ప్రజలు చెప్పారా, ఎవరు చెప్పారన్నది నేను చూడటం లేదు. ఎవరు చెప్పినా ప్రజా సమస్యలపై స్పందించడంలో ముందున్నాను. న్యూస్ పేపర్లు చూస్తాను. ఎక్కడ వచ్చినా స్పందిస్తున్నాను.ఒకటే నేను కోరుతున్నాను. ఇక్కడ ఎవరైనా సరే నన్ను ఎప్పుడైనా కలవవచ్చు. సమస్యలు చెప్పాలంటే ఎప్పుడైనా వచ్చి చెప్పవచ్చు. ఇనిస్టిట్యూషనల్‌గా చెప్పాలంటే డీడీఆర్‌సి ఉంది. డీడీఆర్‌సి మీటింగ్సు పెట్టమని చెప్పాను. ఈనాడు జడ్‌పిలు లేవు కాబట్టి రెగ్యులర్‌గా పెట్టమని చెప్పి, డేట్సు కూడా ఇచ్చాము. ఈ నెలలో కూడా డీడీఆర్‌సీలు ఉన్నాయి. ఇప్పుడు అసెంబ్లీ ఉంది కాబట్టి పెట్టలేకపోయాము. జిల్లాలలో వరదలొచ్చాయి. ఇంకా ఒకటి రెండు జిల్లాలలో కరువు ఉంది. ఇలాంటప్పుడు డీడీఆర్‌సి ఛైర్మన్లు గాని, సంబంధిత మంత్రులు గాని, ఏ అధికారిని కావాలన్నా పిలిపించుకునే అధికారం వారికి ఉంది. ఎక్కడన్నా మీటింగు పెట్టకపోతే డీడీఆర్‌సి ప్లానింగు బోర్డు ఛైర్మన్‌ను అడగండి. నేను ఛైర్మన్లను కోరేది, మీటింగ్సు పెట్టమని. క్యాబినెట్‌లో కూడా చెప్పాము. ప్రజాస్వామ్యంలో మంత్రులుగా ఉన్నాము, నేను ముఖ్యమంత్రి గా ఉన్నాను. అధికారులను పిలవకూడదు, కలెక్టరును పిలవ కూడదు, సమస్యలు పరిష్కరించకూడదు అనడం మంచిది కాదు. నియోజకవర్గంలో సమస్యలు చెబుతున్నారు. రాష్ట్రంలో ఉండే సమస్యలకు, జిల్లాలో ఉండే సమస్యలకు, వారి డిపార్టుమెంటులో ఉండే సమస్యలకు మంత్రులే పూర్తి బాధ్యులు. వీరు ఎప్పుడైనా కలెక్టరును పిలవవచ్చు. వారికి డైరెక్షను ఇచ్చే అధికారం వారికుందని తెలియజేస్తున్నాను. అలాగే ఇక్కడకు వచ్చిన ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ ఉంది, మీరు కలవండి. కొంతమంది ఎమ్మెల్యేలు ఫోనులో మాట్లాడిన సందర్భంలో నేను మాట్లాడేను. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు అసెంబ్లీ లేకపోయినా ఎమ్మెల్యేలతో కలుస్తున్నాను. ఈ విధంగా కలిస్తే, దీనిని రాజకీయం చేయవద్దు. లేని సమస్యను సమస్య చేసి ఈ సభ సమయాన్ని రెండున్నర గంటల సేపు వృధా చేయడం మంచిది కాదు. ప్రతి ఒక్కసారీ పోడియం వద్దకు రావడం మానివేయండి. అది మీకూ మంచిది, సభ సాంప్రదాయానికి మంచిది. ప్రజలకు మంచిది. లేదా పోడియం వద్దకే వస్తాము, అక్కడే ఉంటాము, అనుకుంటే, మీ విజ్ఞతకే వదలిపెడతాను. ప్రజలే నిర్ణయిస్తారు. దాన్ని గురించి ఎక్కువ మాట్లాడను. ఇక్కడ మాత్రం వివక్షత ఉండదు. అందరినీ కలుపుకుని పోతాము. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో రాజకీయాలుండవు. రాజకీయాలు రానివ్వం. ఆ విధంగా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసి తీరతామని తెలియజేసుకుంటూ, మీ అందరి వద్ద సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్ :- ఇప్పటికైనా 304కి వెడదాం .

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, రెండు చిన్న క్లారిఫికేషన్సు. ఎంప్లాయిమెంటు ఎష్యూరెన్సుకు సంబంధించి గైడ్‌లైన్సు. ముఖ్యమంత్రి గారు సత్యదూరమైన విషయాలు ఎట్లా చెబుతున్నారో చూపిస్తాను. ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే ఎంపిల సజెషన్సు మేరకు, ఎంపిల కన్సల్టేషను మేరకు జిల్లాపరిషత్తుల్లో డిసైడ్ చేయాలని, ఇ.ఎ.ఎస్. వర్క్సు డిసైడ్ చేయాలని అన్నారు. స్పెసిఫిక్‌గా ఎమ్మెల్యేలకు సంబంధం లేదన్నారు. ఇక్కడ స్పెసిఫిక్‌గా ఉంది. " Where this is no Zillaparishad, a Committee comprising of M.L.As., Members of Parliament and other public representatives would be

constituted for the selection. " ఆ విధంగా జరుగుతోంది. అట్లాగే ఐ.ఎ.వై.లకు కాంగ్రెస్ ఎంపిలు ఉన్న చోట్ల అడుగుతున్నారా? అధ్యక్షా, రామారావు గారు 1985వ సంవత్సరంలో ఎమ్మెల్యేలకు హౌసింగ్ కోటా ఇచ్చే సాంప్రదాయం మొదలు పెడితే, మేము కాంగ్రెసు వాళ్లం చేశామని అంటున్నారు. 1985లో రామారావు గారు పెట్టారు. అలాగే ముఖ్యమంత్రి గారన్నారు, పార్లమెంటు సీట్సు మాకు బాగా వచ్చాయని, 42 కి 36 వచ్చాయని, అసెంబ్లీలో తక్కువ వచ్చాయి అని. పార్లమెంటుకే కాదు, మీరు గెలవడానికి కూడా కారణం వాజ్‌పేయి గారి గాలేనని ఒప్పుకున్నందుకు సంతోషం . ఇక పార్లమెంటుకి సంబంధించి, మీ స్వంత పార్లమెంటు కుప్పం సెగ్మెంటులో 6 సీట్లు మేము గెలిచినా, ఒక్క కుప్పంలో వచ్చిన మెజారిటీతో పార్లమెంటుకు పోయిన విషయం మీకు తెలుసు. It is a fact which cannot be denied.
మీరు అధికారం ఎట్లా దుర్వినియోగం చేస్తున్నారంటే, మీ నియోజకవర్గం ఇన్‌ఛార్జీలు లెటర్‌ప్యాడ్స్ వేసుకుంటున్నారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జీలమని లెటర్‌ప్యాడ్స్ వేసుకుని, వారు చెప్పిన వర్క్స్ శాంక్షను చేయించుకుంటున్నారు. అది కరెక్టా కాదా? మేము రాజకీయం చేయడం లేదంటూనే చేస్తున్నది రాజకీయం కాదా?

8 కోట్ల జనాభా కావడానికి మీరు ఉత్సాహంగా ఉన్నారా అన్నారు. 8 కోట్లు కాకూడదని, నెగెటివ్ గ్రోత్ కావాలని మేమూ అనుకుంటున్నాం. దానికి మేమూ సంతోషంగా లేము. కాని 8 కోట్లు అని ఎందుకన్నామంటే, మీరు చెప్పిన ప్రకారం 7 కోట్ల 65 లక్షలు. దానిని రౌండ్ ఫిగర్ చేస్తే 8 కోట్లు అన్న మాట తప్పా ఏమిటి?

ఈ అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి మేము టైము వేస్టు చేస్తున్నామని, నిముషానికి రూ.5 వేలో 7వేలో అవుతోందని అన్నారు. అవగాహన సదస్సులను, డ్వాక్రా మీటింగ్సును పెట్టి ఒక్కొక్క జిల్లాలో కోటి రూపాయలు కనీసం ఖర్చు చేసి, బస్సులు, భోజనాలు, హెలికాప్టరుకు వెచ్చించారు. కోటి రూపాయలు ఒక్కొక్క మీటింగుకు ఖర్చు పెట్టారు. దాని వల్ల ఏమి మేలు కలిగిందో తెలియదు గాని, గంటో గంటన్నరో మీటింగు జరిగి ఉంటుంది. ఒక్కొక్క నిముషానికి లక్ష రూపాయలు ఖర్చయింది.

మాకే సమస్యలున్నాయి, మేమే తెలియని వాళ్లం అని అంటే, పోడియం వద్దకు తప్పనిసరై, మీకు మా గొంతు వినబడకపోతే, ప్రభుత్వం స్పందించకపోతే, సెన్సిటివ్‌గా లేకపోతే, ప్రభుత్వం మీద 'దేని మీదనో వర్షం పడినట్టు ' ఉన్నందుకు పోడియం వద్దకు రావాల్సి వచ్చింది. సాంప్రదాయం, పద్ధతి గురించి మాట్లాడుతున్నారు. 'యూజ్ అండ్ త్రో ' అనే సాంప్రదాయం వారిది. ' బ్యాక్‌స్టాబ్ ' చేసే సాంప్రదాయం వారిది. మాకున్న లొసుగులు కనపడతాయి గాని, వారి లొసుగులు గురివింద గింజ మాదిరివి.

ఇవన్నీ పక్కన బెట్టండి. మీరన్నారు – కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్సు డిశ్చార్జి చేయాలని, రాగద్వేషాలకు అతీతంగా చేస్తామని. దయచేసి అదే చేయండి. మీరు నిన్న తెలుగుదేశం సభ్యులకు ఏ విధంగా మీటింగ్సు పెట్టారో అదే విధంగా అధికారులను పిలిపించి, మాట్లాడించండి. వారికి ఏ విధంగా మేలు చేశారో అదే మాకూ ఇవ్వండి. అంతకన్న ఎక్కువ కోరడం లేదు. గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి. ప్రతి విషయాన్నీ రాజకీయం చేస్తున్నది మీరు. ' జన్మభూమి ' కార్యక్రమం మొత్తం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యక్రమమా కాదా ? అది తెలుగుదేశం పార్టీ కొరకే చంద్రబాబునాయుడు గారు ప్రయత్నం చేశారే తప్ప మరొకటి కాదు. మీరు ప్రమాణం చేసి చెప్పగలరా? ఆఖరుకి మీ గవర్నమెంటు బ్యానర్సులో కూడ పచ్చరంగువి వస్తున్నాయి.
మ.1.00

ఇది తప్పని నేను అంటున్నాను. దయచేసి ఈ విధంగా మీరు చేయలేదని మీరు 'కాణిపాకం వినాయక స్వామి' మీద ప్రమాణం చేసి చెప్పగలుగుతారా? అందరు శాసన సభ్యుల లెవెల్ ఒకేలా వుండాలని మీరు గుర్తు పెట్టుకోండి. మీ శాసన

సభ్యులందరినీ మీరు ఏ విధంగా ట్రీట్ చేస్తారో, అందరు శాసన సభ్యులని అదే విధంగా ట్రీట్ చేయమని ఒకే ఒకటి మనవి చేస్తూ, ఇంపార్షియల్‌గా వుండాలని కోరుతున్నాను.

**శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :** అధ్యక్షా, నేను ఎక్కువగా సమయం వృధా చేయదలచుకోలేదు. ఇవన్నీ చూస్తుంటే, ఎంతసేపైనా కాని అవే విషయాలు మాట్లాడుతూ పోయేలా వున్నారు. దేశమంతటికీ తెలుసు. వారు చెప్పిన భాషలో వాజ్‌పాయ్‌గారి వల్ల ఇక్కడ గెలిచామని, సోనియాగాంధి వల్ల వారు ఓడిపోయారని వారే ఒప్పుకునే పరిస్థితికి వచ్చారు. వారి లీడర్ వల్ల వారు ఓడిపోయామని చెప్పే పరిస్థితికి వారు వచ్చారు.

**(అంతరాయం)**

నాకు తెలియదు, మీ ఇంటర్‌ప్రిటెషన్ చెప్పానంతే. ఈ రోజు మేము చాలా గర్వంగా చెబుతున్నాము. .............

**డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :** ఐ వాంట్ టు సెట్ ది రికార్డ్..స్ట్రేట్ 'వాజ్‌పాయ్ గాలో, కార్గిల్ ఎఫెక్టో' అని మేము అంటే, మేము ఓడిపోయామని మేము అన్నామని చెప్పడానికి వారు ప్రయత్నిస్తున్నారు. మేము అనని మాటలు మా నోళ్లలో పెట్టవద్దండి. మేము అన్న మాటకు మేము కట్టుబడి వున్నాము. దయచేసి, ఐ వాంట్ టు సెట్ ది రికార్డ్--స్ట్రేట్.

**శ్రీ ఎన్.చంద్ర బాబు నాయుడు :** వినే ఓపిక వుండాలి. ఈ హౌజే సాక్షి. రాష్ట్రం మొత్తం ఇన్‌ఫర్మేషన్ వెళ్లింది. పదే పదే వారు చెప్పిందేమిటంటే, మీవల్ల మీరు గెలవలేదు, వాజ్‌పాయ్ వల్ల మీరు గెలిచారని. నాకు ఏమీ అబ్జెక్షన్ లేదు. దేశం మొత్తం మీద 23 రాష్ట్రాలలో, మిగిలిన కేంద్ర పాలిత ప్రాంతాలలో ఎన్నికలు జరిగాయి. ఆ విధంగా ప్రజలు మాన్‌డేట్ ఇచ్చారు. కర్ణాటకలో సోనియా గాంధివల్ల ఓట్లు వచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అక్కడ వాజ్‌పాయ్‌గారికి ఓట్లు వచ్చి కొన్ని సీట్లు గెలిచారు. ఆంధ్ర రాష్ట్రంలో వాజ్‌పాయ్, తెలుగుదేశం పార్టీ, కలయికతో గెలిచాము.

సోనియా గాంధిగారు, రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో ఇక్కడ ఓడిపోయారు. అంటే సోనియా గాంధిగారి బొమ్మ చూసి ఇక్కడ ఓటు వేయలేదని రాజశేఖర రెడ్డిగారు ఇన్‌డైరెక్ట్‌గా ఒప్పుకున్నట్లే అయింది. నేను ఆ మాట చెప్పాను. అది మీకు ఇష్టం లేకపోతే ఇష్టం లేదని చెప్పవచ్చు. ఆంధ్ర రాష్ట్రంలో ఒకేచోట ఎన్నికలు జరిగి వుంటే, వాజ్‌పాయ్‌గారు, మేము కలసి, గెలిచి వుంటే మీరు పదే పదే చెబితే ఒప్పుకుంటారు కాని దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎన్నికలు జరిగాయి. మన రాష్ట్రంలో 46 సీట్లలో 36 సీట్లను గెలిచి, మొత్తం భారతదేశంలోనే తెలుగుదేశం, బి.జె.పి ఇద్దరం కలసి ఒక చరిత్ర సృష్టించిన మాట వాస్తవం అవునా కాదా?

మీరు మీ సోనియాగాంధిగారి నాయకత్వంలో కొన్ని చోట్ల గెలిచారు, ఇక్కడ ఓడిపోయారు అంటే, ఆంధ్ర రాష్ట్రంలో సోనియా గాంధిగారిని చూసి ఓట్లు వేయలేదని రాజశేఖర రెడ్డిగారు ఒప్పుకోవడం వాస్తవం అవునా కాదా అనేది ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం నిర్ణయించుకోవాలి. ఈ విషయం ఇప్పుడే కాదు, పదే పదే చెప్పారు. ఒకసారి కాదు, 100 సార్లు చెప్పారు. రాజశేఖర రెడ్డిగారూ, మీ సోనియా గాంధీగారిని చూసి ఓటు వేయలేదు. మిమ్మల్ని చూసి కూడా ఓటు వేసే పరిస్థితిలో లేరు. ఇద్దరినీ చూసి కూడా ఓటు వేయలేదని తెలియజేసుకుంటున్నాను.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ **జె.సి.దివాకర రెడ్డి (తాడిపత్రి) :** అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిసారి రాజకీయమే మాట్లాడతారు, రాజకీయమే చేస్తారని మేము అనుకుంటే, ఆయన పుల్లలు పెట్టడంలో కూడా ప్రసిద్ధులయ్యారు. ఈ రకంగా పుల్లలు పెట్టడం మంచిది కాదు.

శ్రీ **ఎన్.చంద్రబాబు నాయుడు :** మీ ఫ్లోర్ లీడర్ ఒక సారి చెప్పలేదు, మీరు రికార్డ్స్ చూసుకోవచ్చు. ఆంధ్ర రాష్ట్రంలో మేము గెలవలేదు, బి.జె.పి. దయవల్ల గెలిచామని పదేపదే చెప్పిన తరువాత నేను ఒకటి రెండు సార్లు చూసాను. రాజశేఖర రెడ్డిగారికి అవగాహన లేదని అనుకున్నాను కాని, అవగాహన ఎక్కువైపోయి మాట్లాడుతున్నారేమో అనేది కాంగ్రెస్ సభ్యులు అందరూ నిర్ణయించుకోవాలి. ఇక్కడ సోనియా గాంధీగారి వల్ల ఓడిపోయారా, ఎందుకు ఓడిపోయారనేది మీ ఎం .పి.లు, ఎం .ఎల్.ఎ.లు అందరూ నిర్ణయించుకోవలసిన సమయం ఆసన్నమైంది. నేను ఛాలెంజ్ చేస్తున్నాను, ఆల్ ఇండియా లెవెల్‌లో చర్చ చేయడానికి సిద్ధంగా వున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో చర్చ చేయడానికి సిద్ధంగా వున్నాను. మేము ఏ విధంగా గెలిచామో, కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ఓడిపోయిందో చర్చించడానికి సిద్ధంగా వున్నాము. కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా వుంటే, నా సవాల్‌ను స్వీకరించవలసిందిగా మరొకసారి కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాను.

మీరు సోనియాగాంధిగారికి చెప్పండి, పార్టీ లీడర్‌గా ఆవిడ ఏ నిర్ణయం తీసుకుంటారో. ఒకవేళ ఆవిడకు ఓట్లు రాకపోతే, మీరు ఎందుకు ఆమెను పార్టీ ప్రెసిడెంట్‌గా పెట్టుకున్నారో అది కూడా నిర్ణయించుకోవలసిన అవసరం వుంది. కాబట్టి నేను రాజకీయం చేయడంలేదు. దివాకర రెడ్డిగారు చెప్పినట్లుగా పుల్లలు పెట్టలేదు. మీరే రెయిజ్ చేసారు. ఇప్పుడు మీరు ఏమి చెప్పాలో చెప్పలేని పరిస్థితికి వచ్చారు తప్ప నా తప్పు కాదు. ప్రజలు ఓట్లు వేసారు. ఎవరివల్ల ఈ పరిస్థితి వచ్చింది? ఎవరి పర్‌సెప్షన్స్ వారికున్నాయి. నేను కాదని అనడంలేదు కాని, పదే పదే అదే సమస్యను తీసుకుని మీరు ఇక్కడ గెలవలేదు, గెలవలేదు అనే పరిస్థితికి వస్తే, ప్రజలు ఇచ్చిన మాన్‌డేట్‌ను అవమానం చేసే పరిస్థితికి వస్తుంది తప్ప మరొకటి కాదు.

మీకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం వుంటే, బేషరతుగా డెఫీట్ ఒప్పుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు పోవలసిన అవసరం వుంది. ఇంతకు ముందు మాట్లాడుతూ ఒక మాట మాట్లాడారు కడప, చిత్తూరు గురించి. నేను దాని గురించి మాట్లాడలేదు. నా సొంత పార్లమెంట్ స్థానమైన చిత్తూరు గురించి చెప్పారు. అక్కడ కొన్ని సీట్లు పోయిన మాట నిజమే. చిత్తూరులో ఏమి జరిగింది, కడపలో ఏమి జరిగింది? అవి తెలియవు పాపం . మనం ఏమైనా మాట్లాడితే తిరిగి అది మనకే వర్తిస్తుందని తెలియని మీలాంటి లీడర్లకు ఏమి చెప్పాలి? ఈ విషయాలను గురించి ఎక్కువగా మాట్లాడితే ప్రజలు అపార్థం చేసుకునే పరిస్థితి వస్తుంది, ఇక్కడ ప్రజా సమస్యల గురించి వున్నాము తప్ప మరొకటి కాదు. వారు చెప్పారని నేను చెప్పాను తప్ప నాకు వేరే ఉద్దేశ్యం లేదు.

వారు ఇ.ఎ.ఎస్.గురించి చెప్పారు. గైడ్‌లైన్స్ కొత్తగా వున్నాయని చెప్పారు. వాటిని తప్పకుండా చూస్తాను. అదే విధంగా అవగాహనా సదస్సుల గురించి చెప్పారు. ప్రజలను మోటివేట్ చేయడం కోసం అవగాహనా సదస్సులను పెట్టాము తప్ప మరొకటి కాదు. పోడియం వద్దకు ఎందుకు వస్తున్నారో వారే జస్టిఫై చేసుకున్నారు. ఈ రోజు ఎం .ఎల్.ఎ.ల మీటింగ్ గురించి పదేపదే మాట్లాడారు. నేను స్పష్టమైన హామీ ఈ హౌజ్‌లో ఇస్తున్నాను. తెలుగుదేశం పార్టీ వారు కాని, అపోజిషన్ పార్టీ వారు కాని, ఏ శాసన సభ్యులైనా ఎప్పుడైనా వచ్చే స్వేచ్ఛ వుంది. మీరు రండి, సమస్యలు చెప్పండి, ఎంతవరకు పరిష్కారం చేయగలుగుతానో పరిష్కారం చేస్తాను. అభివృద్ధి కార్యక్రమాలలో రాజకీయాలు లేవు. తప్పకుండా అభివృద్ధి

కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేసి తీరతానని తెలియజేసుకుంటూ, దీనిని లేనిపోని రాజకీయాలు చేయవద్దని మరొకసారి వారికి విజ్ఞప్తి చేస్తూ సమయం ఎక్కువ అయింది, వారు మాట్లాడుతూ వుంటే ఇదే విధంగా కొనసాగుతుంది, దీనికి ఇంతటితో ఫుల్ స్టాప్ పెట్టి వేరే సబ్జక్టుకు వెళదాం .

**డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :** మేము అడుగుతున్నది మీరు మీటింగ్స్ పెడతారా లేదా? అది చెప్పమనండి. అధికారులకు వాళ్ల శాసన సభ్యులతో మీటింగులకు ఎటువంటి ఆదేశాలు ఇచ్చారో అవే ఆదేశాలను మా శాసన సభ్యుల విషయంలో కూడా ఇస్తారా లేదా అనేది చెప్పమనండి? ఆ ఒక్కటీ చెప్పకుండా తప్పించుకుపోతానంటే ఎట్లా?

**శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :** మేము పిలవడంలేదు, వారే వచ్చి కలుస్తున్నారు. మీరు కూడా వచ్చి కలవండి, నాకు అభ్యంతరం లేదు.

**డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :** ముఖ్యమంత్రిగారు చాలా అన్యాయంగా మాట్లాడుతున్నారు. సత్యదూరమైన విషయాలను మాట్లాడుతున్నారు. మీరు పిలిస్తే చిత్తూరు కలెక్టర్ వచ్చారు, ఇతర అధికారులు వచ్చారు. మీరు పిలిస్తే వెస్ట్ గొడావరి, కృష్ణా, ఆదిలాబాదు జిల్లాల అధికారులు వచ్చారు. ఆ వచ్చిన అధికారులతో, ఎం .ఎల్.ఎ.లతో మీ సమక్షంలోనే, మీ మంత్రుల సమక్షంలోనే మీటింగులు జరుగుతున్నాయి.

మ. 1-10

అసెంబ్లీ ప్రెమిసెస్‌లో జరుగుతున్నాయి. ఇవన్నీ కాదంటే ప్రజలు చూస్తున్నారు. ఈనాడు లో రిపోర్టయ్యింది. మీరు ఏ సమావేశం చెయకుండానే ఈనాడు పెపర్లో రిపోర్టయితే, మీరు ఈనాడు పై చర్య తీసుకోండి. ఈనాడుపై డిఫామేషన్ వేయండి. ఈనాడు రిపోర్టు తప్పని చెప్పి నోటిసు ఇవ్వండి. నిష్పక్షపాతంగా, మనస్ఫూర్తిగా మీరు వ్యవహరిస్తారా ? లేదా? లేదు, సత్యదూరమైన మాటలు చెప్పిందే చెపుతానంటే He is supposed to be above politics.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మళ్లీ, మళ్లీ చెపుతాను. ఇక్కడ డి స్క్రీషన్, డిస్క్రిమినేషన్, పక్షపాతము లేదు. ఉండదు. ఉండబోదు. ఎవరు కలవాలన్నా కలవండి. నేను మా ఎమ్.ఎల్.ఏ లను కూడా కలవడం లేదు. ఎవరి అవసరముంటే వారు వచ్చి కలుస్తున్నారు. మీరు రండి మీతో కుడా మాట్లాడతాను. కాబట్టి, దయచేసి రాజకీయం మాత్రం చేయవద్దు. అధికార యంత్రాంగాన్ని పిలిచి ఇక్కడ మాట్లాడడం లేదు. మాట్లాడాల్సిన అవసరమూ లేదు. నేను సి.ఎస్. కి ఇస్తే ఆయన మొత్తం చేయగల్గుతారు. ఏ విధంగా అడ్మినిస్ట్రేషన్ చేయాలో నాకు తెలుసు. మా సెక్రెటరీలు ఉన్నారు. దయచేసి అర్థం చేసుకొండి. మీకు ఇబ్బందులు వుంటే ఎప్పుడైనా రండి. తప్పకుండా మీరు చెప్పేది వింటాను. వినడమే కాదు, నేను పరిష్కారం చేయడానికి కుడా ప్రయత్నం చేస్తానని మళ్లీ హామీ ఇస్తున్నాను. దయచేసి దీనిపై ఇంకా పట్టుదలకి పోయి దీనిని ఇంకా పెంచవద్దని తెలియజేస్తున్నాను

SRI Y.S. RAJASEKHARA REDDY: I want to express my protest. అధ్యక్షా, అసెంబ్లీ లో మీటింగ్స్ జరుగుతున్నాయో లేదో అని రాష్ట్రంలోని ప్రజలందరూ చర్చని చూశారు. అది వినకుండా మీటింగ్స్ పెట్టకుండా పోవడానికి నిరసనగా, మేమెన్ని సార్లు చెప్పినా నిష్పక్షపాతంగా పోతానని నోటి మాటలే తప్ప, మనస్ఫూర్తిగా ఇటువంటి కార్యక్రమాలు చెయడం లేదు. ఇందుకు గాను తీవ్రమైన నిరసన వక్తం చేస్తు నేను కూర్చొంటున్నాను.

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, ఒక సబ్మిషన్. గత శాసన సభా సమావేశాల్లో అప్పటి గౌరవ సభాధ్యక్షులైన శ్రీ రామకృష్ణుడు గారు, క్రొత్తగా సభకి ఎంపికైన సభ్యులకు ట్రెయినింగ్ క్లాసెస్ కండక్ట్ చేశారు. దీని ద్వారా సభా సాంప్రదాయాలు ఏమిటి, సభ్యుల హక్కులు ఏమిటి ? సభ్యులు బాధ్యతతో ఎట్లా నడచుకోవాలి చెప్పారు. మళ్లీ ఇప్పుడు ఆ ట్రెయినింగ్ మరో మారు పెట్టించండని విజ్ఞప్తి చేస్తున్నాను.

MADAM SPEAKER: Okay. I will take it up in the next Session.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- ప్రొసీజర్లు తెలియాల్సిన అవసరం ఉంది ప్రతి ఒక్కరు వీటిని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేడు తెలిసో తెలియకో కొన్నికొన్ని విధాలుగా సభ్యులు ప్రవర్తిస్తున్నారు.. గత సమావేశాలు జరిగిన 5 సంవత్సరాల కాలంలో ఎన్ని సార్లు ' పాయింట్ ఆఫ్ ఆర్డర్' రెయిజ్ చేశారో, ఈ రెండు సమావేశాల్లో, ఎన్నిసార్లు ' పాయింట్ ఆఫ్ ఆర్డర్' లేవనెత్తారో మీరు పరిశీలించండి. ఇది ఒక జోక్ అయిపోయింది. ప్రతి విషయానికి ఎవరు పడితే వారు ' పాయింట్ ఆఫ్ ఆర్డర్' అంటే ఎట్లా ? మనము ఎక్కడికి వెళుతున్నామో, ఏ విధంగా మాట్లాడుతున్నామో అర్థం చేసుకోండి. గతంలో శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు గారు, విఠల్‌రెడ్డి గారు, నర్రా రాఘవరెడ్డి గారు, పువ్వాడ నాగేశ్వర రావు లాంటి వారుండేవారు. ఇక్కడ క్వాలిటేటీవ్‌గా చర్చ జరుపుకొందామనే విషయమై కొన్ని శిక్షణా తరగతులు నిర్వహించుకొందాము. The speechs should be qualitative. The Members' behaviour is viewed through the live Telecast. It is not confined to the four walls of this august House only. 7కోట్ల, 60 లక్షల ప్రజానీకానికి మనం ప్రతినిధులము. చర్చలు జరుపుతున్నాము. ఇక్కడికే కన్‌ఫైన్ కాలేదు. జిల్లా పరిషత్ వారు మండల పరిషత్ వారు ఉదాహరణగా తీసుకొంటారు. దీనిని ఉదాహరణగా తీసుకొంటే ఎట్లా వస్తుంది. వీరందరికీ మనం ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఆ బాధ్యత మనపై ఉంది. కొన్ని వార్తలు మనపైన వస్తుంటాయి. 'ఎందుకు సభలో సభ్యులు ఇన్‌డిసిప్లీన్‌గా ఉంటున్నారు. మా స్కూల్ రూమ్ కంటే అధ్వాన్నంగా ఈ శాసనసభ ఉంటోందని ' స్కూల్ పిల్లలు అనుకొంటుంటారుట. మీరు కనీసం టి.వి. ల ద్వారా కార్యక్రమాసైనా నిలిపివేయండి. బయట జనాలకు తెలియకుండా ఉంటుంది. టి. వి. లు పెట్టారు. ఎవరిష్టమొచ్చినట్లు వారు బిహేవ్ చేస్తున్నారు. మీ దగ్గరకి వచ్చి మైక్ గుద్దుతున్నారు. మనమెటువైపు వెళుతున్నామో మీరే నిర్ధారణ చేయండి. ఎథిక్స్ పైన ఉన్నాము. ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించండి. Kindly guide us and kindly tell us how to behave in the House.

శ్రీ డి. నాగేందర్ :- ఈ రోజు సభ్యుల హక్కుల విషయమై సమస్య వచ్చింది. మేము ఈ విషయమై స్పెషల్ మెన్షన్ ఎందుకు చేశామంటే, ముఖ్యమంత్రి గారు ఒకే పార్టీకి చెందిన వారితో సంప్రతింపులు చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్ :- మళ్లీ మీరు అదే సబ్జక్టులోకి వెళుతున్నారు. నేను మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తే అదే సబ్జక్టుని తిరగదోడుతున్నారు.

శ్రీ డి. నాగేందర్ :- మేము ప్రొటెస్ట్ చేసిన పిదప ఎవరూ ఆ సబ్జక్టుపై మాట్లాడడానికి వీలు లేదు. ఎథిక్స్ కమిటీని వేశారు. నేను హోం మంత్రి గారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. మీరు ఎథిక్స్ కమిటీ గురించి చెపుతుంటారు .Even I too agree with the Hon'ble Home Minister. At the same time, I request you to see that they also behave properly.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ఆదివారము సమావేశం పెట్టి మొత్తం 'లొల్లి లొల్లితో' పని పూర్తి చశారు. మీరు మమ్మల్ని ఆ ' లొల్లి ' వినడానికా పిలిచిందని అడుగుతున్నాను.

మెడమ్ స్పీకర్ :- కూర్చోండి.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి :- మాకు మైక్ ఇచ్చి ఇప్పుడే కూర్చోమంటే ఎట్లా ? ఈ పద్ధతి బాగా లేదు.

మేడమ్ స్పీకర్ :- సలహా చెపుతామని అంటారు. మిమ్మల్ని సలహాలు చెప్పమంటే చెప్పరు. నేనేమి చేయను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి :- నేను చెపుతుంటే మీరు బెదిరిస్తే ఎట్లా అధ్యక్షా. హోం మంత్రి గారు చెప్పిన సూచన చాలా సక్రమంగా ఉంది. ప్రజలు చూస్తున్నారు. మనలను ఎన్నుకొన్న ప్రజలు మన కార్యక్రమాలను వీక్షిస్తున్నారు. మనమేరకమైన చర్చలు చేస్తున్నాము, ఏ రకమైన ప్రజా సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరిస్తున్నామన్న దానిపై ఆలోచన చేయాలి. ఎన్నికైన ప్రతి సభ్యునికి ట్రైనింగ్ క్లాసులు ఇచ్చి, శాసనసభలో ఎట్లా వ్యవహరించాలో చెప్పాల్సిన అవసరం ఉంది. లీడర్ ఆఫ్ ది హౌజ్, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ లు మాట్లాడుతున్నప్పుడు మిగతా సభ్యులందరూ డిసిప్లీన్డ్‌గా ఉండాలని చెప్పలేదు.

మేడమ్ స్పీకర్ :- ఎప్పుడూ మీరు వినలేదా ?

శ్రీ జి. రామకృష్ణారెడ్డి :- ఇటు మాట్లాడితే అటు 'లొల్లి ' , అటు మాట్లాడితలే ఇటు ' లొల్లి ' చేస్తుంటే మధ్యలో ఉన్న మా చెవులు కరాబౌతున్నాయి.

**మ.1.20**

(అంతరాయం)

శ్రీ పి.వి.వి.పి. కృష్ణారావు :- మేడమ్‌గారూ, ప్రతిపక్షనాయకులు నేను మైకు విరగొట్టానని అన్నారు. దానితో నాకు ఎటువంటి సంబంధంలేదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I want to make a submission. There is nothing that has been discussed in the House which could not have been discussed under the relevant agenda.Kaul and Shakdhar in pages 227 and 814 talk about our procedures. Nobody is suppressing anybody. We are not able to even discuss issues in a civilized manner. There should be a meaningful parliamentary debate. This is my submission.

## వ్యవసాయ శాఖ మంత్రి స్టేట్‌మెంట్

## అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటకు సంభవించిన ఒడొనెక్రోసిస్ వ్యాధి గురించి

SRI V. SOBHANADRESWARA RAO: Madam Speaker, yesterday, discussion has taken place with regard to the Bud Nacrosis disease which attacked the Groundnut Crop in Ananthapur and Kurnool districts and I would like to apprise the august House regarding some of the measures that have been taken to combat the Bud Nacrosis disease which is wide prevalent in Ananthapur and Kurnool districts. The Government have taken the following steps in connection with treating Bud Nacrosis that attacked the Groundnut crop in the affected areas in Ananthapur and Kurnool districts. Today, that is on 10th of this month the Hon'ble Chief Minister reviewed the situation and the following decisions were taken.

To supply Monochrotophos free of cost to all affected Groundnut farmers in Ananthapur and Kurnool districts. Proposed to facilitate spraying on the affected Groundnut crop by mobilising men and machinery from the adjoining districts. The Hon'ble Chief Minister will be visiting the affected areas to oversee the affected crop and to review the pest-control operations and progress of spraying operations. The Principal Secretary, Agriculture will be camping in Ananthapur from 11th onwards for four to five days to oversee the spraying operations. To mobilise and depute the Scientists from the Acharya N.G. Ranga Agriculture University and Entomology and Pathology Post-Graduate students of the Acharya N.G.Ranga Agriculture University to the affected areas to associate with the spraying operations. The District and Divisional Officers of other Government Departments will, also, be in charge for their respective mandals to supervise the spraying operations. The Agricultural Officers from other districts will be deputed to speed up the pest-control operations. To open a control room at Ananthapur in the Office of the District Collector.

I would like to further state that 200 power sprayers were already provided there. Further requirement is being planned to supply some more power sprayers.

Thank you, Madam Speaker.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ , నిన్న నోట్‌లో యిచ్చిన దానినే మరొకమారు రిపీట్ చేశారు. నేను స్పష్టంగా చెప్పాను. పవర్ స్ప్రేయర్స్ యిచ్చినట్లయితే లాభంలేదు. 200 పవర్ స్ప్రేయర్స్ పంపితే 8 లక్షల హెక్టార్ల భూమిలో స్ప్రే చేయాలంటే ఎంత టైము పడుతుందో ఆలోచించండి. ట్రాక్టర్ మౌన్‌టెడ్ స్ప్రేయర్స్ అయితే బాగుంటుందని తెలిపాను. వాటి సంగతి ఏమిచేశారు? దయచేసి మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

SRI V. SOBHANADRESWARA RAO: This Government is trying its best to mobilise the power sprayers. గౌరవ సభ్యులకు తెలుసు. చాలా తక్కువ సంఖ్యలో అత్యంత అధిక శక్తిగల అగ్రికల్చరల్ మెకనైజేషన్ మన దగ్గర వుంది. దొరికినంత వరకు గౌరవ సభ్యులు చెప్పిన ట్రాక్టర్ మౌన్‌టెడ్ స్ప్రేయర్స్‌ను తెప్పించి వాడటం జరుగుతుంది. వున్నవాటిని మొబిలైజ్ చేసి కర్నూలు జిల్లాలో ఆపరేషన్ మొదలు పెడుతున్నాము. అనంతపురం, ఆ చుట్టు ప్రక్కల గల స్ప్రేయర్స్‌ను తెప్పించి మొబిలైజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. Time is very precious. దొరికిన వాటిని మొబిలైజ్ చేసి ఆపరేషన్ మొదలు పెట్టాము. వాటి కోసం చూడకుండా మన వద్ద వున్న స్ప్రేయర్స్‌ను అక్కడకి పంపించడం జరిగింది. వాటిని ఉపయోగించుకుని , యిచ్చిన కెమికల్స్‌ను ఉపయోగించుకుని పంటను రక్షించుకొనడానికి కృషి చేయవలసిందిగా మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి :- అధ్యక్షా, కేవలం 200 పవర్ స్ప్రేయర్స్ ఇచ్చామంటున్నారు. వాటితో 8 లక్షల హెక్టార్ల భూమిలో స్ప్రే చేయాలంటే ఎంత టైము పడుతుందో ఆలోచించండి. ఈలోపు పంట పాడయ్యే అవకాశాలు ఎక్కువ. కనుక రాయల సీమ ప్రాంతాలలోని స్ప్రేయర్స్ కాకుండా, కోస్తా ప్రాంతంలోని స్ప్రేయర్స్‌ను , జె.డి.లకు రేడియో మెసేజ్ యిచ్చి అనంతపురం ప్రాంతానికి పంపించే ఏర్పాట్లు చేయండి. అలాగే ఆ ప్రాంతాలలోని ట్రాక్టర్ మౌన్‌టెడ్ స్ప్రేయర్స్‌ను కూడా తెప్పించి పంటకు రక్షణ కల్పించండి. అంతేకానీ, అనంతపూర్, కర్నూలు జిల్లాలలోని స్ప్రేయర్స్‌తోనే పని నడిపించాలనుకుంటే సాధ్యమవదు. రాష్ట్రం మొత్తంలోని స్ప్రేయర్స్‌ను తెప్పించండి, నిన్న ముఖ్యమంత్రి గారు చెప్పారు, అవసరమయితే, కర్ణాటక, తమిళనాడుల నుంచి కూడా స్ప్రేయర్స్‌ను తెప్పిస్తామని. అలా తెప్పించి యుద్ధ ప్రాతిపదిక మీద స్ప్రే చేసి పంటలను కాపాడాల్సిన అవసరం వుంది. 200 , 300 స్ప్రేయర్స్ చాలవు, 20 లేక 30 వేల స్ప్రేయర్స్ అయితేనే కంట్రోల్ అవుతుంది. అందుకని అలా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.ఎన్.రావు :- ఇది అర్జెంటుగా చేయవలసిన పని. కనుక ఏరియల్ స్ప్రే చేయవలసిందిగా కోరుతున్నాను. మీరు స్ప్రేయర్స్‌ను తెప్పించి లేక కొని చేయాలంటే అప్పటికి క్రాప్ పూర్తిగా నాశనం అవుతుంది. అందుచేత మీరు ఏరియల్ స్ప్రే చేయించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :- గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయం గూర్చి ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రయత్నం చేస్తున్నాము. మన రైతుల వద్ద పవర్ స్ప్రేయర్స్, హ్యాండ్ స్ప్రేయర్స్ రెండు రకాలు వున్నాయి. వారు చెప్పినట్లుగా ఎవరిదగ్గరా లేకపోవడం అన్నది కరెక్టు కాదు. దివాకర రెడ్డిగారూ, మీరు చాలా సీనియర్ నాయకులు. మీకు తెలియనిది కాదు. రైతుల దగ్గర స్ప్రేయర్స్ వున్నాయి. అవసరమైన మేరకు జిల్లా కలెక్టర్స్‌తో మాట్లాడి మూడు వందల స్ప్రేయర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాము. ఇంకా తక్కువయితే కూడా తెప్పించడం జరుగుతుంది. ఏరియల్ స్ప్రే సాధ్యపడదని, సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యం కాదనీ నిన్న సవివరంగా చెప్పాము. కనుక ఈ స్ప్రేయర్స్‌ను సాధ్యమైనంతవరకు వినియోగించుకుని ఆపరేషన్ చేయడం మొదలు పెట్టినట్లయితే పంటల రక్షణ సాధ్యమవుతుంది. లేని పక్షంలో పంట మొత్తం దెబ్బతినే అవకాశం వుంది . ఒక ఉదాహరణ మీకు చెపుతాను. సర్వసాధారణంగా కృష్ణాజిల్లాలో మామిడి తోటలలో ఈ స్ప్రేయర్స్‌ను ఉపయోగించడం జరుగుతుంది. హార్టీకల్చర్ గార్డెన్స్‌లో ఈ స్ప్రేయర్స్‌ను వాడటం జరుగుతోంది. మా జిల్లా మరియు వెస్ట్ గోదావరి జిల్లాలో మామిడి తోటలలో దీనిని వాడటం జరుగుతోంది. అయితే ఈ ట్రాక్టర్స్ 10 కి మించి మన వద్ద లేవు. కనుక దొరికినంత వరకు స్ప్రేయర్స్‌ను అక్కడికి పంపడం జరుగుతుంది. అంతవరకు రైతు వాటి కోసం కూర్చున్నట్లయితే నష్టపోతాడు. కనుక మా అప్పీలు ఏమంటే రైతులకు అందించిన పురుగు మందును వారు పంటలపై ఉపయోగించుకుని పంటలను కాపాడుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే జిల్లా యంత్రాంగాన్ని కూడా కావలసిన సహాయం చేయవలసిందిగాను,ఏ విధమైన స్టెప్స్ తీసుకోవాలన్న విషయాలలో సంప్రదించవలసిందిగాను చెప్పడం జరిగింది.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 1.29 P.M to meet again at 8.30 A.M on Monday, the 11th September,2000.)

***